Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్లు పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 78 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం19-3-2025 పేజీలు : 12 వెల : 2/-

# బాబోయ్.. ఎండలు..

# పెరుగుతున్న ఉష్ణోగ్రతలు




**ఢిల్లీ:** దేశ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. అనేక రాష్ట్రాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పొద్దున 8 గంటలకే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. అటు బీహార్ లో ఎండలు దంచికొడుతున్నాయి. ఎండల తీవ్రతతో జనం ఇబ్బందులు పడుతున్నారు. పాట్నా ఎయిర్ పోర్టులో రికార్డు స్థాయిలో 44 డిగ్రీల ఉష్ణగ్రతలు నమోదయ్యాయి. పాట్నాలో వేడిగాలులకు జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండటంతో పనిచేయడం కష్టంగా మారింది. కేరళ రాష్ట్రంలోనూ ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. అయితే రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణం గ్లోబల్ వార్మింగే కారణమని ట్రాపికల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకలాజికల్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ పున్నమ్ కురియన్ తెలిపారు.

దీనికి చెట్లు నాటడం ఏం పరిష్కారమని తెలిపారు. బీహార్‌తోపాటు.. జమ్ము కశ్మీర్, పంజాబ్,హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్?లో భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. . ఎండల పట్ల ప్రజలు జాగ్రతగా ఉండాలని సూచిస్తున్నారు. అటు ఎండలతో తీవ్ర ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు..శీతల పానియాలను ఆశ్రయిస్తున్నారు. కొబ్బరిబొండాలు, చెరుకురసాలు, నిమ్మరసాలను ఎక్కువగా తాగుతున్నారు. దీంతో ప్రస్తుతం వీటికి మార్కెట్లో డిమాండ్ ఏర్పడింది. దేశ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు సూచిస్తున్నారు. అవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని చెప్తున్నారు. బయటకు వెళ్తే టోపి లేదా రూమాలు కట్టువాలంటున్నారు. దాహం వేయకపోయిన తరుచుగా నీటిని తాగాలని..ఉప్పుకలిపిన మజ్జిగ, గ్లూకోజు, ఓ ఆర్ యస్ కలిపిన నీటిని తాగుతుండాలని తెలిపారు. వడదెబ్బకు గుర్రైన వారు సాధారణ స్థితికి రాకపోతే వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు లేదా నిమ్మరసం, కొబ్బరి నీరు తాగాలి. తీవ్రమైన ఎండలో బయటికి వెళ్లినప్పుడు తలతిరగడం, వాంతులు ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే దగ్గరల్లోని వైద్యున్ని సంప్రదించాలి. ఎండలో గొడుగు లేకుండా తిరగరాదు. మధ్యాహ్నం తరువాత అంటే 12గంటల నుంచి సాయంత్రం 3గంటల మధ్యకాలంలో బయట ఎక్కువ శారీరక శ్రమతో కూడిన పనిచేయకూడదు. బాలింతలు,చిన్నపిల్లలు, వృద్దులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగొద్దు. శరీరాన్ని డీహైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ, కూల్ డ్రింక్స్ జోలికి వెళ్లకండి. అధిక ప్రోటీన్, ఉప్పు, కారం, నూనె ఉండే పదార్థాలకు దూరంగా ఉండండి.%తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో బయటకు వచ్చేందుకు ప్రజలు జంకుతున్నారు. ఈ క్రమంలో ఏపీ వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది.ఏపీలోని పలు మండలాల్లో తీవ్ర వడగాల్పులు ఉంటాయని.. ప్రజలను హెచ్చరించింది.తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో బయటకు వచ్చేందుకు ప్రజలు జంకుతున్నారు. ఈ క్రమంలో ఏపీ వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. సోమవారం, మంగళవారం ఏపీలోని పలు మండలాల్లో తీవ్ర వడగాల్పులు ఉంటాయని.. ప్రజలను హెచ్చరించింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అవసరమైతేనే బయటకు వెళ్లాలంటూ సూచించింది. ఒకవేళ బయటకు వెళ్లడం తప్పనిసరైతే.. జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించింది. అనకాపల్లి, ఎన్టీఆర్ జిల్లాలో.. వడగాల్పుల ప్రభావం అత్యధికంగా ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. మార్చిలోనే మాడు పగులతోంది. ఇక ఏప్రిల్, మేలో పరిస్థితి ఎలా ఉంటుందో. ఊహించుకుంటేనే భయం వేస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎండలు ఎలా ఉన్నాయి. ఏ ప్రాంతాలకు రెడ్ అలర్ట్ ఇచ్చారు.?%తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. మే నెలలో కనిపించాల్సిన ఎఫెక్ట్- తెలుగురాష్ట్రాల్లో మార్చిలోనే కనిపిస్తోంది. వడగాడ్పులు ఠారెత్తిస్తున్నాయి. ఉదయం పదకొండు దాటిందంటే చాలు- ఎండ మండిపోతుంది. ఇప్పటికే టెంపరేచర్లు 42 డిగ్రీల మార్క్‌ను దాటేశాయి. దీంతో ఎండవేడిమికి బయటకు వెళ్లలేని పరిస్థితి ఉంది. రెండు రాష్ట్రాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో జనం అల్లాడుతున్నారు. ఒకవైపు ఎండవేడిమి, మరోవైపు ఉక్కపోతతో చుక్కలు చూస్తున్నారు. అత్యవసర పనుల కోసం బయటకు వచ్చేవారు.. వేడి గాలులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే.. వాతావరణ శాఖ అలెర్ట్ జారీ చేసింది.. మధ్యాహ్నం వేళ అసవరమైతేనే బయటకు రావాలంటూ సూచిస్తోంది.. ఎండ దెబ్బకు గురికాకుండా ఉండేందుకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది.మంగళవారం ఆంధ్రప్రదేశ్ లో 128 మండలాల్లో వడగాలులు, 29 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశముందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ చెప్పింది.. మంగళవారం (18-03-25) పార్వతీపురంమన్యం జిల్లా-13, శ్రీకాకుళం జిల్లా -7, విజయనగరం జిల్లా-8, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలాల్లో తీవ్ర వడగాల్పులు (29), వడగాల్పులు(99) ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు %ూూూణ-పీూ% ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు.అటు తెలంగాణలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మార్చి రెండో వారంలోనే రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇక ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉంది. నిన్న తెలంగాణలోని 22 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి..ఒకసారి నిన్నటి ఉష్ణోగ్రతలు ఒకసారి పరిశీలిస్తే.. ఆదిలాబాద్ 40.3, నిజామాబాద్ 40.1, భద్రాచలం 40, మహబూబ్ నగర్ 40, మెదక్ 39.4, హైదరాబాద్ 39.2 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి..ఆంధ్రాలో ఎండ తీవ్రత అధికమైంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ఒకసారి ఏపీలో నిన్నటి ఉష్ణోగ్రతలు ఒకసారి పరిశీలిస్తే.. పార్వతీపురంమన్యం జిల్లా వీరఘట్టంలో 42.8ళీ%జ%, విజయనగరం జిల్లా తుమ్మికపల్లిలో 42.6ళీ%జ%, అనకాపల్లి జిల్లా నాతవరం, 42.1ళీ%జ%, ప్రకాశం జిల్లా పెద్దారవీడు, 42.1ళీ%జ%, నంద్యాల జిల్లా గోనవరంలో 42.1ళీ%జ%, కర్నూలు జిల్లా నన్నూర్ లో 41.7ళీ%జ%.. అధిక ఉష్ణోగ్రతలు నమోదు కాగా 40 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 78 మండలాల్లో వడగాల్పులు వీచినట్లు వాతావరణ కేంద్రం చెప్పింది.



# ఆడపిల్లలకు స్కూటీలు ఎగ్గొట్టాలని చూస్తే ఊరుకోం : ఎంఎల్‌సి కవిత

**హైదరాబాద్ :** ఆడపిల్లలకు స్కూటీలు ఎగ్గొట్టాలని చూస్తే ఊరుకోమని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు విషయంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సిలు వినూత్న నిరసనలు తెలిపారు. ఇందులో భాగంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు మంగళవారం ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వాలంటూ స్కూటీల ప్లకార్డులతో వెరైటీ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఎంఎల్‌సి కవిత అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని విమర్శించారు. ఈ 15 నెలల కాలంలో లక్షన్నర కోట్ల అప్పులు తెచ్చారు కానీ ఆడపిల్లలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని దుయ్యబట్టారు.ఎన్నికలప్పుడు తులం బంగారం ఇస్తామని చెప్పి ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు ఇస్తామని చెప్పారు. కానీ ఇప్పటి వరకు కనీసం రివ్యూ కూడా లేకపోవడం దారుణం అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇచ్చి స్కూటీలు ఎగ్గొట్టాలని చూస్తే ఊరుకునేదే లేదని హెచ్చరించారు. మీ మాటలు ఎవరూ నమ్మరని ప్రియాంక గాంధీ చేత ఈ హామీ ఇప్పించారు. ఇవాళ ప్రియాంక గాంధీనే ప్రశ్నిస్తున్నాం. మీ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా స్కూటీలు ఎక్కడా అని ప్రశ్నించారు. స్కూటీ హామీ వెంటనే అమలు చేయాలని విద్యార్థులంతా ప్రియాంక గాంధీకి లేఖలు రాస్తామని వెల్లడించారు.

# ఎస్‌సి వర్గీకరణకు జై

- దళితులకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది
- వర్గీకరణ బిల్లు ద్వారా మా చిత్తశుద్ధిని చాటుకున్నాం
- దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాం
- వర్గీకరణ పోరాటంలో అమరులైన వారి కుటుంబాలకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం
- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెరగాలి
- అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ :రాష్ట్ర ప్ర భుత్వం ప్రతిష్టాత్మకరంగా తీసుకున్న ఎ స్సీ వర్గీకరణ బిల్లును మంగళవారం శా సనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. మూడు దశాబ్దాలకు పైగా ఎస్సీ వర్గకరణ సమస్య పరిష్కారం కోసం ఎదురుచూస్తు న్న ఈ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన త న హామీని నిలబెట్టుకుంది. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఉదయం వైద్య ఆరోగ్యాశాఖ మంత్రి దామోదర రాజనరసింహ సభలో ప్రవేశపెట్టగా సాయంత్రం దీనిని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ షెడ్యూల్డు కులాల వర్గీకరణ న్యాయమైన అంశమని, దళితుల కు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉం టుందని ఈ బిల్లు ద్వారా తమ చిత్తశుద్దిని చాటుకున్నామన్నారు. సుదీర్ఘమైన ఎస్సీవర్గీకరణ పోరాటంలో ఎంతో మంది ప్రా ణాలు కోల్పోయారని, ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్న చా రిత్రాత్మకమైన సందర్భమని సిఎం పేర్కొన్నారు. దళితులకు తమ కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అండగా ఉంటూ వారి అభ్యున్నతికి

మిగతా 2లో



# అలాంటి వాళ్ల ట్రాప్‌లో పడొద్దు

- కులం ముసుగులో రాజకీయంగా ఎదగాలనుకునే వారితో జాగ్రత్త కులగణన
- సర్వేను తప్పుబడితే మీకు మీరు అన్యాయం చేసుకున్నట్లే 22న ఢిల్లీలో జరిగే బిసి
- సంఘాల మీటింగ్‌కు రాహుల్‌ను తీసుకొచ్చే యత్నం చేస్తా హైదరాబాద్ నుంచి
- హస్తినకు ప్రత్యేక రైలు ఏర్పాటు సూర్యాపేట లేదా హైదరాబాద్‌లో రాహుల్‌కుఅభినందన సభ త్వరలో తేదీ, వేదికపై స్పష్టత బిసిసంఘాల నేతలతో సిఎం రేవంత్

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఎ ప్పుడూ బిసిలకు అండగా ఉంటుందని, పిసిసి అ ధ్యక్షుడిగా పనిచేసిన వారిలో ఎక్కువ మంది బిసి లే ఉన్నారని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కులగణన సర్వే అందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిదని, ఈ కులగణన పునాదిదని, ముందు దానిని అమలు చేసుకొని తరువాత అవసరాన్ని బ ట్టి సవరణలు చేసుకోవచ్చని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిసి సంఘా లు మంగళవారం ధన్యవాదాలు తెలిపాయి. బిసి రిజర్వేషన్ బిల్లులకు సోమవారం శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో మంగళవారం అసెంబ్లీలో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, ప్రకాశ్‌గౌడ్, ఆది శ్రీనివాస్, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, దాసు సురేష్, రిటైర్డ్ ఐఏఎస్ కమిషనర్ చిరంజీవులు, గౌడ సంఘం నాయకులు, బాలరాజు గౌడ్ తదితరులు సిఎం ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి

# హైకోర్టు సంచలన తీర్పు

## కోర్టును తప్పుదోవ పట్టించినందుకు పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా

## విలువైన సమయాన్ని వృథా చేశారని న్యాయస్థానం ఆగ్రహం

/హైదరాబాద్ : ఓ కేసు లో పిటిషనర్ కోర్టును తప్పుదో వ పట్టించినందుకు గాను హైకోర్టు న్యాయమూ ర్తి నగేశ్ సంచలన తీ ర్పును వెలువరించారు. ఉన్నత న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించిన పి టిషనర్ వెంకట్రామిరెడ్డికి రూ.కోటి జరిమానా విధించారు. బండ్లగూడ మండలం కందికల్‌లో సర్వే నెంబర్ 310/1, 310/2లలో 9.11 ఎకరాల భూమిగ్రామంలో లేవని,

మిగతా 2లో



# ఎస్సీ వర్గీకరణకు జై

కృషి చేస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 1960 లోనే దామోదరం సంజీవయ్య లాంటి దళితున్ని ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, అలాగే మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సుప్రీంకోర్టు ధర్మాసనం ముందు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ప్రభుత్వవాదనలను బలంగా వాదనలు వినిపించామని, తీర్పు వచ్చిన కొద్దిగంటల్లోనే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగానే శాసనసభలో తీర్మాణం చేసి నిబద్ధతను చాటుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయడంతో పాటు న్యాయనిపుణులను సంప్రదించి జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ ను ఏర్పాటు చేశామన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికను యధావిధిగా ఆమోదించినట్లు తెలిపారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ అంశానికి చట్టబద్దత కల్పించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు.

షెడ్యూల్డు కులాల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా కమిషన్ విభజించిందని, అందులో ఒక శాతం జనాభాకలిగిన 15 కులాలను గ్రూప్ 1 కింద, తొమ్మిది శాతం జనాభా ఉన్న 18 కులాలను గ్రూప్ 2 కింద, ఐదు శాతం జనాభా కలిగిన 26 కులాలను గ్రూప్ 3 గా విభజించి మొత్తం 15 శాతం రిజర్వేషన్లను పొందుపరిచినట్లు బిల్లులోని ప్రధాన అంశాలను ముఖ్యమంత్రి వివరించారు. సుధీర్ఘకాలంపాటు ఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలను తెలంగాణ ఉద్యమకారుల మాదిరిగా బాధ్యతతో ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుందని ముఖ్యమంత్రి హామీఇచ్చారు. వారి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల్లో ప్రాధాన్యం కల్పిస్తామని సభలో ప్రకటించారు. ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్ల పెంచాలన్న ఎమ్మెల్యే వివేక్ ప్రతిపాదనను సిఎం రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తూ జనాభాదామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని, 2026 జనగణన పూర్తి కాగానే అందులో వచ్చే లెక్కల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతామని వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదానికి సహకరించిన సభ్యులందరికీ ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు.

వర్గీకరణ బిల్లు%ు

%శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అన్ని రాజకీయపక్షాలు మద్దతుతెలిపాయి. ఈ బిల్లును దళిత సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం మొదలై దాదాపు ముప్పై ఏండ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీవర్గీకరణకు చట్టబద్దత కల్పించిందని, వారు ప్రశంసించారు.

# అలాంటి వాళ్ల ట్రాప్‌లో పడొద్దు

వారితో మాట్లాడుతూ గత ప్ర భుత్వం మాదిరిగా కులగణన సర్వే రిపోర్టును తాము లాకర్‌లో దాచుకోలేదని అన్నారు.తాము చాలా పకడ్బందీగా కులగణన సర్వే చేపట్టామని ఆయన పేర్కొన్నారు. కొంతమంది దుర్బుద్ధి ఉన్నోళ్లు ఈ సర్వేలో పాల్గొనలేదన్నారు. కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా కులగణన నిర్వహించి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ చెప్పారని, దానిని అమలు చేస్తామని ఆయన అన్నారు. ఈ నెల 22న ఢిల్లీలో జరిగే బిసి సంఘాల మీటింగ్ కు రాహుల్ గాంధీ వచ్చేలా ప్రయత్నం చేస్తానని సిఎం చెప్పారు. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లేందుకు ఒక రైలు ఏర్పాటు చేద్దామని, ఆ బాధ్యతను పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చూస్తారని ఆయన పేర్కొ న్నారు. ఢిల్లీలో జరిగే బిసి సంఘాల మీటింగ్‌లో రిజర్వేషన్లు పెంపు, జనగణనలో కులగణన చేయాలని ప్రధాన డిమాండ్ పెట్టాలని ఆయన సూచించారు. మనం ఒత్తిడి చేయకుంటే బిజెపి కులగణన చేపట్టబోదని ఆయన పేర్కొన్నారు. బిసి కుల గణను కార్యాచరణలో పెట్టేలా చేసిన ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీకి అభినందన సభ ఏర్పాటు చేయాలని సిఎం కోరారు. అది సూర్యాపేటలోనా లేక పరేడ్ గ్రౌండ్‌లోనా అన్నది త్వరలోనే నిర్ణయిస్తామని బిసి సంఘాల నేతలతో ఆయన చెప్పారు. %ఈ బిల్లులో, సర్వేలో తాము కూడా భాగస్వాములు కావడం తమకు గర్వకారణమని, దీనిని బిసి సోదరులు అర్థం చేసుకోవాలని సిఎం రేవంత్ తెలిపారు. దీనిని తప్పుపడితే నష్టపోయేది బిసి సోదరులేనని, కేవలం డాక్యుమెంట్ చేసి వదిలేయకుండా బిల్లు చేశామని సిఎం రేవంత్ అన్నారు. రాజకీయ పరమైన రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల కోసం వేర్వేరుగా రెండు బిల్లులు శాసనసభలో ఆమోదించుకున్నామని ఆయన తెలిపారు. జనగణనలో కులగణన ఎప్పుడూ జరగలేదని, జనగణనలో కులగణనను చేర్చితే సరైన లెక్క తేలుతుందని ఆయన పేర్కొన్నారు. మండల్ కమిషన్ కూడా బిసిల లెక్క 52 శాతం అని తేల్చింది, కానీ, మేం కులసర్వే ద్వారా బిసిల లెక్క 56.36 శాతంగా తేల్చామని, లెక్కతేల్చడం కోసమే స్థానిక ఎన్నికలను వాయిదా వేశామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఈ అభినందనలు నాకు కాదు, ఈ అభినందనలు అందించాల్సింది రాహుల్‌గాంధీకి అని బిసి సంఘాల నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారని, ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల సర్వే నిర్వహించామని ఆయన తెలిపారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవాలంటే ముందుగా జనాభా లెక్క తేలాలని, ఆ లెక్కలకు చట్టబద్ధత కల్పించాలని సిఎం రేవంత్ అన్నారు. అప్పుడే రిజర్వేషన్లు పెంచుకునేందుకు వీలుంటుందన్నారు. అందుకే రాష్ట్రంలో బిసి కుల సర్వే నిర్వహించుకున్నామని సిఎం రేవంత్ అన్నారు. ఇక, కేంద్రం 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కూడా చేయ లేదని, కేంద్రం తేల్చే పనిని మనం చేశామని ఆయన వెల్లడించారు. ఇప్పుడు ఎవరి గురించి మాట్లాడాల్సిన అవసరం లేదని, బిసిల సహకారంతో ప్రభుత్వం వచ్చిందని, మీ సహకారంతో తాము ఏడాదిలోనే ఈ సర్వే నిర్వహించి, బిల్లును శాసనసభ ముందుకు తీసుకొచ్చి దానిని ఆమోదించుకున్నామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.%అసెంబ్లీలో ఫిబ్రవరి 4వ తేదీకి ప్రత్యేక స్థానం ఉందన్నారు. అందుకే ఫిబ్రవరి 4వ తేదీని సోషల్ జస్టిస్ డేగా ప్రకటించుకున్నామని సిఎం రేవంత్ తెలిపారు. అందులో భాగంగానే సబ్ కమిటీకి ఉత్తమ్ కుమార్ రెడ్డిని వేశామన్నారు. ఆయన ఎలా న్యాయం చేస్తారని కొందరు అనుమానం వ్యక్తం చేశారని, ఉత్తమ్ కుమార్ సీనియర్ నేత అని, అధికారులకు చెప్పి చేయించే వ్యక్తి అని, అధికారులు ఎలా ఉంటారో తెలుసు కదా ఎటు అంటే అటు బెండ్ చేస్తారని, అందుకే చట్టం తెలిసిన వ్యక్తి ఉత్తమ్ కాబట్టే ఆయన్ను కమిటీ చైర్మన్‌గా వేశామని ఆయన తెలిపారు. డెడికేషన్ కమిటీ వేయాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని, ఇది పెద్ద సమస్య కాదని సిఎం అన్నారు. పక్కా ప్రణాళికతో మంత్రివర్గ ఉపసంఘం, అ తరువాత డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఒక టైం ఫ్రేమ్‌లో కులసర్వే పూర్తి చేశామన్నారు. మొదటి విడతలో కులసర్వేలో పాల్గొనని వారికోసం రెండో విడతలో అవకాశం కల్పించామన్నారు. పూర్తి పారదర్శకంగా కులసర్వేను పూర్తి చేశామని, ఏ పరీక్షలో నైనా మనం చేసిన పాలసీ డాక్యుమెంట్ నిలబడేలా జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లెక్కలు తేల్చాలన్నా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నదే మన ఆలోచన అని ఆయన పేర్కొన్నారు. ఈ కులసర్వే చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని సిఎం రేవంత్ తెలిపారు.

సర్వేను వ్యతిరేకించిన పార్టీల నేతలను కొందరు కలుస్తున్నారు..?

గొర్రె కసాయిని నమ్మినట్లు బిసి సంఘాలు పోయి సర్వేలోనే పాల్గొనని వారి మద్ధతు అడుగుతున్నారని సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్త చేశారు. సర్వే చేసింది తామని, జనాభా లెక్కలు తేల్చింది తామని, కొందరు వెళ్లి సర్వేను వ్యతిరేకించిన పార్టీల నేతలను కలుస్తున్నారని (పరోక్షంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న)ను ఉద్దేశించి సిఎం అన్నారు. సర్వేకు సహకరించని, సర్వేలో పాల్గొనని పార్టీలు మీకు మద్దతు ఇస్తాయా అని సిఎం రేవంత్‌రెడ్డి బిసి నాయకులను ప్రశ్నించారు. కులం ముసు గులో రాజకీయంగా ఎదగాలనుకునే వారి ట్రాప్‌లో పడొద్దని, ఈ సర్వేను తప్పుపడితే నష్టపోయేది మీరేనని సిఎం బిసి సంఘాల నాయకులకు సిఎం రేవంత్ సూచించారు. పునాదిలోనే అడ్డుపడితే మీకు మీరే అన్యాయం చేసుకున్న వారవుతారన్నారు. మీ హక్కుల సాధన కోసం మీరే నాయకత్వం వహించాలని, తాను మీకు మద్దతుగా నిలబడతానని సిఎం పేర్కొన్నారు.

# నాగ్‌పూర్‌లో కర్ఫ్యూ

**రెండు వర్గాల నడుమ మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధి చిచ్చు**

**పలు ఇళ్లు, వాహనాలు ధ్వంసం**

**హింసాకాండలో 33మంది పోలీసు సిబ్బంది, ముగ్గురు డిసిపిలకు గాయాలు హింసాకాండ వ్యూహం ప్రకారం జరిగిందే**

**'ఛావా' చిత్రం ప్రజల భావోద్వేగాలను ప్రేరేపించింది మరాఠా రాజు నిజ చరిత్రను జనం ముందుకు తెచ్చింది అసెంబ్లీలో మహారాష్ట్ర సిఎం ఫడ్నవీస్**



ముంబయి: నాగ్‌పూర్‌లో హింసాకాండ ప క్కావ్యూహం ప్రకారంజరిగినట్లుగా కనిపిస్తోందని, అల్లరిమూకలు నిర్దిష్ట గృహాలను లక్షం చేసుకున్నాయని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మంగళవారం వెల్లడించా రు. 'ఛావా' చిత్రం మొఘల్ చక్రవర్తి ఔరంగజేబుకు వ్యతిరేకంగా ప్రజల భావోద్వేగాలను తిరిగి రేకెత్తించిందని ఆయన చెప్పారు. ఫడ్నవీస్ శాసనసభలో మాట్లాడుతూ, ఛత్రపతి శం భాజీ మహారాజ్ జీవితం ఆధారంగా విక్కీ కౌ శల్ హీరోగా నిర్మించిన 'ఛావా' చిత్రం మరా ఠా రాజు నిజ చరిత్రను జనం ముందుకు తె చ్చిందని తెలిపారు. మరాఠా సామ్రాజ్య వ్యవస్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడైన ఛత్రపతి శంభాజీని ఔరంగజేబు వేధింపులకు గురి చేసి, హతమార్చాడు. '(చిత్రం) తరువాత జనంలో భావోద్వేగాలు తిరిగి రేకెత్తాయి. ఔరంగజేబుపై ఆగ్రహం భారీ ఎత్తున ప్రదర్శితమైంది' అని సిఎంచెప్పారు. సోమవారం ఔరంగజేబు సమాధికి వ్యతిరేకంగా నిరసనలు హింసాకాండను ప్రజ్వరిల్లజేసిన తరువాత నాగ్‌పూర్ నగరంలోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. ఆ ఘటనల్లో భాగంగా పలు ఇళ్లను, వాహనాలను ధ్వంసం చేశారు. హోమ్ శాఖను కూడా నిర్వహిస్తున్న ఫడ్నవీస్ హింసాకాండలో ముగ్గురు డిసిపిలు సహా 33 మంది పోలీస్ సిబ్బంది గాయపడ్డారని, సీనియర్ అధికారి ఒకరిపై గొడ్డలితో దాడి చేశారని తెలియజేశారు. పోలీసులపై దాడి చేసినవారిని వదిలేది లేదని ఆయన స్పష్టం చేశారు. 'మూకలు నిర్దిష్ట ఇళ్లను, సంస్థలను లక్షం చేసుకున్నాయి. దాడి పక్కా వ్యూహం ప్రకారం జరిగినట్లుగా కనిపిస్తోంది' అని ఫడ్నవీస్ చెప్పారు. 'దాడికి పాల్పడినవారిపై కచ్చితంగా చర్య తీసుకుంటాం. ప్రశాంతతను పునరుద్ధరిస్తున్నాం' అని సిఎం తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ఏకనాథ్ షిండే అవే అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, ఒక నిర్దిష్ట సమాజం లక్షంగా కుట్ర జరిగిందని ఆరోపించారు. సంఘటనల క్రమాన్ని ఫడ్నవీస్ వివరిస్తూ, సోమవారం ఉదయం 11.30 గంటలకు విశ్వ హిందూ పరిషత్ (విహెచ్‌పి), బజరంగ్ దళ్ కార్యకర్తలు నాగ్‌పూర్ మహల్ ప్రాంతంలో నిరసన ప్రదర్శన నిర్వహించారని, ఔరంగజేబు సమాధిని తొలగించాలని కోరారని తెలియజేశారు. వారు గడ్డితో ఒక సమాధి నమూనా తయారు చేసి నిప్పు అంటించారని ఆయన తెలిపారు, ఆ రోజు మధ్యాహ్నం గణేశ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కార్యకర్తలపై కేసు నమోదు చేశారని, మతవిద్వేషాలు రెచ్చగొట్టే ఉద్దేశంతో కావాలనే, తప్పుడు చర్యలకు పాల్పడడానికి సంబంధించిన సెక్షన్‌ను వారిపై విధించారని సిఎం తెలియజేశారు. నిప్పు అంటించిన నమూనా సమాధిపై ఏవో మత పరమైనరాతలు ఉన్నాయనే వదంతిని సాయంత్రం వ్యాప్తి చేశారని,దీనితో 200 300 మంది వ్యక్తులు నినాదాలు చేయనారంభించి హింసాకాండకు పూనుకొంటామని బెదరించారని, దానితో పోలీసులు స్వల్పంగా బలప్రయోగం చేశారని ఆయన వివరించారు. విహెచ్‌పి, బజరంగ్ దళ్ కార్యకర్తలపై ఫిర్యాదు దాఖలు చేయాలని అనుకుంటున్నందున నిరసనకారులను గణేశ్‌పేట్ పోలీస్ స్టేషన్ వద్దకు రావలసిందిగా కోరారని ఫడ్నవీస్ తెలిపారు. 'పోలీసులు చర్యకు ఉపక్రమిస్తుండగా హంసపురిలో 200300 మంది వ్యక్తులు రాళ్లు రువ్వారు. వారి ముఖాలు ముసుగుతో ఉన్నాయి. పదునైన ఆయుధాలతో కొంత మందిపై దాడి జరిగింది' అని ఆయన చెప్పారు. మూడవ ఘటన భల్దర్‌పురాలో రాత్రి 7.30 గంటలకు జరిగిందని, అక్కడ 80 మంది నుంచి 100 మంది వరకు వ్యక్తులు పోలీసులపై దాడి జరిపారని, ఆ కారణంగా వారిని కట్టడి చేయడానికి బాష్పవాయువు ప్రయోగించారని, స్వల్ప బలప్రయోగం చేశారని సిఎం తెలిపారు. 'ముగ్గురు డిసిపిలు సహా కనీసం 33 మంది పోలీస్ సిబ్బంది గాయపడ్డారు. ఒక డిసిపిపై గొడ్డలితో దాడి జరిగింది' అని ఆయన వెల్లడించారు. దాడిలో ఐదుగురు పౌరులు గాయపడినట్లు, వారిలో ఒకరిని ఐసియులో చేర్పించినట్లు ఫడ్నవీస్ తెలిపారు. గణేశ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో మూడు కేసులు నమోదు చేసినట్లు, తెహసీల్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు దాఖలు చేసినట్లు సిఎం చెప్పారు. 11 పోలీస్ స్టేషన్ల పరిధిలో కర్ఫ్యూ విధించినట్లు ఫడ్నవీస్ తెలియజేశారు.

నాగ్‌పూర్ నగరంలో ఔరంగజేబు సమాధికి వ్యతిరేకంగా నిరసనలు హింసాకాండను ప్రజ్వరిల్లజేసిన మరునాడు 50 మందికి పైగా వ్యక్తులను నిర్బంధంలోకి తీసుకున్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. పక్కా వ్యూహం ప్రకారమే హింసాకాండ జరిగిందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ఆరోపించారు. కాగా, హింసాకాండ సందర్భంగా ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు నాగ్‌పూర్ పోలీస్ కమిషనర్ రవీందర్ కుమార్ సింగాల్ వెల్లడించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, నాగ్‌పూర్ గార్డియన్ మంత్రి చంద్రశేఖర్ బవన్‌కులె మంగళవారం నగరంలోని ఒక ఆసుపత్రిలో క్షతగాత్రులైన పోలీస్ సిబ్బందిని పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, హింసాకాండలో 34 మంది పోలీస్ సిబ్బంది గాయపడినట్లు తెలియజేశారు. 'వాతావరణాన్ని విషపూరితం చేసేందుకు సోషల్ మీడియాను ఉపయోగించుకున్నారు. హోమ్ శాఖ పరంగా వైఫల్యం ఏమీ లేదు. (హింసాకాండ సమయంలో) రెండు వర్గాల మధ్య రక్షణ కవచంగా పోలీసులు నిల్చున్నారు. హింసాకాండలో పలువురు పోలీస్ సిబ్బంది కూడా గాయపడ్డారు' అని ఆయన తెలిపారు. పరిస్థితి ఇప్పుడు ఒకింత ఉద్రిక్తంగా ఉందని, కానీ, తగినన్ని పోలీసు బలగాలను మోహరించడంతో నగరంలో శాంతి నెలకొన్నదని బవన్‌కులె చెప్పారు. కాగా, నగరంలోని కొత్వాలి గణేశ్‌పేట్, తెహసీల్, లకడ్‌గంజ్, పచ్‌పావోలి, శాంతి నగర్, శక్కర్‌దారా, నందన్‌వన్, ఇమామ్‌బాడా, యశోధర నగర్, కపిల్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కర్ఫ్యూ విధించినట్లు పోలీసులు తెలియజేశారు. ఇది ఇలా ఉండగా, 'మహారాష్ట్రలో ఎవరి సమాధినీ లేదా స్మారకచిహ్నాన్నీ పాడు చేయడం లేదా ఛేదించడం సరి కాదు. ఎందుకంటే ఇది పరస్పర సౌభ్రాతృత్వాన్ని, శాంతి సామరస్యాలను దెబ్బ తీస్తుంది' అని బిఎస్‌పి అధినేత్రి మాయావతి వ్యాఖ్యానించారు. 'మహారాష్ట్రను వ్యూహాత్మకంగా పెట్టుబడికి ఆకర్షణీయం కాకుండా చేసే యత్నం జరుగుతోంది. అది పొరుగు రాష్ట్రాన్ని అవకాశం తీసుకునేందుకు దోహదం చేస్తోంది' అని శివసేన (యుబిటి) ఎంపి ప్రియాంక చతుర్వేది 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లో హింసాకాండకు ఫడ్నవీస్, ఆయన ప్రభుత్వం కారణమని రాష్ట్ర శాసన మండలిలోని ప్రతిపక్ష నాయకుడు అంబాదాస్ దన్వే ఆరోపించారు.

# హైకోర్టు సంచలన తీర్పు

ఆ గ్రామంలో 309/5తోనే సర్వే నెంబర్ ముగుస్తుందని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. తప్పుడు పత్రాలు సృష్టించి వెంకట్రామిరెడ్డి ప్రభుత్వ భూమిని కాజేయాలని చూస్తు న్నారని వివరించారు. ఈ భూమిపై గతంలోనే పిటిషనర్ తండ్రి హైకోర్టులో రెండు పిటిషన్లు వేశారని, వేర్వేరుగా దాఖలు చేసిన రెండు పిటిషన్లను ఆయన విరమించుకున్నారని ప్రభుత్వ న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఈ పిటిషన్ల గురించి వెంకట్రామిరెడ్డి తన అఫిడవిట్‌లో ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. కందికల్‌లో ఉన్న ప్రభుత్వ భూమిపై ఇప్పటికే యాజమాన్య హక్కులపై కేసులు నడుస్తున్నాయని, పాత పిటిషన్ల గురించి చెప్పకుండా వెంకట్రామిరెడ్డి కోర్టును తప్పుదోవ పట్టించారని ప్రభుత్వ న్యాయవాది వెల్లడించారు. ప్రభుత్వ న్యాయవాది వాదనతో కోర్టు ఏకీభ వించింది. కోర్టును తప్పుదోవ పట్టించడంతో పాటు విలువైన సమయాన్ని వృథా చేసినందుకు రూ.కోటి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక ఆదేశాలు జారీ చేశారు.

## ఆధార్‌తో ఓటర్‌కార్డు లింక్!

న్యూఢిల్లీ : విశిష్ట గుర్తింపు సంఖ్య గల కార్డు ఆధార్‌తో వోటర్ కార్డు అనుసంధానానికి ఎన్నికల కమిషన్ (ఇసి) మొగ్గు చూపింది. ప్రస్తుత చట్టం, సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఆధార్‌తో వోటర్ కార్డును అనుసంధానిస్తామని ఇసి మంగళవారం ప్రకటించింది. ఈ ప్రక్రియ నిమిత్తం యుఐడిఎఐ, దాని ని పుణులతో సాంకేతికపరమైన సంప్రదింపులను 'త్వరలో ప్రారంభించగలం' అని ఇసి తెలియజేసింది. వోటర్ కార్డు, ఆధార్ అనుసంధానం విషయమై ఇసి మంగళవారం కేంద్ర హోమ్ కార్యదర్శి, (న్యాయ మంత్రిత్వశాఖలోని) శాసన వ్యవహారాల కార్యదరి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ కార్యదర్శి, యుఐడిఎ ఐ సిఇఒలతో సమావేశం నిర్వహించింది. వోటింగ్ హక్కులు భారత పౌరునికి మాత్రమే మంజూరు చే స్తుండగా, రాజ్యాంగంలోని 326 అధికరణం ప్రకా రం ఆధార్ ఒక వ్యక్తి గుర్తింపును నిర్ధారిస్తుందని ఇసి ఒక ప్రకటనలో తెలియజేసింది.

'అందువల్ల రాజ్యాంగం 326 అధికరణం, 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్లు 23(4), 23(5), 23(6) నిబంధనల ప్రకారం, (2023 నాటి) సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఆధార్‌తో వోటర్ ఫోటో గుర్తింపు కార్డు (ఎపిక్)ను అనుసంధానించాలని నిర్ణయించడమైంది' అని ఇసి వివరించింది. తదనుగుణంగా యుఐడిఎఐ, ఇసి సాంకేతిక నిపుణుల మధ్య సాంకేతికపరమైన సంప్రదింపులు 'త్వరలో ప్రారంభం కానున్నాయి' అని ఇసి తెలియజేసింది. ఆధార్ డేటాబేస్‌తో వోటర్ల జాబితాల ఐచ్ఛిక అనుసంధానాన్ని చట్టం అనుమతిస్తున్నది. కాగా, ఆధార్ వోటర్ కార్డు అనుసంధానం ప్రక్రియకు ఎటువంటి లక్ష్యాన్ని లేదా కాలపరిమితులను నిర్దేశించలేదరి ప్రభుత్వం పార్లమెంట్‌కు తెలిపింది. తమ ఆధార్ వివరాలను వోటర్ల జాబితాతో అనుసంధానం చేయనివారి పేర్లను వోటర్ల జాబితాల్లో నుంచి తొలగించడం జరగదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎన్నికల శాసనాలు (సవరణ) చట్టం 2021 ద్వారార సవరించిన ప్రకారం 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 23 కింద ఐచ్ఛికంగా గుర్తింపును నిర్ధారించేందుకు ఆధార్ కార్డు చూపాలని ప్రస్తుత లేదా రాబోయే వోటర్‌ను వోటర్ల నమోదు అధికారులు కోరడానికి వీలు కల్పిస్తోంది.

## పాక్ దురాక్రమణను చిన్న వివాదంగా మార్చేశారు



%న్యూఢిల్లీ : కశ్మీర్ అంశంపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్యసమితిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "కశ్మీర్ అంశంపై మేం ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించాం. అప్పుడు వారు పాక్ దురాక్రమణను రెండు దేశాల వివాదంగా మార్చేశారు. అందులో పలు పాశ్చాత్య దేశాల పాత్ర ఉంది. " అని ఆరోపణలు చేశారు. దాంతో భారత సార్వభౌమత్వాన్ని ప్రపంచం చూసే దృష్టిపై దీని ప్రభావం పడిందని మండిపడ్డారు. ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై చర్చించేందుకు 10వ 'రైసీనా డైలాగ్' సమావేశం ఢిల్లీలో జరుగుతోంది. ఈ నేపథ్యంలో మంత్రి స్పందించారు.కశ్మీర్ సమస్య విషయంలో తప్పుడు కథనాలు రూపొందించడంలో యూకె, కెనడా, బెల్జియం, ఆస్ట్రేలియా, యూఎస్ఏ కారణమని పరోక్షంగా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దాంతో భారత్ ఈ సమస్యను దౌత్యపరంగా పరిష్కరించుకోవడం క్లిష్టంగా మారిందన్నారు. అలాగే పాశ్చాత్య దేశాలు అనుసరించే ద్వంద్వ ప్రమాణాలను ఆయన ఎండగట్టారు. ఈ సందర్భంగా భారత చరిత్రను అర్థం చేసుకోవాల్సిన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కశ్మీర్ సమస్యతో పాటు భారత స్వాతంత్ర్య పోరాటం%ౌ% అంతర్జాతీయ సంబంధాల విషయంలో తమ విధానాన్ని ప్రభావితం చేసిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా 1940ల్లో ప్రజాస్వామ్య దేశంగా ఉండాలని భారత్ నిర్ణయించుకుందని, ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ప్రపంచ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించాలనే తమ ఆశయానికి ఇది నిదర్శనమన్నారు. భారతదేశం తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలనే దృఢ సంకల్పం , ప్రముఖ గ్లోబల్ పవర్‌గా ఎదగాలనే లక్ష్యాన్ని ప్రతిబింబించేలా ఆయన ప్రసంగించారు. న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సాన్ , అమెరికా జాతీయ నిఘా డైరెక్టర్ తులసీ గబ్బార్, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సైబిహాతోపాటు 125 దేశాలకు చెందిన 3500 మంది ప్రతినిధులు రైసీనా డైలాగ్‌లో పాల్గొన్నారు. విదేశీ వ్యవహారాల శాఖతో కలిసి 'అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఓ ఆర్ఎఫ్ ) అనే సంస్థ దీనిని నిర్వహిస్తోంది. ' కాలచక్ర ప్రజలు, శాంతి, భూగోళం ' అనే ఇతివృత్తంపై చర్చలు జరగనున్నాయి.

## ఎంజిఎన్‌ఆర్‌ఈజిఏ పథకాన్ని కేంద్రం బలహీనపరుస్తోంది: సోనియా గాంధీ



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓ పద్ధతి ప్రకారం గ్రామీణ ఉపాధి హామీ పథకం అయిన 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం(ఎంజిఎన్‌ఆర్‌ఈజిఏ)2005'ను బలహీనపరుస్తోందని కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ మంగళవారం రాజ్యసభలో అన్నారు. శూన్యకాలంలో ఈ ప్రస్తావనను లేవనెత్తి ఈ పథకం కింద కనీస వేతనాన్ని రోజుకు రూ. 400 చేయాలని, 150 రోజుల పనిదినాలు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ పథకానికి కేటాయిస్తున్న మొత్తం రూ. 86,000 కోట్ల వద్దే స్తబ్ధుగా ఉండిపోయిందన్నారు.ఇది జిడిపిలో 10 ఏళ్ల కనిష్ఠ శాతంలో ఉందని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణంతో సర్దుబాటు చేసినప్పుడు ఈ మొత్తం రూ. 4000 కోట్లు పడిపోయిందన్నారు. ఎంజిఎన్‌ఆర్‌ఈజిఏ పథకం వేతనాలు రాష్ట్రానికి రాష్ట్రానికి మధ్య తేడా కలిగి ఉందన్నారు. ఉత్తరాఖండ్‌లో రోజుకు రూ. 237గా ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో రోజుకు రూ. 300గా ఉందన్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే సోనియా గాంధీ జీరో అవర్‌లో ఓ అంశాన్ని లేవనెత్తడం అన్నది గత ఏడాది ఫిబ్రవరిలో రాజ్యసభకు ఎన్నికయ్యాక ఇది రెండోసారి. జీరో అవర్‌లో ఓ అంశాన్ని లేవనెత్తాలంటే సభాధ్యక్షుడి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.



భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి నియామకం.. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర బీజేపీ అధిష్టానం అయనను నియమకం చేశారు వికారాబాద్ లో రాజశేఖర్ రెడ్డి బీజేపీ ని బలోపేతం చేస్తానని ఆయన అన్నారు..

## బీజేపీ పార్టీ పట్టిష్టమే మా లక్ష్యం

## వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి...



సత్యమేవ జయతె వికారాబాద్ జిల్లా... జిల్లా లో నాయకులను కార్యకర్తలను కలుపుకు పోయేందుకు పార్టీ ప్రతిష్ట కు నిరంతరం పని చేస్తానని నూతనంగా ఎన్నికైన వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు. శ్రీ అనంత పద్మనాభ స్వామి టెంపుల్ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాలో బిజెపిని విజయం కోసం పని చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## నారాయణఖేడ్ : జన్మదిన వేడుక కార్యక్రమం లో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి



సత్యమేవజయతే బినాగల్గిద్దనారాయణాఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం కరస్ గుత్తి గ్రామం చెందిన వీరరెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు జన్మదిన వేడుక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో వారి సోదరుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేపిచ్చి శాలువాతో సన్మానించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని వీర రెడ్డి నీ ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు వారితో పాటు నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు

## భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పు రాజశేఖర్ రెడ్డి శు భాకాంక్షలు తెలియజేసిన మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్ మాదిగ



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..భారతీయ జనతా పార్టీ నూతన జిల్లా అధ్యక్షుల నియామకంలో భాగంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ కొప్పు రాశేఖర్ రెడ్డి సోమవారం సాయంత్రం ఏకగ్రీవంగా వారి పార్టీ పెద్దలు నియమించారు ఈ సందర్భంగా స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన ఆఫీసులో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్రులు కమల్ రెడ్డి, మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ ను కలిసిన గుమ్మడి నర్సయ్య



మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు.. పలు సమస్యలను సీఎంకు వివరించి.. వాటిని పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు..

# పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పరిధిలోని సిరిపురం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థి విద్యార్థులు వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ సర్పంచ్ మచ్చ విజయలక్ష్మి నరేందర్, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుకొని వెళ్ళిపోతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులతో పాసై ఉన్నత చదువు చదివి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మంజుల, మాట్లాడుతూ ఇన్నాళ్లు మంచి క్రమశిక్షణ పట్టణాలతో చదివిన విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకుని వెళ్తున్న విద్యార్థిని విద్యార్థులు మంచి భవిష్యత్తు ఉందని విద్యార్థులకు వీడ్కోలు పలికి బెస్ట్ ఆఫ్ లక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దర్శన్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ జయమ్మ,మాజీ చైర్మన్ నగేష్ గౌడ్,యూత్ నాయకులు మహమ్మద్ ఫయాజ్ అలీ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ







సత్యమేవజయతేబితెలంగాణ పోక్సో, అత్యాచార కేసులలో బాధిత మహిళలను హక్కు చేర్చుకొని, వారిలో ధైర్యాన్ని నింపాలి. మెడికో లీగల్ సర్వీస్ లతో పాటు వివిధ స్కూల్స్, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

భరోసా సిబ్బంది సేవలను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.తేది: 18.03.2025 నాడు సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్., ఆకస్మిక తనిఖీ చేశారు. భరోసా కార్యాలయంలో కౌన్సిలింగ్ రూమ్, మెడికల్ రూమ్, లీగల్ సపోర్ట్ రూమ్, వీడియో కాన్ఫరెన్స్ రూమ్ మరియు రికార్డ్ లను తనిఖీ చేశారు. భరోసా కేంద్రం ప్రారంభమైన నాటి నుండి పోక్సో, అత్యాచార కేసులలో బాధిత మహిళలకు అందించిన సేవలను, నిర్వహించిన కౌన్సిలింగ్, మరియు భరోసా సిబ్బంది నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. పోక్సో, అత్యాచార మరియు ఇతర మహిళా సంబంధిత కేసులలో భాదితులను హక్కు చేర్చుకొని వారిలో ధైర్యాన్ని నింపాలని అన్నారు. భాదిత మహిళను వెన్నంటి ఉండి వారికి అందించవలసిన మెడికో లీగల్ సేవలను సత్వరమే అందేలా చూడాలని అన్నారు. అవసరమైన కేసులలో హెూమ్-విజిట్ చేసి కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. మహిళా సంబంధిత నేరాల గురించి వివిధ స్కూల్స్, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర ఉమెన్ సేఫ్టీ అంశాల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. భరోసా సిబ్బంది పనితీరు బాగుందని, వారు అందించిన సేవలను అభినందిస్తూ.. డ్యూటిపరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురాలని సూచించారు.

ఈ విజిటింగ్ నందు సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, భరోసా కో-ఆర్డినేటర్ దేవలక్ష్మి, భరోసా సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహిళలకు నెలకు రు. 2500, తులం బంగారం ఉట్టి మాటేనా ఎమాజీ ఎంపీటీసీ తమ్మనగారి సంగన్న



సత్యమేవ జయతే :వట్పల్లి సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ మర్వేల్లి తాజా మాజీ ఎంపీటీసీ తమ్మన్నగారి సంగన్న ఒక ప్రకటన లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాలను మోసం చేసిందని శాసన మండలిలో ఎమ్మెల్సీ కవిత అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవ్వడం కుదరదు అని చెప్పడం ఏంటాని యావత్తు తెలంగాణ మహిళలకు నెలకు 2500, కళ్యాణమస్తు క్రింద తులం బంగారం ఇస్తామని గద్దెనెక్కిన క మోసం చేయడం ఏంటాని ప్రశ్నించారు15 నెలలైనా ఈ హామీలు ఎందుకు నిలబెట్టుకోవట్లేదని నిలదీశారు. రాష్టం లో 51%ఉన్న మహిళాలు ప్రభుత్వం నికి సరైన సమయం లో బుద్ధి చెబుతారని ఆడపిల్లల ఉసురు ఊరికే పోదాన్ని రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ మ్యూలం చెలించుకోక తప్పదని మాజీ ఎంపీటీసీ తమ్మన్నగారి సంగన్న ప్రభుత్వన్ని హెచ్చరించారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచడం పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : బీసీ రిజర్వేషన్ అసెంబ్లీలో ప్రవేశపెట్టడం గొప్ప విషయం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్

బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వేములవాడపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం, మంత్రుల మరియు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి శు భాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 22 శాతం రిజర్వేషన్ ఉన్న దాన్ని 42 శాతం పెంచడం జరిగిందని అన్నారు.. అలాగే కేంద్రం కూడా బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలుపలనీ కోరారు. అలాగే దీనికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు , ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ .

## బుద్ధారం గ్రామానికి చెందిV5 సీనియర్ జర్నలిస్ట్ V5 ములుగు జిల్లా స్టాపర్ తో శంకర్ ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం సహాయం



సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ అల్లం అప్పయ్య గారు సహకారంతో ఇవ్వడం జరిగినది ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ ఈరోజు బుద్ధారం గ్రామంలో శంకర్ కుటుంబానికి ముంజల బిక్షపతి గౌడ్ 50 కేజీల బియ్యం సహాయం చేయడం జరిగింది అనంతరం ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ శంకర్ జర్నలిస్టుగా ప్రభుత్వానికి ప్రజలకు రథసారథిగా ప్రజా సమస్యలపై పనిచేసినరని ప్రజల పక్షాన వార్తలు రాసేవారు అని ముంజల అన్నారు నిస్వార్థంగా నీతి నిజాయితీగా జర్నలిస్టుగా పనిచేసినరని ప్రజల పక్షాన పని చేసినారని ముంజల అన్నారు ప్రభుత్వం స్పందించి తొగరి శంకర్ కుటుంబాన్ని ఆదుకోవాలని ముంజల అన్నారు అక్కడ స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ గారు కూడా ఆదుకోవాలని ముంజల అన్నారు చాలా బీద కుటుంబం తో గారి శంకరన్నకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని చాలా బీదవారు అని ముంజల అన్నారు శంకర్ గండ్ర సత్యనారాయణ ఎమ్మెల్యే గారి సొంత గ్రామం తప్పకుండా ఆదుకోవాలని ముంజల అన్నారు జర్నలిస్టు శంకర్ మరణం ములుగు జిల్లాకు తీరని లోటని ముంజల బిక్షపతి గౌడ్ అన్నారు ఈ బీద కుటుంబం గురించి హనుమకొండ డిఎంహెచ్ఓకు విషయం తెలుపగా వెంటనే స్పందించి 50 కేజీల బియ్యం ఇవ్వడం చాలా గర్వించదగ్గ విషయమని ముంజల అన్నారు హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అల్లం అప్పయ్య గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన ముంజల బిక్షపతి గౌడ్ ఆయన వెంట ఉన్నవారు ములుగు జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాస్ మొగిలి తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రజా ప్రతినిధులకు టీటీడీ శుభవార్త



సత్యమేవ జయతే - అమరావతి అమరావతి : మార్చి 24వ తేదీ నుండి తెలంగాణా సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపుగత ప్రభుత్వ హాయంలో తెలంగాణా వాళ్లను పట్టించుకోని అప్పటి టీటీడీ పాలకులు, అధికారులుతాజాగా సీఎం చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలు, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు గారి ప్రత్యేక చొరవతో అమలు కానున్న తెలంగాణా ప్రజాప్రతినిధులు లేఖలు స్వీకరించే విధానంసోమ, మంగళవారాల్లో తెలంగాణా సిఫార్సు లేఖపై వీఐపీ బ్రేక్ దర్శనం కేటాయింపుబుధ,గురువారాల్లో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కేటాయింపు ప్రజాప్రతినిధి ఒకరికి ఒక సిఫార్సు లేఖ మాత్రమే 6 మందికి మించకుండా దర్శనం కేటాయించనున్న టీటీడీ ఏపీ ప్రజా ప్రతినిధులకు ఇకపై సోమవారం దర్శనానికి సిఫార్సు లేఖలు స్వీకరించడవు దానికి బదులుగా శనివారం నాడు ఆదివారం దర్శనం కొరకు లేఖలు స్వీకరించనున్న టీటీడీసుదీర్ఘంగా చర్చించి, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న అనంతరం టిటిడి ఈ మేరకు ర్ణయం

ఈ మార్పులను దృష్టిలో ఉంచుకొని సిబ్బందికి సహకరించాలని భక్తులను కోరుతున్న టీటీడీ.

# అంగన్ వాడి లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5లక్షలు ఇవ్వాలి. కాళీ పోస్టులు భర్తీ చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఆఫీస్ లముందు 48గంటల అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు 48 గంటల ధర్నా చేశారు. ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ పథకాన్ని మొబైల్ అంగన్ వాడి సెంటర్లను వెంటనే రద్దుచేయాలని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్య విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలి సమస్యలు వెంటనే పరిష్కరించాలని, అసెంబ్లీ బడ్జెట్ ఐ సి డి ఎస్ కు బడ్జెట్ పెంచాలని అంగన్వాడి టీచర్లకు వీఆర్ఎస్ సౌకర్యం కల్పించాలి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి సిఐటి యు. జిల్లా అధ్యక్ష జిల్లా కార్యదర్శ ఆర్ మహిపాల్, పి రామకృష్ణ లు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నరసమ్మ, జిల్లా కార్యదర్శి భారతిలు మాట్లాడుతూ ఈ కాలంలో ఐసిడిఎస్ సంస్థ గతం చేయాలని ఇందులో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్ సెల్పాలను పర్మినెంట్ చేయాలని అనేక సంస్థలు మరియు సుప్రీంకోర్టు గుజరాత్ హైకోర్టు తెలియజేశా ఈ అంశాలను పరిశీలించి పరిష్కారం చేయాలని కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతలను విరమించడం లేదు పైగా పేద ప్రజలతో పాటు అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ నష్టం కలిగించే ఐసిడిఎస్ ప్రైవేటీకరణ నిర్ణయాలను అనేకం చేసింది ఇలాంటి పరిస్థితుల్లో అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యతిరేక విధాలను అమలు చేయాలని చూడటం అన్యాయం ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రాలకు పోటీగా3-6 సంవత్సరాల పిల్లలతో పీఎం శ్రీ పథకం కింద ప్రీ ప్రైమరీ ఎలిమెంటరీ కేంద్రాలను 28 జిల్లాలలో 56 కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసింది ఈ నిర్ణయం ఐసిడిఎస్ను నిర్వీర్యం చేసే చర్యలు తప్ప మరొకటి కాదని వారు మండిపడ్డారు

మినీ టీచర్లకు పది నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని రిటైర్మెంట్ అయిన టీచర్లకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని అర్హత ఉన్న ఆయాలకు టీచర్ పోస్టులు ఇవ్వాలని ఉన్న ఆయా టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది సిఐటి యు జిల్లా అధ్యక్షులు ఆర్ మైపాల్ అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ వనజ మంజుల బేబీ భారతి ప్రమీల సత్యమ్మ విజయలక్ష్మి తదితరులు సెక్టార్ లీడర్లు అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొనడం జరిగింది

# కార్మిక సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి

### తెలంగాణ లేబర్ యూనియన్

### - రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్..




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్రంలో భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికులకు. రాష్ట్ర ప్రభుత్వమే కార్మిక సంక్షేమ బోర్డు నుండి కార్మిక సంక్షేమ పథకాలు అందించాలని తెలంగాణ లేబర్ యూనియన్

రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల కోసమే కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పడిందని. సంక్షేమ బోర్డులో కార్మికుల సంక్షేమ కోసం పథకాలను అందించాలని మరియు భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డ్స్ అప్లై చేసుకున్న కార్డులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తితో కూడిన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను లేబర్ కార్డు చేసి అప్లై చేసుకున్న వారికి అందజేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లేబర్ యూనియన్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కార్మిక సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని. ఎక్కడైతే కార్మికులకు. లేబర్స్ కి అన్యాయం జరుగుతుందో అక్కడ న్యాయ పోరాటం చేయడానికి తెలంగాణ లేబర్ యూనియన్ ముందు వరుసలో ఉండి కార్మిక న్యాయ పోరాటం చేస్తామని అన్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలు అందేదాకా పోరాటం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అన్నారు...

# సంగారెడ్డిలో ఉచిత వైద్య దంత శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ శిల్ప గారు ..




సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : దంత ఆరోగ్యం సాధారణ ఆరోగ్యం వలె ముఖ్యమైనది.ఇది మన సాధారణ శరీర ఆరోగ్యం గురించి ఒక సంకేత సూచిక.చికిత్స కంటే నివారణ మంచిది.ప్రతి 6 నెలలకు ఒకసారి దంత సందర్శన లేదా దంత తనిఖీ తప్పనిసరి చేయించుకోగలరు.రోజుకు రెండు సార్లు బ్రష్ చేసుకోవాలని (ఉదయం, రాత్రి). ఏదైనా ఆహారం తీసుకొన్న వెంటనే నోటిని నీటితో పుక్కిలించాలని. దీని ముఖ్య ఉద్దేశం ప్రజలందరూ మెరుగైన ఆరోగ్యంతో జీవించాలని. నిత్యం పనులతో బిజీగా గడిపేస్తున్న ప్రజలు తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారు. “శరీమాద్యం ఖలుధర్మ సాధనం” అన్నారు పెద్దలు మానవుడు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే జీవితంలో తాను అనుకున్నది సాధించగల్గుతాడు మరియు తన దైనందిన జీవితం సాఫిగా జరిగిపోతుంది. మానవుడు సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఉండాలంటే 1. పౌష్టిక ఆహారం తీసుకోవటంతో పాటు, వేళకు భోజనం చెయ్యాలి. 2. నిత్యం కనీసం ఐదు లేక ఆరు లీటర్ల మంచి నీటిని త్రాగాలి. 3. నిత్యం వ్యాయామం, యోగ, ధ్యానం చెయ్యాలి. 4. రోజుకు 7 గంటలు నిద్ర పోవాలి. 5. మానసిక వత్తిడి దూరం చేసుకోవాలి. ఈ జాగ్రత్తలు పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండవచ్చునని డాక్టర్ శిల్ప గారు నిపుణులు తెలిపారు. ప్రతి ఒక్కరూ తాజా ఆకు కూరలు, పండ్లు, పాలు, పాల ఉత్పత్తులు, తృణ ధాన్యాలు, గుడ్లు, చేపలు లాంటి ఆహారం తీసుకోని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. హ్యాపీ డెంటల్ కేర్ ద్వారా ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించబడింది.డాక్టర్ శిల్ప, విజయేంద్ర రెడ్డి రామప్ప అల్లం రెడ్డి గారు .

# ములుగులో మిర్చీ రైతు ఆత్మహత్య..! పంట నష్టం భరించలేక..!



సత్యమేవ జయతే - ములుగు ములుగు : ములుగు జిల్లా వెంకటాపురం (నూగురు)లో మిర్చీ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పంట చేతికి వచ్చిన సమయంలో కూలీలు దొరక్క.. పంట నేలరాలిపోతుందనే మనస్తాపంతో ప్రాణాలు తీసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బెస్తగూడానికి చెందిన రామెల్ల సతీశ్ (39) అనే రైతు మూడు ఎకరాల్లో మిర్చీ సాగు చేస్తున్నాడు. పంట చేతికి వచ్చిన సమయంలో కూలీలు దొరక్క పంట అంతా రాలిపోతుంది. దాంతో రమేశ్ మనస్తాపానికి గురయ్యాడు. క్రమంలోనే గత 15 రోజులుగా మద్యం సేవించి తిరుగుతూ వస్తున్నాడు. సోమవారం ఉదయం మిర్చీ తోట వద్దకు వచ్చి మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే కుటుంబ సభ్యులు వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హన్మకొండ ఎంజీఎంకు తరలించారు. ఆసుప్రతిలో చికిత్స పొందుతూ రమేశ్ ప్రాణాలు కోల్పోయాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొప్పులు తిరుపతిరావు తెలిపారు.

%ళి9:54ాపీ, 3/18/2025ఠ% ం91 91213 73951: ఎండ్

# యాదగిరీశుడిని దర్శించుకున్న మిస్ యూనివర్స్





సత్యమేవ జయతే - యదగిరిగుట్ట యదగిరిగుట్ట : మిస్ యూనివర్స్ విక్టోరియా క్జేర్ థీల్విగ్ యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారిని మంగళవారం దర్శించుకున్నారు. ఆమెను ఆలయ అధికారులు సాదరంగా స్వాగతించారు. పూజారులు ఆశీర్వచనం అందించారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి ఇఓ భాస్కర్ రావు ఆమె సందర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనం తర్వాత విక్టోరియా క్జేర్ థీల్విగ్‌కు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. సందర్శన సమయంలో ఆమె ఆలయ ప్రాముఖ్యత, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆలయ ప్రాముఖ్యత గురించి ఇఓ భాస్కర్ రావు ఆమెకు వివరించారు.విక్టోరియా క్జేర్ థీల్విగ్ కూడా అఖండ దీపారాధనలో పాల్గొన్నారు. సందర్శకుల పుస్తకంలో తన భావాలను వ్యక్తపరుస్తూ, ఈ అనుభవాన్ని “వర్ణించలేనిది” ఆమె అభివర్ణించారు.

# ఈఫ్తార్ విందుకు హాజరైన వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ద సుధాకర్ రెడ్డి.





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ మున్సిపల్ లోని గరీబ్ నగర్ కాలనీలొ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిత్రుడు వాజీద్ నిర్వహించిన ఈఫ్తార్ విందు కార్యక్రమంలొ ముఖ్య అతిధిగా పాల్గొన్న వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి అదేవిదంగా ఈ కార్యక్రమంలొ మాజీ జడ్పీటీసీ ముక్తార్ షరీఫ్ , శ్రీనివాస్ ముదిరాజ్ , రాఘవేందర్ , అసిఫ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ కు కొత్త ఆర్టీసీ బస్సులు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ టీ.జీ.ఆర్ టీ సి డిపోకు నూతనంగా 16 బస్ ల కేటాయింపుతెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ కృషితో వికారాబాద్ బస్ డిపోకు నూతనంగా 16 బస్ ల కేటాయించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణంతో టీ జి ఆర్ టీ సి బస్సులలో రద్దీ పెరిగిన నేపథ్యంలో వికారాబాద్ బస్ డిపోకు మరిన్ని కొత్త బస్సులను కేటాయించాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కోరడమైనది. సభాపతి ప్రసాద్ కుమార్ విజ్ఞప్తి మేరకు 16 కొత్త బస్సులను మంజూరు చేసిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నూత బస్సుల రాకతో వికారాబాద్ నియోజకవర్గం పరిధిలో ప్రయాణికులకు ప్రయాణం సులభమవుతుందని .కొత్త బస్సులను మంజూరు చేసిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఈసందర్భంగా ధన్యవాదాలు తెలిపిన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.

### ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య శుభాకాంక్షలు తెలిపారు

## అసంపూర్తిగా ఉన్న నారాయణఖేడ్ మాసన్ పల్లి రోడ్ పనులను పూర్తి చేయాలి- మాజీ జడ్పీటీసీ



సత్యమేవజయతేనారాయణఖేడ్నారాయణఖేడ్ నుండి మాసన్ పల్లి రోడ్ వయా ర్యాకల్ రోడ్ పనుల టెండర్ పూర్తి చేసి అంచనా వ్యయం 16 కోట్లు రెండు సంవత్సరాలు గడిచిపోతున్న పనులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నటువంటి కాంట్రాక్టర్ అధికారుల పనులను తాజా మాజీ జడ్పీటీసీ రాథోడ్ లక్ష్మి బాయి రవీందర్ నాయక్ , బిఆర్ ఎస్ వి నియోజకవర్గ అధ్యక్షులు అంజగౌడ్ రెవిన్యూ డివిజన్ అధికారి అశోక చక్రవర్తి నారాయణఖేడ్ గారిని కలిసి రోడ్డు పనులను తొందరగా చేయాలని దాని వలన నారాయణఖేడ్ నుండి ర్యాకల్,తుర్కపల్లి , సిర్గాపూర్, మాసన్ పల్లి మరియు వివిధ గ్రామాలకు రాకపోకలకు, విద్యార్థులకు, వాహనదారులకు, తీవ్రమైనటువంటి ఇబ్బంది కలుగుతున్నందున ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లి పనులను పూర్తి చేయవలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితో పాటుగా గంగాపూర్ సొసైటీ చైర్మన్ నర్సింహా రెడ్డి, బి ఆర్ ఎస్ మండల యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ యువ నాయకులు శంకర్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు

### పిఆర్టియు అధ్యక్షుడి వివాహ వార్షికోత్సవము ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయులు



సత్యమేవజయతేబినాగల్ గిద్ద నాగల్ గిద్ద మండల పిఆర్టియు అధ్యక్షుడు శేరికర్ స్వప్న రమేష్ దంపతుల వివాహ వార్షికోత్సవము బాణాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించడము జరిగింది. ఈ వివాహ వార్షికోత్సవాన్ని ఉపాధ్యాయ బృందం అందరూ కలిసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్ఈఓ మన్మధ కిషోర్,పిఆర్టియు నాయకులు మధుసూదన్ రెడ్డి, పాండురంగ రెడ్డి,రవీందర్, విజేందర్ రెడ్డి, మహేందర్,శేరికర్ ఉమేశ్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### గ్రాండ్ వెల్ కం...సునీతా గారికి....!

### - శ్రీ జాతి ఆణిముత్యం



సత్యమేవ జయతే - ఇండియా
రోదసీలో ధీర వనిత
అంతర్జాతీయ వ్యోమగామి
విలియమ్స్ సునీత గారు
అవనీ తలానికి నేడు రాక
జగదేక ప్రజలు ఆమెకి
పలుకుతున్నారు..సాదర స్వాగతం...
చుక్కల తోటలో చక్కగా తిరిగి
చందమామలోని చిదంబర రహస్యాలు చేజిక్కించుకొని ధరణికి ఆగమనం...
తొమ్మిది నెలలు క్రితం సునీత
నాసా కేంద్రం నుంచి ఆకాశంలోకి
పక్షి ఎగిరేను పరిశోధనలు కోసం...
9 నెలలు పాటు...నింగిలో
అల్పాహారాలే..ఆమెకి ఆహారాలు
శూన్యాకాశంలో డేగ కళ్లతో సంచరించి చంద్రమండలం నుంచి భూమండలంకి రాక...
పరదేశంలో మనం పది రోజులు ఉంటే.. మాతృదేశం మీద మమకారం పుడుతుంది.
వేనవేల మైళ్ల దూరంలో ఉన్న రోదసిలోకి వెళ్లి తొమ్మిది మాసాలు మీరు ఉన్నారంటే...ఔరా...మీ ఓర్పుకి, నేర్పుకీ జోహార్లు...
మీరు...చాలా గొప్పవారు..
గగనం కన్న విశాలత్వం ఉన్నవారు...
నీలాకాశంలోని... మీ సాహస కృత్యానికి ఏడు వందల కోట్ల మంది ప్రజలు తమ శిరసులు వొంచుతూ మీకు సాదర స్వాగతం పలుకుతున్నారు.

### ఫైనాన్స్ ఏజెంట్ల వేధింపులు

### తాళలేక నిప్పు అంటించుకుని వ్యక్తి ఆత్మ హత్య



సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్ గద్వాల్ : ఫైవ్ స్టార్ ఫైనాన్సు ఏజెంట్ల, మేనేజర్ వేధింపులకుతాళలేకై నిప్పు అంటించుకున్న అలంపూర్ మండలం క్యాతూరు గ్రామానికి చెందినహనర్సింహులు మృతి చెందినట్టు గ్రామస్థులు కొందరు తెలిపారు .గత 20 రోజుల నుండి కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్నహరాత్రిహమృతి చెందినట్టు తెలిపారు. వెంటాడి వేధించి మృతికి కారకులైనహఫైవ్ స్టార్ ఫైనాన్స్ యాజమాన్యంపైహచర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు గ్రామస్థులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అధిక వడ్డీలు వేస్తూ ప్రజలను వేధిస్తూ,పిడిస్తు ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ఉన్నహఫైవ్ స్టార్ ఫైనాన్స్ ను మూసి వేయాలని పలువురు గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కార్ భరతం పడుతాం.. కేటీఆర్ హెచ్చరిక



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు.ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంటలు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో.. ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ.25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

## హెచ్‌సీయూను సందర్శించిన జర్మనీ ప్రతినిధుల బృందం



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : అంతర్జాతీయ విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, ఇండో - జర్మన్ అకాడమిక్ భాగస్వామ్యాలను పెంపొందించేందుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కృషి చేస్తుందని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బీజే రావు అన్నారు. మంగళవారం జర్మనీ దేశానికి చెందిన వివిధ విశ్వవిద్యాలయాల ప్రతినిధుల బృందం హెచ్‌సీయూను సందర్శించింది. విచ్చేసిన 21 మంది సభ్యుల బృందాన్ని వైస్ ఛాన్సలర్ బిజే రావు సాదరంగా ఆహ్వానిస్తూ, వర్సిటీ విశిష్ఠతను వివరించారు. ఇండో %-% జర్మన్ అకాడమీ భాగస్వామ్యంతో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, మెరుగైన పరిశోధనలు, అధ్యాపక, విద్యార్థుల ఎక్సేంజ్ ప్రోగ్రాంలో అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ భాగస్వామ్యంతో జాయింట్ రీసెర్చ్ ప్రాజెక్ట్స్, ఇంటర్నేషనల్ కరికులంలో డ్యూయల్ డిగ్రీలు, స్టూడెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల ద్వారా డిగ్రీలు పొందే అవకాశం లభిస్తుందన్నారు.
ఈ కార్యక్రమంలో డిఏఏడి ఇండియా డైరెక్టర్ డాక్టర్ కట్జ లాచ్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ కై సిక్స్, వర్సిటీ ఆఫీసర్ ఫర్ ఇంటర్నేషనల్ ఎఫైర్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ బ్రహ్మానందం మనవతి, జర్మన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెచ్‌సీయూను సందర్శించిన జర్మనీ ప్రతినిధుల బృందం



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : అంతర్జాతీయ విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, ఇండో - జర్మన్ అకాడమిక్ భాగస్వామ్యాలను పెంపొందించేందుకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కృషి చేస్తుందని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బీజే రావు అన్నారు. మంగళవారం జర్మనీ దేశానికి చెందిన వివిధ విశ్వవిద్యాలయాల ప్రతినిధుల బృందం హెచ్‌సీయూను సందర్శించింది. విచ్చేసిన 21 మంది సభ్యుల బృందాన్ని వైస్ ఛాన్సలర్ బిజే రావు సాదరంగా ఆహ్వానిస్తూ, వర్సిటీ విశిష్ఠతను వివరించారు. ఇండో %-% జర్మన్ అకాడమీ భాగస్వామ్యంతో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు, మెరుగైన పరిశోధనలు, అధ్యాపక, విద్యార్థుల ఎక్సేంజ్ ప్రోగ్రాంలో అందుబాటులోకి వస్తాయన్నారు. ఈ భాగస్వామ్యంతో జాయింట్ రీసెర్చ్ ప్రాజెక్ట్స్, ఇంటర్నేషనల్ కరికులంలో డ్యూయల్ డిగ్రీలు, స్టూడెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల ద్వారా డిగ్రీలు పొందే అవకాశం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఏఏడి ఇండియా డైరెక్టర్ డాక్టర్ కట్జ లాచ్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ కై సిక్స్, వర్సిటీ ఆఫీసర్ ఫర్ ఇంటర్నేషనల్ ఎఫైర్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ బ్రహ్మానందం మనవతి, జర్మన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మోస్ట్ పొల్యూటెడ్ సిటీగా ఢిల్లీ.. జాబితాలో దక్షిణాది నగరాలు..!



సత్యమేవ జయతే - న్యూఢిల్లీ న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీ నగరం మరోసారి మోస్ట్ పొల్యూటెడ్ సిటీగా నిలిచింది. 2024-25 శీతాకాలంలో (అక్టోబర్ నుంచి జనవరి 31 వరకు) ఢిల్లీలో సగటు పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 715 మైక్రోగ్రాములుగా రికార్డయ్యింది. ఇది ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే చాలా ఎక్కువగా. శుభవార్త ఏంటంటే.. ఢిల్లీలో గాలి నాణ్యత గతేడాదితో పోలిస్తే కాస్త మెరుగ్గా ఉన్నది. గతేడాది ఇదే సమయంలో 2023-24 శీతాకాలంలో పీఎం2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 189 మైక్రోగ్రాములుగా రికార్డయ్యింది. ఢిల్లీ తర్వాత పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా నగరం దేశంలో రెండో అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. 2024-25 శీతాకాలంలో పీఎం 2.5 సగటు స్థాయి క్యూబిక్ మీటర్‌కు 65 మైక్రోగ్రాములుగా నమోదైంది. ఢిల్లీతో పోలిస్తే భారీగా తక్కువ ఉన్నది. సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ముంబయి, బెంగళూరు, కోల్‌కతాలో కాలుష్యం గత సంవత్సరంతో పోలిస్తే తగ్గిందని.. చెన్నై, హైదరాబాద్‌లో అలాగే ఉన్నట్లు నివేదిక పేర్కొంది. హైదరాబాద్‌లో పీఎం 2.5 సగటున క్యూబిక్ మీటర్‌కు 52 మైక్రోగ్రాములు, ముంబయిలో 50, బెంగళూరులో 37, చెన్నైలో 36 మైక్రోగ్రాములు ఉన్నట్లుగా నివేదిక తెలిపింది.

అయితే, ఢిల్లీలో కాలుష్యం తగ్గినప్పటికీ పరిస్థితి తీవ్రంగానే ఉందని డేటా పేర్కొంది. కాలుష్యం ఇప్పటికీ ఆరోగ్య ప్రమాణాల కంటే చాలా ఎక్కువగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. పీఎం 2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 15 మైక్రోగ్రాములకు మించకూడదు. ఢిల్లీలో కాలుష్య స్థాయి పదకొండు రెట్లు ఎక్కువగా ఉన్నది. ఢిల్లీతో పాటు ఇతర మెట్రో నగరాల్లో కాలుష్యం తగ్గించడంపై దృష్టి సారించాలని నిపుణులు సూచిస్తున్నారు. మొదట వాహనాల కాలుష్యాన్ని నియంత్రించాలని.. ఎలక్ట్రికల్ వాహనాలను ప్రోత్సహించాలని.. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచిస్తున్నారు. పర్యావరణ అనుకూల పరిశ్రమలను స్థాపించేలా చూడాలని చెబుతున్నారు. కర్మాగాల నుంచి వచ్చే పొగపై కఠినమైన నియంత్రణ అవసరమని.. చెత్తను కాల్చడంపై నిషేధం విధించాలని చెబుతున్నారు. వాస్తవానికి పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లో పెద్ద ఎత్తున చెత్తను కాల్చివేస్తున్న విషయం తెలిసిందే. మొక్కలను నాటడం.. నగరాల్లో పచ్చదనం పెంపుపై దృష్టి సారించడం అవసరమని పర్యావరణవేత్తలు పేర్కొంటున్నారు.

### రేలంపాడు రైతుల గోడు

### సాగు నీటి పై స్పష్టత రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు వైఫల్యం

### పంటలు ఎండుతుంటే జోష్యం చూస్తున్నారా?

### ఎండిన పంటకు నష్టపరిహారం అందించాలి గాజుల కృష్ణ డిమాండ్





సత్యమేవ జయతే//జోగులాంబ గద్వాల ల్లా ర్యాలంపాడు రిజ ర్వాయర్ కింద ఉన్నటువంటి కేటి దొడ్డి మండలంలోని కొండాపురం,గువ్వలది, వెంకటాపురం, పీర్లబండ ,గంగనపల్లి ,గ్రామంలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని గాజుల కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా రాలేదు రుణమాఫీ కాలేదు గత వానాకాలం ఓట్లు బోనస్ పడలేదు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు కనీసం సాగునీరు సక్రమంగా ఇస్తారనుకుంటే వారబంది పద్ధతి పెట్టింద్రు ఇప్పుడు పంట ఎండిపోయే పరిస్థితి వచ్చింది అన్నారు రాలంపాడు 104 ప్యాకేజీ కెనాల్ వాటర్ చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు ఎండిన పంటలకు నష్టపరిహారం ఇయ్యండి మహాప్రభు అంటూ ప్రభుత్వాన్ని వేడుకున్నారు మా ప్రాంత రైతులు చాలామంది పంటలు వేసి తీవ్రంగా నష్టపోయారు ప్రభుత్వ అధికారులు స్పందించి మా రైతు లను ఆదుకోవాలని తెలిపారు రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగు పడినట్టు చరిత్రలో లేదని తెలుసుకోవలి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ఈ కాంగ్రెస్ ప్రభుత్వంనిది అన్నారుప్రభుత్వం తక్షణమే స్పందించి ఎండిన పంటకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# తేనెతో ఇంటి చిట్కాలు.. ఏయే వ్యాధులను నయం చేసేందుకు ఎలా ఉపయోగించాలంటే..?

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు తేనె మనకు ప్రకృతి సహజసిద్ధంగా అందించిన పదార్థాల్లో ఒకటి. తేనె ఎంత కాలం ఉన్నప్పటికీ పాడై పోదు. ఆయుర్వేదంలోనూ తేనెకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. అనేక ఔషధాల తయారీలో తేనెను ఉపయోగిస్తుంటారు. తేనె వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. తేనెను రోజూ తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే తేనె వల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు కలిగినప్పటికీ దీన్ని ఎలా తీసుకుంటే ఏ వ్యాధి నయం అవుతుంది.. అన్న విషయం చాలా మందికి తెలియదు. ఆ వివరాలనే ఇప్పుడు తెలుసుకుందాం. తేనెతో ఎలాంటి రోగాలను ఎలా నయం చేసుకోవచ్చో ఇప్పుడు చూద్దాం.

శక్తి, చర్మ కాంతికి..

తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. కాబట్టి తేనెను తీసుకుంటే రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. తేనెలో ఉండే సహజసిద్ధమైన చక్కెర మన శరీరానికి తక్షణమే శక్తిని అందిస్తుంది. నీరసంగా, అలసటగా ఉన్నవారు ఒక టీస్పూన్ తేనెను తీసుకుంటే వెంటనే ఉత్సాహం వస్తుంది. చురుగ్గా మారుతారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. గాయాలు, పుండ్లపై తేనెను రాస్తుంటే అవి త్వరగా మానుతాయి. తేనె చర్మాన్ని సంరక్షిస్తుంది. దీన్ని ఫేస్ ప్యాక్‌ల తయారీలో ఉపయోగిస్తారు. లేదా నేరుగా తేనెను ముఖానికి అప్లై చేయవచ్చు. దీంతో ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. మృదువుగా ఉంటుంది. చర్మం పొడిబారకుండా చూసుకోవచ్చు.

గొంతు సమస్యలు..

ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త తేనె, నిమ్మరసం కలిపి సేవస్తుంటే ఎలాంటి గొంతు సమస్య అయినా సరే తగ్గుతుంది. గొంతులో గరగర, నొప్పి, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. తేనెలో సహజసిద్ధమైన చక్కెరతోపాటు అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఇందులో క్యాల్షియం, మాంగనీస్, పొటాషియం,



ఫాస్ఫరస్, జింక్, విటమిన్లు ఎ, బి, సి, డి తేనె ద్వారా మనకు లభిస్తాయి. కాబట్టి తేనెను తీసుకుంటే పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. తేనెను రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే 100 రకాలకు పైగా వ్యాధులు రావని ఆయుర్వేదం చెబుతోంది. తేనె సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందని అంటున్నారు.

ఆర్థరైటిస్ నొప్పులు..

దాల్చిన చెక్క పొడిలో కాస్త తేనె కలిపి తీసుకుంటే ఆర్థరైటిస్ నొప్పులు తగ్గుతాయి. ఎముకలు బలంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. భోజనం చేసే ముందు దాల్చిన చెక్క పొడి, తేనె కలిపి తీసుకుంటే తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. తేనె, దాల్చిన చెక్క పొడిని సమాన భాగాల్లో తీసుకుని రోజుకు 2 సార్లు భోజనం చేసిన తరువాత తీసుకుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఒక కప్పు గోరు వెచ్చని నీటిలో కాస్త తేనె కలిపి ఆ నీటిని నోట్లో పోసుకుని పుక్కిలిస్తుంటే నోటి దుర్వాసన తగ్గుతుంది. రోజూ ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త తేనె కలిపి తాగుతుంటే స్థూలకాయం తగ్గుతుంది. శరీరంలోని కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. ఇలా తేనెతో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# మీ పిల్లలకు ఈ పోషకాలు ఉండే ఆహారాలను ఇస్తున్నారా..? లేదా..?

## మనం తినే ఆహారంలో అన్ని పోషకాలు ఉన్నాయా, లేదా..

మనం తినే ఆహారంలో అన్ని పోషకాలు ఉన్నాయా, లేదా.. అని చూసుకోవడం మాత్రమే కాదు, పిల్లలకు కూడా అన్ని పోషకాలు లభిస్తున్నాయా.. లేదా.. అనే విషయాన్ని కూడా పరిశీలించాలి. వారికి పెట్టే ఆహారంలో విటమిన్లు, మినరల్స్‌తోపాటు ప్రోటీన్లు, కొవ్వులు, పిండి పదార్థాలు, ఫైబర్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు వంటివన్నీ లభిస్తున్నాయా, లేదా అనేది చూసుకోవాలి. వారికి సమతుల ఆహారాన్ని అందించినప్పుడే వారు చదువుల్లో రాణిస్తారు. తెలివి తేటలు పెరుగుతాయి. అలాగే క్రీడల్లోనూ ప్రతిభ చూపిస్తారు. కనుక పిల్లల ఆహారం విషయంలో కచ్చితంగా జాగ్రత్తలను పాటించాలి. చిన్నారుల శరీరం పెరిగేందుకు ప్రోటీన్లు ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఇవి రోగ నిరోధక శక్తిని కూడా పెంచుతాయి. కనుక ప్రోటీన్లను అధికంగా ఇవ్వాలి.

%ప్రోటీన్లు..

గాయాలు తగిలినప్పుడు ప్రోటీన్లను ఎక్కువగా అందిస్తే త్వరగా కోలుకుంటారు. కోడిగుడ్లు, పప్పు దినుసులు, చికెన్, మటన్, బాదంపప్పు, చిక్కుడు జాతి గింజలు, మొలకెత్తిన విత్తనాలు వంటి వాటిల్లో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. అలాగే తక్షణ శక్తి కోసం పిండి పదార్థాలను కూడా అందించాలి. చిరు ధాన్యాలు, బియ్యం, గోధుమలు వంటివి ఈ కోవకు చెందుతాయి. మీ పిల్లలకు పిండి పదార్థాలు లభించాలంటే ఓట్స్ కూడా ఇవ్వవచ్చు. ఇక పిల్లలకు కొవ్వు పదార్థాలతోనూ ఎంతో మేలు జరుగుతుంది. శరీరంలోని ముఖ్య భాగాలైన మూత్రపిండాలు, గుండె లాంటి వాటికి కొవ్వులు అవసరం అవుతాయి. ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను తినాలి. వెన్న, నెయ్యి, పాలు, పల్లీలు, గింజలు, విత్తనాలు వంటి వాటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. వీటిని కూడా చిన్నారులకు రోజూ ఇవ్వాలి.

మినరల్స్..

పిల్లలకు కచ్చితంగా రోజుకు 1 కోడిగుడ్డును ఇవ్వాలి. ఇది వారికి ఆరోగ్యాన్ని అందిస్తుంది. రోజుకు ఒక కోడిగుడ్డును పిల్లలకు తినిపిస్తే వారికి పోషణ సమృద్ధిగా లభిస్తుంది. గుడ్డులో మన శరీరానికి కావల్సిన పోషకాలు దాదాపుగా అన్నీ ఉంటాయి. కనుక పిల్లల్లో పోషకాహార లోపం ఏర్పడుతుందన్న భయం ఉండదు. కోడిగుడ్డులో 11 రకాల ఆమ్లాలు ఉంటాయి. ఇవి పిల్లల



పెరుగుదలకు ఎంతో దోహదం చేస్తాయి. కనుక రోజుకు ఒక కోడిగుడ్డును వారికి తినిపించాలి. అలాగే పిల్లలకు మినరల్స్ కూడా అందేలా చూడాలి. మినరల్స్ వల్ల వారిలో ఎముకలు, దంతాలు సరిగ్గా, ఆరోగ్యంగా పెరుగుతాయి. శరీర నిర్మాణం సరిగ్గా ఉంటుంది. మినరల్స్ లోపం ఏర్పడితే వారిలో ఎముకలు బలహీనంగా మారే చాన్స్ ఉంటుంది. అలాగే రక్తం తగ్గుతుంది. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా ఉండదు. వారు ఎల్లప్పుడూ చురుగ్గా ఉండలేరు. బద్ధకంగా ఉంటారు. ఈ లక్షణాలన్నీ మినరల్స్ లోపాన్ని తెలియజేస్తాయి. అలాంటి పిల్లలకు మినరల్స్ ఉండే ఆహారాలను ఇస్తే ఫలితం ఉంటుంది.

అయోడిన్ కూడా..

మినరల్స్ ఎక్కువగా మాంసం, గుడ్లు, చేపలు, పాలు, కూరగాయలు, పండ్లు, తృణ ధాన్యాలు, ఖర్జూరా, నట్స్, విత్తనాల్లో ఉంటాయి. వీటిని పిల్లలకు రోజూ తినిపిస్తే మేలు జరుగుతుంది. అలాగే పిల్లలకు సరైన మోతాదులో అయోడిన్ లభించేలా చూడాలి. అయోడిన్ థైరాయిడ్ గ్రంథి పనితీరు సరిగ్గా ఉండేలా చూస్తుంది. అయోడిన్ లభించకపోతే పిల్లలకు భవిష్యత్తులో థైరాయిడ్ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అయోడిన్ ఎక్కువగా చేపలు, కోడిగుడ్లు, రొయ్యలు తదితర ఆహారాల్లో లభిస్తుంది. అలాగే మొలకెత్తిన విత్తనాలను కూడా పిల్లలకు రోజూ పెట్టాలి. దీంతో ప్రోటీన్లు, మినరల్స్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి వారి శరీర నిర్మాణానికి, రోగ నిరోధక వ్యవస్థ పటిష్టతకు దోహదం చేస్తాయి. ఇలా ఆయా ఆహారాలను పిల్లలకు తినిపిస్తుంటే వారు ఎంతో చురుగ్గా ఉంటారు, ఉత్సాహంగా చదువుతారు, క్రీడల్లోనూ యాక్టివ్‌గా పాల్గొంటారు. శరీరంలో శక్తి, సామర్థ్యాలు పెరుగుతాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. తెలివి తేటలు కూడా పెరుగుతాయి.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# రాగి పాత్రలో నీళ్లను నిల్వ చేస్తే అసలు ఏం జరుగుతుంది..? ఆ నీళ్లను ఎందుకు తాగాలి..?

రాగి పాత్రలో నీళ్లను నిల్వ చేస్తే అసలు ఏం జరుగుతుంది..? ఆ నీళ్లను ఎందుకు తాగాలి..?

%జశీజూజూవతీ ఎవంంవశ్రీ ఔష్‌వతీ% ఎ పూర్వం ఒకప్పుడు మన ఇళ్లలో కేవలం రాగి పాత్రల్లోని నీటినే తాగేవారు. కానీ ఇప్పుడు మనం ప్లాస్టిక్ బాటిల్స్‌ను నీటి కోసం ఉపయోగిస్తున్నాం. వీటి వల్ల రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. కానీ ఇలా ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్‌లో నిల్వ ఉంచిన నీటిని తాగడం ఆరోగ్యకరం కాదని ఆయుర్వేదం చెబుతోంది. రాగి పాత్రల్లో రాత్రంతా నిల్వ ఉంచిన నీళ్లను రోజూ ఉదయం కనీసం ఒక సారి అయినా సరే తాగాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే రాగి పాత్రలో నీళ్లను ఉంచితే అసలు ఏం జరుగుతుంది..? అంటే.. రాగి పాత్రలో ఒక రాత్రంతా లేదా సుమారుగా 12 గంటల పాటు నీళ్లను నిల్వ ఉంచితే ఆ నీటిలోకి రాగి అణువులు చేరుతాయి. ఇవి యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కలిగి ఉంటాయి. అలాగే ఆ నీటికి చెందిన ఆల్కలైన్ స్వభావం పెరుగుతుంది. అలాంటి నీళ్లను తాగితే మన శరీర పీహెచ్ విలువ సమ స్థాయిలో ఉంటుంది. దీంతో రోగాలు రాకుండా రక్షించుకోవచ్చు.

రాగి పాత్రలో నిల్వ ఉంచిన నీళ్లను తాగితే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. దీంతో రోగాలు రాకుండా చూసుకోవచ్చు. రాగి పాత్రలో నీళ్లను నిల్వ ఉంచడం వల్ల ఆ నీళ్లలోకి చేరే రాగి అణువులు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఈ నీరు జీర్ణక్రియను కూడా మెరుగు పరుస్తుంది. మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. రాగి పాత్రలో ఉంచిన నీళ్లను సేవించడం వల్ల శరీరానికి రాగి సమృద్ధిగా లభిస్తుంది. ఇది అనేక జీవక్రియలను సక్రమంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతుంది. రాగి



పాత్రలోని నీళ్లను తాగితే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. మృదువుగా మారి కాంతివంతంగా తయారవుతుంది. చర్మం తేమగా ఉంటుంది. చర్మం పొడిబారకుండా చూసుకోవచ్చు. ఎల్లప్పుడూ యవ్వనంగా కనిపిస్తారు.

రాగి పాత్రలో రాత్రంతా నిల్వ ఉంచిన నీళ్లను ఉదయం తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాగి నీళ్లను సేవించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. రాగి పాత్రలో ఉంచి నీళ్లు యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే బ్యాక్టీరియా, ఇతర క్రిములను నిర్మూలిస్తాయి. దీంతో రోగాలు రాకుండా సురక్షితంగా ఉంటాము.

రాగి పాత్రలోని నీటిని తాగడం శ్రేయస్కరమే అయినప్పటికీ రాగి పాత్రలను తరచూ శుభ్రం చేస్తుండాలి. లేదంటే పాత్రలో అడుగు భాగంలో నాచులా పేరుకుపోతుంది. అలాంటి నీళ్లను తాగితే వ్యాధులు వస్తాయి. కనుక రాగి పాత్రలో నీళ్లను నిల్వ ఉంచి తాగాలనుకునే వారు కచ్చితంగా ఈ సూచనను పాటించాలి. కొందరికి రాగి నీళ్లను సేవిస్తే అలర్జీలు వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి వారు ఈ నీళ్లను తాగకూడదు. అలాగే కొందరికి కాపర్ పడదు. అలాంటి వారు కూడా ఈ నీళ్లను సేవించకూడదు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## ఈ సీజన్‌లో లభించే సపోటా పండ్లను విడిచిపెట్టకుండా తినండి.. ఎందుకంటే..?



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు వేసవి కాలంలో మనకు లభించే అనేక రకాల పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. వేసవి సీజన్ మొదలైందంటే మనకు సపోటాలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. మామిడి పండ్ల కన్నా ముందే ఈ పండ్లు మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. సపోటా చెట్లు ఎక్కువగా ఉష్ణ మండల ప్రదేశాల్లో పెరుగుతాయి. సపోటా చెట్టు ఏడాదికి రెండు సార్లు పంటను ఇస్తుంది. కానీ సంవత్సరం మొత్తం ఈ చెట్టు పూత పూస్తూనే ఉంటుంది. సపోటా పండ్లు ఇతర పండ్ల కన్నా భిన్నమైనవని చెప్పవచ్చు. ఇతర పండ్లు చెట్టు మీద పండుతాయి. కానీ సపోటా పండ్లు మాత్రం చెట్టు మీద నుంచి కోసిన తరువాతే పండుతాయి. అందుకనే పచ్చిగా ఉన్న సపోటాలను తెంపి పండిస్తారు. అనంతరం వాటిని మార్కెట్‌లో విక్రయిస్తారు. ఈ పండ్లు ఎంతో తియ్యగా ఉంటాయి. అందుకని చాలా మంది ఈ పండ్లను తినేందుకు ఇష్టపడుతుంటారు.

మలబద్ధకం ఉండదు..

సపోటా పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. సపోటా పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది సుఖ విరేచన కారిగా పనిచేస్తుంది. కనుక మలబద్ధకం ఉన్నవారు సపోటా పండ్లను తింటుంటే ఆ సమస్య నుంచి బయట పడవచ్చు. సపోటా పండ్లను తింటే పెద్ద పేగుల్లో ఉండే మ్యూకస్ పోతుంది. దీంతో మలం సులభంగా కదులుతుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పండ్లను తినడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ఈ పండ్లలో పాలిఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లకు..

పపోటా పండ్లలో టానిన్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను కలిగి ఉంటాయి. కనుక బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ ఉన్నవారు ఈ పండ్లను తింటే త్వరగా ఇన్‌ఫెక్షన్ తగ్గుతుంది. అలాగే కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. సపోటా పండ్లను తినడం వల్ల విటమిన్ కె లభిస్తుంది. ఇది గాయాలు అయినప్పుడు రక్తం గడ్డ కట్టేందుకు ఉపయోగపడుతుంది. దీంతో తీవ్ర రక్తస్రావం జరగకుండా అడ్డుకోవచ్చు. అలాగే ఈ పండ్లను తింటే రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ కంట్రోల్ అవుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. విరేచనాలు అయిన వారు సపోటా పండ్లను తింటే త్వరగా ఆ సమస్య నుంచి కోలుకుంటారు.

క్యాన్సర్ రాకుండా..

కాళ్ల నొప్పులు, మంటలు ఉన్నవారు సపోటా పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. గ్యాస్, అన్నవాహిక నొప్పి, పేగుల్లో నొప్పి వంటి సమస్యలను కూడా తగ్గించే శక్తి సపోటా పండ్లకు ఉంది. పేగుల్లో ఉండే ఇబ్బందులు కూడా తొలగిపోతాయి. సపోటా పండ్లలో విటమిన్ సి ఉంటుంది. ఒక మీడియం సైజ్ సపోటా పండును తింటే మనకు రోజులో కావల్సిన విటమిన్ సిలో 24 శాతం వరకు లభిస్తుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. సపోటాలను తినడం వల్ల క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చని సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో వెల్లడైంది. బాగా పండిన సపోటాలలో పొటాషియం, రాగి, ఐరన్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తహీనతను తగ్గిస్తాయి. రక్తం తయారయ్యేలా చేస్తాయి. ఇలా సపోటా పండ్లను తరచూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

%ళి10:09౹ావీ, 3/18/2025ళి% ం91 91213 73951: ఎండ్

%ళి10:12 ౹ావీ, 3/18/2025ళి% ం91 91213 73951: తేనెతో ఇంటి చిట్కాలు.. ఏయే వ్యాధులను నయం చేసేందుకు ఎలా ఉపయోగించాలంటే..?

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు తేనె మనకు ప్రకృతి సహజసిద్ధంగా అందించిన పదార్థాల్లో ఒకటి. తేనె ఎంత కాలం ఉన్నప్పటికీ పాడై పోదు. ఆయుర్వేదంలోనూ తేనెకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. అనేక ఔషధాల తయారీలో తేనెను ఉపయోగిస్తుంటారు. తేనె వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. తేనెను రోజూ తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే తేనె వల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు కలిగినప్పటికీ దీన్ని ఎలా తీసుకుంటే ఏ వ్యాధి నయం అవుతుంది.. అన్న విషయం చాలా మందికి తెలియదు. ఆ వివరాలనే ఇప్పుడు తెలుసుకుందాం. తేనెతో ఎలాంటి రోగాలను ఎలా నయం చేసుకోవచ్చో ఇప్పుడు చూద్దాం.

శక్తి, చర్మ కాంతికి..

తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. కాబట్టి తేనెను తీసుకుంటే రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. తేనెలో ఉండే సహజసిద్ధమైన చక్కెర మన శరీరానికి తక్షణమే శక్తిని అందిస్తుంది. నీరసంగా, అలసటగా ఉన్నవారు ఒక టీస్పూన్ తేనెను తీసుకుంటే వెంటనే ఉత్సాహం వస్తుంది. చురుగ్గా మారుతారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. గాయాలు, పుండ్లపై తేనెను రాస్తుంటే అవి త్వరగా మానుతాయి. తేనె చర్మాన్ని సంరక్షిస్తుంది. దీన్ని ఫేస్ ప్యాక్‌ల తయారీలో ఉపయోగిస్తారు. లేదా నేరుగా తేనెను ముఖానికి అప్లై చేయవచ్చు. దీంతో ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. మృదువుగా ఉంటుంది. చర్మం పొడిబారకుండా చూసుకోవచ్చు.

గొంతు సమస్యలు..

ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త తేనె, నిమ్మరసం కలిపి సేవస్తుంటే ఎలాంటి గొంతు సమస్య అయినా సరే తగ్గుతుంది. గొంతులో గరగర, నొప్పి, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. తేనెలో సహజసిద్ధమైన చక్కెరతోపాటు అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఇందులో క్యాల్షియం, మాంగనీస్, పొటాషియం, ఫాస్ఫరస్, జింక్, విటమిన్లు ఎ, బి, సి, డి తేనె ద్వారా మనకు లభిస్తాయి. కాబట్టి తేనెను తీసుకుంటే పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. తేనెను రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే 100 రకాలకు పైగా వ్యాధులు రావని ఆయుర్వేదం చెబుతోంది. తేనె సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందని అంటున్నారు.

ఆర్థరైటిస్ నొప్పులు..

దాల్చిన చెక్క పొడిలో కాస్త తేనె కలిపి తీసుకుంటే ఆర్థరైటిస్ నొప్పులు తగ్గుతాయి. ఎముకలు బలంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. భోజనం చేసే ముందు దాల్చిన చెక్క పొడి, తేనె కలిపి తీసుకుంటే తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం లభిస్తుంది. తేనె, దాల్చిన చెక్క పొడిని సమాన భాగాల్లో తీసుకుని రోజుకు 2 సార్లు భోజనం చేసిన తరువాత తీసుకుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఒక కప్పు గోరు వెచ్చని నీటిలో కాస్త తేనె కలిపి ఆ నీటిని నోట్లో పోసుకుని పుక్కిలిస్తుంటే నోటి దుర్వాసన తగ్గుతుంది. రోజూ ఉదయం పరగడుపునే ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త తేనె కలిపి తాగుతుంటే స్థూలకాయం తగ్గుతుంది. శరీరంలోని కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. ఇలా తేనెతో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## పొట్టకు శాంతి

పెరుగు అచ్చమైన పాల ఉత్పత్తి. క్యాల్షియం, విటమిన్ బి %-% 2, విటమిన్ బి- 12, పొటాషియం, మెగ్నీషియం లాంటి ఎన్నో అత్యవసర పోషకాలు ఉంటాయి. సులువుగా అరిగిపోతుంది కూడా. కాబట్టి నిక్షేపంగా తినొచ్చు.

%సజీవ బ్యాక్టీరియా సమృద్ధంగా ఉండే పెరుగు గొప్ప ప్రొబయోటిక్ ఆహారం. ఇది మంచి బ్యాక్టీరియా కావడంతో పేగుల పనితీరు మెరుగుపడటానికి, జీర్ణవ్యవస్థ చల్లబడటానికి, గడబిడగా ఉన్న కడుపును శాంతపరచడానికి ఎంతగానో ఉపకరిస్తుంది. పెరుగులోని సజీవ బ్యాక్టీరియా వ్యాధికారక క్రిములతో సమర్థంగా పోరాడుతుంది.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

సత్యమేవ జయతే



# ఆడబిడ్డలనుఒక్క పుకారు.. చేతుల్లో ఆయుధాలతో రోడ్డెక్కారు.. నాగ్‌పూర్ హింస వెనుక కుట్ర ఉందా?



ఒక్క పుకారు.. చేతుల్లో ఆయుధాలతో రోడ్డెక్కారు.. నాగ్‌పూర్ హింస వెనుక కుట్ర ఉందా?
నాగ్‌పూర్ అల్లర్ల వెనుక భారీ కుట్ర ఉందన్నారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్. అరాచక శక్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. అయితే మహారాష్ట్రలో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలో ఉందని, అశాంతికి కారణమైన ఔరంగజేబ్ సమాధిని ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు మాజీ సీఎం ఉద్ధవ్ థాక్రే.%మహారాష్ట్రలో ఔరంగాజేబు సమాధి వివాదం చినికి చినికి గాలివానగా మారింది. నాగ్‌పూర్‌లో ఇది అల్లర్లకు దారితీసింది. సోమవారం రాత్రి చెలరేగిన అల్లర్లలో 33 మందికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. ఇందుకు సంబంధించి మ్యుమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కీలక ప్రకటన చేశారు. అల్లర్ల వెనుక భారీ కుట్ర ఉందన్నారు. అల్లర్లలో ప్రమేయమున్న 50 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.మహారాష్ట్రలోని నాగ్‌పూర్ అత్యంత ప్రశాంతమైన నగరంగా పేరుంది. 1993 నుండి ఇక్కడ మతపరమైన అల్లర్లు జరగలేదు. నేడు అది హింసాకాండలో మండుతోంది. నాగ్‌పూర్ పోలీసులు ఈ సంఘటనను బాగా ప్లాన్ చేసిన కుట్రగా అంగీకరించడానికి నిరాకరిస్తున్నప్పటికీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్వయంగా ఈ వాస్తవాన్ని అంగీకరించి, దానికి సంబంధించిన ఆధారాలను కూడా అందించారు. ఈ సంఘటనకు అల్లర్లు ఇప్పటికే సన్నాహాలు చేశాయని ఆయన అన్నారు.ఛావా సినిమా తరువాత ఔరంగాజేబు అకృత్యాలు ప్రజలకు తెలిశాయని, శంభాజీ వీరత్వంపై జనం ప్రశంసలు కురిపిస్తున్నారని ఫడ్నవీస్ అన్నారు. ఇది తట్టుకోలేక కొన్ని అరాచక శక్తులు హింసను రెచ్చగొట్టాయన్నారు. 11 పోలీసు స్టేషన్ల పరిధిలో కర్ఫ్యూ కొనసాగుతున్నట్టు వెల్లడించారు. అల్లర్లలో ముగ్గురు డీసీపీలకు కూడా గాయాలైనట్టు తెలిపారు. అల్లర్లలో గాయపడ్డ డీసీపీతో ఫోన్లో వీడియోకాల్ మాట్లాడారు ఫడ్నవీస్. కాగా, ప్రజలు సంయమనం పాటించాలని సీఎం ఫడ్నవీస్ పిలుపునిచ్చారు. శాంతిని నెలకొల్పాలన్న ఆయన, మహారాష్ట్ర అభివృద్ధికి మారుపేరు అని, ఎన్నో పెట్టుబడులు ఇక్కడికి వస్తున్నాయి. సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలని సీఎం అన్నారు.అయితే నాగ్‌పూర్ హింసపై విపక్షాలు మహాయుతి సర్కార్‌ను నిలదీశాయి. సీఎం ఫడ్నవీస్ మహారాష్ట్రను మణిపూర్‌లా మార్చేశారని శివసేన ఉద్ధవ్ వర్గం నేత ఆదిత్యా థాక్రే ఆరోపించారు. హెూంశాఖ కూడా ఫడ్నవీస్ దగ్గరే ఉందని, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఫడ్నవీస్ రాజీనామా చేయాలని ఉద్ధవ్ థాక్రే డిమాండ్ చేశారు. సీఎం సొంత నియోజకవర్గంలో హింస రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితికి అద్దం పడుతోందన్నారు సంజయ్ రౌత్. ఔరంగజేబు సమాధి చుట్టూ మహారాష్ట్రలో రాజకీయ, మతపరమైన వివాదాలు ఉద్రిక్తతలకు దారితీశాయి. నాగ్‌పూర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా హైటెన్షన్ వాతావరణం ఉంది.ఇదిలావుంటే, నాగ్‌పూర్ హింసను ప్రత్యక్షంగా చూసిన వారు మాట్లాడుతూ, అల్లర్లు పూర్తిగా సిద్ధమై వీధుల్లోకి ప్రవేశించి ఇళ్ళు, భవనాలు, దుకాణాలు, వాహనాలను రాళ్లతో రువ్వడం ద్వారా ధ్వంసం చేశాయని చెప్పారు. అది చాలా భయంకరమైన దృశ్యమని, ప్రజలు ఇప్పటికీ భయం నీడలోనే జీవిస్తున్నారని చెప్పారు. ఈ సంఘటన గురించి పెద్ద ప్రశ్న ఏమిటంటే 1993 తర్వాత ఇక్కడ అల్లర్లు జరగలేదు, మరి ఇంత పెద్ద గొడవ అకస్మాత్తుగా ఎలా జరిగింది? పరిస్థితి ఎలా తయారైందంటే, ఇప్పటికీ 11 చోట్ల కర్ఫ్యూ ఉంది. మహల్, హంసపురి ప్రాంతాలు ఉద్రిక్తంగా మారిపోయాయి.

పోలీసుల సమాచారం ప్రకారం, సోమవారం(మార్చి 17) సోషల్ మీడియాలో ఒక పుకారు వ్యాపించింది. దీని తరువాత, వందలాది మంది అల్లరిమూకలు కొద్దిసేపటిలోనే అక్కడికి చేరుకున్నారు. ఈ అల్లరిమూకలు రాళ్ళు, కర్రలు, రాడ్లు, కత్తులు, ఈటెలు, హాకీ కర్రలతో వచ్చారు. ఈ అల్లర్లలో కొందరు కాలినడకన వచ్చారు. మరికొందరు నంబర్ ప్లేట్లు లేని బైక్‌లు, స్కూటర్లపై వచ్చారు. పరిస్థితిని చూస్తుంటే ఉద్రిక్తంగా మారుతుండటంతో పోలీసులు కర్ఫ్యూ విధించారు. మంగళవారం సాయంత్రం వరకు కూడా దానిని సడలించలేకపోయారు. పుకార్లు వ్యాప్తి చేసేవారిని, అల్లర్లమూకలను గుర్తించడానికి పోలీసులు ఎలక్ట్రానిక్ నిఘాను ఉపయోగిస్తున్నారు.

## జనపనార గురించి మీకు తెలుసా..?

## దీని సాగుతో భారీ లాభాలు..!





%దీబంఱఅవం ×ంమ్ఖ%: జనపనార అనేది ఒక నేచురల్ ఫైబర్. దీనిని వివిధ పరిశ్రమలలో అనేక ఉపయోగాలకు వాడతారు. భారతదేశంలోని రైతులకు లాభదాయకమైన పంటగా ఉన్న దీనిని తూర్పు, ఈశాన్య రాష్ట్రాలలో ఎక్కువగా పండిస్తారు. జనపనార మొక్క వెచ్చని, తేమతో కూడిన వాతావరణంలో బాగా పెరుగుతుంది..
జీబ్వ జతీశీజూ%: సాధారణంగా చాలా వ్యాపారాల్లో లాభాలు 10-20శాతం ఉంటాయి. ఇంతకంటే ఎక్కువ లాభం పొందాలనుకునే వారికి అగ్రికల్చర్ బిజినెస్‌లు బెస్ట్ ఆప్షన్‌గా నిలుస్తున్నాయి. ముఖ్యంగా ఒక పంట పండిస్తే సులభంగా 60 శాతానికి పైగా ప్రాఫిట్ సంపాదించవచ్చు. మార్కెట్‌లో ఎక్కువ డిమాండ్ ఉండి. పర్యావరణానికి అనేక ప్రయోజనాలు అందిస్తున్న ఆ పంట పేరు జనపనార. దీని సాగుతో మంచి లాభాలు పొందవచ్చంటున్నారు నిపుణులు.
దేశంలో నేల, వాతావరణాన్ని బట్టి కొన్ని ప్రత్యేక పంటలను పండిస్తారు. ఈ పంటలలో జనపనార కూడా ఉంటుంది. తూర్పు భారతదేశంలోని రైతులు పెద్ద ఎత్తున జనపనారను పండిస్తారు. పశ్చిమ బెంగాల్, త్రిపుర, ఒడిశా, బీహార్, అస్సాం, ఉత్తరప్రదేశ్, మేఘాలయ ప్రధాన జనపనార ఉత్పత్తి రాష్ట్రాల జాబితాలో ఉన్నాయి. దేశంలోని దాదాపు 100 జిల్లాల్లో జనపనార పంటను ప్రధానంగా పండిస్తారు. కేంద్ర ప్రభుత్వం జనపనార ధరలను భారీగా పెంచింది. దీని వల్ల రైతుల ఆదాయం పెరుగుతుంది. ప్రపంచ జనపనార ఉత్పత్తిలో భారతదేశం 50 శాతం వాటా కలిగి ఉంది. జనపనార బంగ్లాదేశ్, చైనా, థాయిలాండ్‌లలో ఉత్పత్తి అవుతుంది.
జనపనార ఉపయోగాలు: జనపనార అనేది ఒక నేచురల్ ఫైబర్. దీనిని వివిధ పరిశ్రమలలో అనేక ఉపయోగాలకు వాడతారు. భారతదేశంలోని రైతులకు లాభదాయకమైన పంటగా ఉన్న దీనిని తూర్పు, ఈశాన్య రాష్ట్రాలలో ఎక్కువగా పండిస్తారు. జనపనార మొక్క వెచ్చని, తేమతో కూడిన వాతావరణంలో బాగా పెరుగుతుంది. సాధారణంగా మార్చి %-% ఏప్రిల్ మధ్య గోధుమ, ఆవాల పంట తర్వాత జనపనార విత్తనాలు విత్తుతారు. ఈ మొక్క పొడవాటి, సిల్కీ, మెరిసే ఫైబర్లను కలిగి ఉంటుంది. వీటిని ముతక దారాలు లేదా నూలులుగా మార్చవచ్చు. ఈ జనపనారా బుట్టలు, రగ్గులు, కర్టెన్లు, ప్యాకింగ్ బ్యాగ్‌లు వంటి ఉత్పత్తులను తయారు చేయడానికి ఈ దారాలు లేదా నూలులను ఉపయోగిస్తారు. జనపనార ముఖ్యంగా ధాన్యం బస్తాల తయారీకి అనుకూలంగా ఉంటుంది. ఎందుకంటే ఇది బలంగా, మన్నికగా ఉంటుంది.

## పీఎఫ్ అకౌంట్ ఉంటే చాలు.. ఇన్‌స్టంట్ లోన్‌కి ఇలా అప్లై చేయండి




జీతం పొందే ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) ఒక ముఖ్యమైన ఆర్థిక భద్రతా వలయం. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్వో) ద్వారా దీనిని నిర్వహిస్తారు. ఇది ఉద్యోగులకు సురక్షితమైన పదవీ విరమణ నిధిని కలిగి ఉండేలా చేస్తుంది. ఆర్థికపరమైన అవసరాల్లో తమ పీఎఫ్ బ్యాలెన్స్‌పై రుణం తీసుకోవచ్చా అని చాలా మంది ఉద్యోగులకు సందేహం ఉంటుంది. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారమిది.టెక్నికల్ గా చెప్పాలంటే బ్యాంకు రుణం లాగా పీఎఫ్ ఖాతాపై రుణ సౌకర్యం లేదు. ఉద్యోగులు వైద్య అత్యవసర పరిస్థితులు, ఇంటి కొనుగోలు, విద్య లేదా వివాహం వంటి నిర్దిష్ట కారణాల వల్ల ముందస్తు రూపంలో వారి పీఎఫ్ బ్యాలెన్స్‌లో కొంత భాగాన్ని ఉపసంహరించుకోవచ్చు. బ్యాంకు రుణాల మాదిరిగా కాకుండా, ఈ అడ్వాన్సులకు తిరిగి చెల్లింపు అవసరం లేదు, కానీ ఈపీఎఫ్వో నిర్దేశించిన కొన్ని షరతుల వీటికి వర్తిస్తాయి. అవేంటో తెలుసుకుందాం..

వైద్య చికిత్స..

స్వయంగా, జీవిత భాగస్వామికి, పిల్లలకు లేదా తల్లిదండ్రుల వైద్య ఖర్చుల కోసం దీనిని ఉపయోగించుకోవచ్చు. ఇందుకు కనీస సేవా కాలం అవసరం లేదు. నెలవారీ మూల వేతనం ప్లస్ డీఏ లేదా మొత్తం ఉద్యోగి సహకారం (ఏది తక్కువైతే అది) ఆరు రెట్లు వరకు ఉపసంహరించుకోవచ్చు.

ఇంటి కొనుగోలు లేదా నిర్మాణం:ఇంటి కోసం రుణం తీసుకోవాలనుకుంటే కనీసం ఐదు సంవత్సరాల సర్వీస్ తప్పనిసరిగా ఉండాలి. పీఎఫ్ బ్యాలెన్స్‌లో 90 శాతం వరకు ఉపసంహరించుకోవచ్చు.

వివాహ ఖర్చులు:

తోబుట్టువులకు లేదా పిల్లల కోసం ఇది అనుమతించబడింది. కనీసం 7 సంవత్సరాల సర్వీస్ అవసరం. ఉద్యోగి తన పీఎఫ్ బ్యాలెన్స్‌లో 50% వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు.

ఉన్నత విద్య:

ఖాతాదారుడు లేదా పిల్లల విద్య కోసం అనుమతించబడింది. కనీసం 7 సంవత్సరాల సర్వీస్ అవసరం. ఉద్యోగి సహకారంలో 50% వరకు ఉపసంహరించుకోవచ్చు.

నిరుద్యోగులు కోసం:

ఒక నెలకు పైగా ఉద్యోగం లేకపోతే, 75% పీఎఫ్ బ్యాలెన్స్‌ను ఉపసంహరించుకోవచ్చు. రెండు నెలల నిరుద్యోగం తర్వాత మిగిలిన 25% ఉపసంహరించుకోవచ్చు.

ప్రకృతి వైపరీత్యాలు లేదా విపత్తులు:

వరదలు, భూకంపాలు లేదా ఇలాంటి అత్యవసర పరిస్థితుల్లో అనుమతించబడుతుంది. ఉద్యోగి మూడు నెలల జీతం లేదా పీఎఫ్ బ్యాలెన్స్‌లో 75శాతం, ఏది తక్కువైతే దానికి పరిమితం.

పదవీ విరమణకు ముందు ఉపసంహరణ:

54 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ఉద్యోగులు తమ పీఎఫ్ బ్యాలెన్స్‌లో 90% వరకు ఉపసంహరించుకోవచ్చు.

పీఎఫ్ రుణాల వల్ల లాభాలు..

బ్యాంకు రుణాల మాదిరిగా కాకుండా తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. అత్యవసర పరిస్థితుల్లో నిధులకు త్వరిత ప్రాప్యత. క్రెడిట్ తనిఖీలు లేదా లోన్ ఆమోద ప్రక్రియలు లేవు. వడ్డీ లేదా అదనపు ఛార్జీలు లేవు.

నష్టాలు..

పదవీ విరమణ పొదుపులను తగ్గిస్తుంది. తరచుగా ఉపసంహరణలు దీర్ఘకాలిక ఆర్థిక భద్రతను ప్రభావితం చేస్తాయి. కొన్ని ముందస్తు ఉపసంహరణలకు కఠినమైన అర్హత పరిస్థితులు ఉంటాయి. ఐదు సంవత్సరాల ముందు ఉపసంహరించుకుంటే, పన్ను చిక్కులు వర్తిస్తాయి.

ఈపీఎఫ్వో పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో పీఎఫ్ అడ్వాన్స్ కోసం దరఖాస్తు విధానం..

ముందుగా ఈపీఎఫ్వో పోర్టల్‌కి లాగిన్ అవ్వండి %-% యూనిఫైడ్ మెంబర్ పోర్టల్‌ని ఓపెన్ చేయండి.. యూఏఎన్, పాస్‌వర్డ్ లేదా క్యాప్చా ఉపయోగించి లాగిన్ అవ్వండి. ఆన్‌లైన్ సేవలు ∩ క్లెయిమ్ (ఫారం-31, 19, 10%జ%) కు నావిగేట్ చేయండి. వివరాలను నమోదు చేయండి పేరు, పుట్టిన తేదీ, బ్యాంక్ ఖాతా వివరాలు వంటి వివరాలను ధృవీకరించండి. డ్రాప్‌డౌన్ మెను నుండి ఉపసంహరణకు గల కారణాన్ని ఎంచుకోండి. అవసరమైన మొత్తాన్ని (అనుమతించబడిన పరిమితిలోపు%ఠా% నమోదు చేయండి. క్లెయిమ్‌ను సమర్పించండి. అవసరమైన పత్రాలను (ఏదైనా ఉంటే) అప్‌లోడ్ చేసి, అభ్యర్థనను సమర్పించండి. ఆధార్ ఆధారిత ఓటీపీ ద్వారా ప్రామాణీకరించండి. క్లెయిమ్ ప్రాసెసింగ్ మరియు చెల్లింపు. ఈపీఎఫ్వో క్లెయిమ్‌ను రివ్యూ చేస్తుంది. మీ రిక్వెస్ట్ ఓకే అయితే 7-10 పని దినాలలోపు రిజిస్టర్డ్ బ్యాంక్ ఖాతాకు డబ్బును బదిలీ చేస్తారు.

# పుష్పగిరిపై వింత




జరిగిన కథ : మాళవరాజ్యం శత్రువుల వశమైంది. రాజైన ధర్మపాలుని ఇద్దరు కుమారుల్లో పెద్దవాడు అదృష్టదీపుడు. గొల్లవారి వద్ద పెరిగినా, తన తెలివితేటలతో భారతావనిలోనే గొప్ప చక్రవర్తిగా పేరు గడించాడు. తన సోదరుణ్ని, తల్లిదండ్రులను కలుసుకునే క్రమంలో.. విదర్భ యువరాణిని గాంధర్వ వివాహం చేసుకున్నాడు. ఆ తరువాత పుష్పగిరిలో ఒక బ్రాహ్మణుని కలిశాడు. "అయ్యా! మాది కౌశాంబి. నేను మాళవ ప్రభువైన ధర్మపాలుని పురోహితుణ్ని. నేటికి సరిగ్గా పద్దెనిమిదేళ్ల కింద మా రాజ్యం శత్రువుల పరమైంది. మా రాజుగారు అప్పటినుంచి బందీగానే ఉన్నారు. మేమంతా పరదేశీయుల పాలనలో నానా అగచాట్లు పడుతున్నాం. మీరు అచ్చంగా మా రాజుగారి పోలికలోనే ఉన్నారు. మీరెవరో తెలుసుకోవచ్చా?" అని ప్రశ్నించాడు బ్రాహ్మణుడు. అదృష్టదీపుడికి తానెవరో చక్కగా బోధపడింది. కానీ, ఆ విషయాన్ని బ్రాహ్మణుడితో పంచుకోలేదు. మాళవదేశం గురించి, ధర్మపాలునికి జరిగిన అన్యాయం గురించి మరికొన్ని ప్రశ్నలడిగి తెలుసుకున్నాడు.

**ఆ తరువాత బలభద్రుణ్ని దూరంగా తీసుకుపోయి..**

"మిత్రమా! అంగడివీధిలో నావంటి వాణ్ని చూశానని చెప్పావు. ఆరోజు సన్యాసి చెప్పిన జోస్యం ప్రకారం నాకు తమ్ముడు, తల్లిదండ్రులు ఉన్నారట. ఇప్పుడీ బ్రాహ్మణుడేమో మాళవ రాజ్యాధిపతి నా తండ్రి కావచ్చని చెబుతున్నాడు. ఈ మూడూ కలిపి చూస్తే.. అవన్నీ నిజాలేనని అనిపిస్తున్నది. పద.. నువ్వు ఇందాక చూసిన కుర్రవాడెవరో కనుక్కుందాం" అంటూ ముందుకు నడిచాడు. అంతకుముందు బండిమీద బందీగా రాజభటులు తీసుకువెళ్లిన కుర్రవాని పేరు హరిదత్తుడని తెలిసింది. పుష్పగిరి ప్రభువైన రాజవాహనుడి కుమార్తె ప్రియంవద అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేక పోయినందువల్ల అతనికి ఉరిశిక్ష పడింది.

"ఎలాగైనా అతణ్ని రక్షించాలి. నేనిప్పుడే పోయి రాకుమారి ప్రశ్నలకు సమాధానం చెబుతానని మాటిచ్చి, అతణ్ని విడిపిస్తాను".. అన్నాడు అదృష్టదీపుడు.

"మిత్రమా! తొందరపడకు. ఆ రాకుమారి అడిగే ప్రశ్నలేమిటో తెలియకుండా ముందుగానే సవాలు స్వీకరించడం ప్రమాదం" చెప్పాడు బలభద్రుడు.

"నాకేమీ పరవాలేదు. ఎలాగైనా అతను బతికితే చాలు. మిత్రగుప్తుడనేవాడు రాకుమారి ప్రశ్నలకు సమాధానం చెబుతాడని, రాజుగారితో మాట్లాడేంత వరకూ ఉరిశిక్షను ఆపమని భటులతో చెప్పు. సమయం లేదు. పదపద" అంటూ.. మిత్రుణ్ని వధ్యశాలకు పంపాడు అదృష్టదీపుడు. తాను నేరుగా రాజాస్థానానికి వెళ్లాడు. రాజవాహనునికి నమస్కరించి..

"అయ్యా! మాది కాశీపురం. నా పేరు మిత్రగుప్తుడు. నేను మీ కూతురు వేసిన ప్రశ్నలకు నెల రోజుల లోపుగా సమాధానాలు ఇస్తాను. కానీ, నాకోసం కాదు.. మీరు ఉరిశిక్ష వేసిన హరిదత్తుని కోసం ఆ సమాధానాలు చెప్పబోతున్నాను. దయచేసి శిక్ష రద్దు చేయండి. నేను జవాబులు ఇవ్వ లేకపోతే అతని బదులుగా నన్నే ఉరి తీయించవచ్చు" అన్నాడు అదృష్టదీపుడు.

అంతా విన్న రాజవాహనుడు విచారం వ్యక్తం చేశాడు.

"ఇప్పటికే హరిదత్తుని విషయంలోనే ప్రజలు నన్ను నానారకాలుగా నిందిస్తున్నారు. అయినా మా అమ్మాయి చేపట్టిన వ్రతం ప్రకారం సమాధానం చెబుతానని ముందుకువచ్చి, చెప్పలేకపోతే ఉరి తీయకతప్పదు. ఏది ఏమైనా నీకోసం అతని శిక్షను ఆపగలను. కానీ, విడుదల చేయలేను. నువ్వు సమాధానం చెప్పలేకపోతే నిన్ను, అతణ్ని కూడా శిక్షించాల్సి వస్తుంది" అని హెచ్చరించాడు.

దానికి అదృష్టదీపుడు అంగీకరించాడు. హరిదత్తునికి శిక్ష నిలిపేయాల్సిందిగా మహారాజు ఆజ్ఞాపత్రిక రాసిచ్చాడు. ఆ తరువాత.. "మహారాజా! మీ కుమార్తె అడగాలనుకున్న ప్రశ్నలేంటో తెలుసుకోవచ్చా?" అని అడిగాడు అదృష్టదీపుడు. అప్పుడు రాజవాహనుడు ఆ ప్రశ్నల పత్రికను తెప్పించాడు. అందులో కొన్ని ప్రశ్నలు పద్యరూపంలో ఉన్నాయి. ఆ పద్యాల సారాంశమేమిటంటే.. 'భువనేశ్వరీ దేవికి ఎన్ని ముఖాలున్నాయి? ఆయా ముఖాలు ఏయే రంగుల్లో ఉంటాయి? ఆమె ఆలయం ఎక్కడుంది? ఆ ఆలయంలో కనిపించే లిపి ఏమిటి?.. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినవారిని రాకుమార్తె ప్రాణాధీశునిగా వరించాలి. చెప్పలేని వారికి మరణశిక్ష విధించాలి. ఇది భువనేశ్వరీ మాత ఆజ్ఞ'.. ఆ పత్రికను ఒకటికి రెండుసార్లు చదివి, తిరిగి మహారాజుకు ఇచ్చేశాడు అదృష్టదీపుడు. రాజాస్థానంనుంచి బయటపడి మిత్రుడు బలభద్రుణ్ని కలుసుకున్నాడు. అతనికి ఆ ప్రశ్నలు వివరించి చెప్పాడు.

"ఏమిటీ తలాతోకా లేని ప్రశ్నలు? ఆమె ఎక్కడో చూసిన భువనేశ్వరి ఆలయం మనకెలా తెలుస్తుంది? అందుకే తొందరవద్దని నేను ముందుగానే హెచ్చరించాను. నువ్వే వినలేదు. ఈ ప్రశ్నలకు ఎవడూ సమాధానం చెప్పలేడు. ఇప్పటికే ఎంతోమంది చెప్పలేక మరణించారని చెప్పుకొంటున్నారు. మిత్రమా! నువ్వు ఏమైపోతావోనని నాకు బెంగగా ఉంది" అన్నాడు బలభద్రుడు.

"మరేమీ పరవాలేదు. నాకింకా నెలరోజుల ఆయుర్దాయం ఉంది. అప్పటిలోగా మనం ఎలాగైనా ఆ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలి. అందుకోసం ప్రియంవదను రహస్యంగా అనుసరించాలి. నువ్వొక పనిచెయ్యి. ప్రియంవద పరిచారికలలో ఎవరితోనైనా ఎలాగో ఒకలా స్నేహం చేసుకో. ఆమె ద్వారా ప్రియంవద తరచుగా ఎక్కడెక్కడికి వెళ్తుందో, ఆమె అభిరుచులు ఎలాంటివో తెలుసుకో. వాటిని బట్టి మనకేమైనా ఆధారాలు దొరకవచ్చు" అని చెప్పాడు అదృష్టదీపుడు. అతను చెప్పినట్లుగానే ప్రియంవద చెలికత్తె అయిన కలహంసికతో పరిచయం పెంచుకున్నాడు బలభద్రుడు. ఆమె ద్వారా.. ప్రియంవద ప్రతి శుక్రవారం కేళీశైలానికి వెళ్తుందని తెలుసుకున్నాడు. ఎవరి కంటా పడకుండా ఆమెను అనుసరించి, అదృష్టదీపుడు కూడా పుష్పగిరి పట్టణానికి ఉత్తరదిక్కున ఉన్న కేళీశైలానికి వెళ్లాడు. ప్రియంవదతోపాటు అక్కడ పదిమంది పరిచారికలు ఉన్నారు. వారందరూ ఆ కొండకింది వరకూ ఆమెతో కలిసే వచ్చారు. కానీ, ఆ శిఖరంపైకి మాత్రం ప్రియంవద ఒంటరిగా వెళ్లింది. ఆమె పైకి వెళ్లడం చూసి, అదృష్టదీపుడు వేరే దిక్కునుంచి కొండ కొమ్ముపైకి వెళ్లి చూశాడు. అక్కడ ప్రియంవద కనిపించలేదు. ఎలా మాయమైందో అర్థంకాక అదృష్టదీపుడు తబ్బిబ్బు పడ్డాడు. తిరిగి కొండపాదం వద్ద ఉన్న పరిచారికల దగ్గరికి వచ్చాడు. అప్పటికి ప్రియంవద కొండపైనుంచి దిగివచ్చింది. ఆమె చేతిలో దేవీపూజ చేసిన పళ్లెం ఉంది. పరిచారికలు ఆ పళ్లేన్ని అందుకున్నారు. ఆ తరువాత

**వాళ్లందరూ పల్లకి ఎక్కి అక్కడినుంచి వెళ్లిపోయారు.**

అదృష్టదీపుడు మాత్రం అక్కడే ఉండిపోయాడు.

'కొండపైనే భువనేశ్వరీదేవి ఆలయం ఉండి ఉండాలి. ఎక్కడుందో కనిపెట్టాలి!' అనుకుంటూ అదృష్టదీపుడు మళ్లీ కొండపైకి వెళ్లాడు. సుమారుగా 6 కిలోమీటర్ల చుట్టుకొలతతో, సమచతురస్రంగా, ఎక్కడానికి అనువుగా ఉన్నది ఆ కొండ. అక్కడంతా తుప్పలే కానీ, దట్టమైన అడవి లేదు. ఎంతగా వెతికినా ఏమీ కనిపించలేదు.

చివరికి విరక్తి కలిగి కొండదిగి పట్టణంలోకి వెళ్లిపోయాడు. బలభద్రునితో అనేకరకాల ప్రశ్నలు అడిగించి, కలహంసిక నుంచి సమాధానాలు రాబట్టాడు. ఆమె మాటల్ని బట్టి.. ఆ కొండపైనే కీలకమైంది ఉన్నదని అదృష్టదీపునికి అర్థమైంది. కానీ, ఎంత వెతికినా ప్రయోజనం లేకుండా ఉంది. పట్టుదలగా ప్రతిరోజూ వెళ్తూ.. అణువణువూ, ప్రతి పొదా గాలించసాగాడు. ఆ వెతుకులాటలోనే వారంరోజులు గడిచిపోయాయి. మళ్లీ శుక్రవారంనాడు ప్రియంవద కొండకు రానేవచ్చింది. అదృష్టదీపుడు ఆమెకు తెలియకుండా మరోసారి నీడలా అనుసరించాడు.

చేతిలో పూజాద్రవ్యాలున్న పళ్లెంతో కొండ ఎక్కుతున్న ప్రియంవద.. ఉన్నట్లుండి ఒకచోట గాలిలో గాలిలా కలిసిపోయింది. తాను చూస్తున్నది కలనో.. వైష్ణవమాయనో.. అదృష్టదీపునికి అర్థం కాలేదు. ప్రియంవద మాయమైనచోట గాలిలో చేతులతో కలయదిప్పి చూశాడు. అక్కడ మనుషుల తాలూకు స్పర్శ ఏమీ లేదు. కొండమీద అవే పాత తుప్పలు తప్ప, వెలుగునీడల్లో మార్పులు లేవు. జరిగిన దానికి విస్తుపోతూ చాలాసేపు ఒక పొదనీడలో కూర్చున్నాడు. చూస్తుండగానే ప్రియంవద ఎలా వెళ్లిందో.. అలాగే తిరిగి వచ్చింది. భూమ్యాకాశాల మధ్య ఏ ఆలంబన లేకుండా దేవతాస్త్రీ మాదిరిగా స్వేచ్ఛగా కొండ దిగివెళ్లడం ప్రారంభించింది. 'ఈ రహస్యం ఏమిటో ఛేదించిగానీ ఊళ్లోకి వెళ్లకూడదు' అని గట్టిగా తీర్మానించుకున్నాడు అదృష్టదీపుడు. చీకటిపడినా కొండ దిగకుండా గాలింపు కొనసాగించాడు. ఫలితం ఏమీ కనిపించలేదు. పొద్దుపోయిన తరువాత ఒకచోట ఉత్తరీయం పరుచుకుని, నిద్రకు ఉపక్రమించాడు.

వెల్లకిలా పడుకుని, కండ్లు తెరిచి చూసేసరికి అల్లంత దూరాన జిగేల్మంటూ వెలుగులు విరజిమ్ముతున్న ఒక దివ్యదేవాలయం దర్శనమిచ్చింది. 'ఏమిటీ వింత?' అనుకుని, ఆశ్చర్యంతోలేచి కూర్చునేసరికి వెలుగులు లేవు.. ఆలయమూ లేదు.

'వట్టి భ్రాంతి కాబోలు!' అనుకుని మేను వాల్చేసరికి.. మళ్లీ ఆ దేవాలయం దర్శనమిచ్చింది. అలా మరో రెండుసార్లు అదేరకంగా పరీక్షించిన తరువాత.. కీలకం అంతా తన ఉత్తరీయం కిందనున్న గడ్డిమొక్కల్లో ఉన్నదని అర్థం చేసుకున్నాడు. ఉత్తరీయాన్ని జరుపుతూ దానికింద ఉన్న ఒక్కో మొక్కనూ తడిమి చూడటం మొదలుపెట్టాడు. కేవలం ఒక మొక్కను పట్టుకున్నప్పుడు మాత్రమే ఆ ఆలయం దర్శనమిస్తున్నదని గ్రహించాడు. తన మొలలో ఉన్న బాకును తీసి, ఆ మొక్కను మొదలంటా కోసి చేతిలో పట్టుకున్నాడు. ఆ సమయంలో అతని కుడికన్ను, కుడిభుజం, కుడితొడ అదరసాగాయి. ఆ శుభసూచకాలను కనిపెట్టి, సంతోషంతో తనముందు కనిపిస్తున్న ఆలయంలోకి ప్రవేశించాడు. రత్నకాంతులతో ధగధగలాడుతున్న ఆలయ ద్వారానికి రెండువైపులా ద్వారపాలకుల విగ్రహాలున్నాయి. అతను ఆ విగ్రహాలను చూసి, నిజమైన స్త్రీలేమోనని భ్రమపడ్డాడు. కాదని తెలుసుకుని, చుట్టూ పరికిస్తూ లోపల అడుగుపెట్టాడు. మణిస్తంభాలతో ప్రకాశిస్తున్న ఆ మందిరాన్ని చూడగానే దిగ్భ్రమ కలిగింది. అందులో అనేక గదులు ఉన్నాయి. అవన్నీ రత్నాలు పొదిగిన తలుపులతో మూసి ఉన్నాయి. వాటిలోని వింతలు కనిపెట్టాలని సాహసంతో ఒక తలుపు తెరిచి చూశాడు. ఒక్కసారిగా కండ్లు మిరుమిట్లు గొలిపాయి. పెద్ద ఉసిరికాయలంత వజ్రాలు గుట్టలు పోసి ఉన్నాయి. దోసెడు వజ్రాలు తీసి ఉత్తరీయంలో మూటగట్టుకున్నాడు. మరోగది తలుపు తీసేసరికి వైడూర్యాలు కనిపించాయి. ఇక వరుసగా ప్రతిగదిలో రత్నాలు, బంగారు నాణేలు.. ఇలా వరుసగా నవనిధులూ అతనికి దొరికాయి. ఆ విశేషాలన్నీ చూసుకుంటూ మందిరంలో తిరుగుతుండగా.. ఒక మూలన మెట్లు కనిపించాయి. వాటిని అనుసరించి పైకి వెళ్లాడు. మామూలు కండ్లు చూడలేనంత గొప్ప వెలుగు తప్ప అక్కడేమీ లేదు. కొంతసేపు కండ్లు మూసుకుని, నిదానంగా తెరిచేసరికి.. వెలుగంతా పోయి, తేటతెల్లంగా కనిపించసాగింది. అక్కడి గోడలలో రత్నాలు పొదిగి ఉన్నాయి. నేలపై రత్నకంబళి పరిచి ఉంది. దూరంగా ఒక బంగారు శక్తి విగ్రహం కనిపించింది. రెండుచేతులు, మూడుతలలు గల ఆ శక్తి విగ్రహం భయం గొలిపేలా ఉంది.

పెరుగుతున్న గుండెవేగాన్ని ఎలాగో అణుచుకుంటూ ఆ విగ్రహాన్ని పరీక్షించి చూడగా, దాని వెనుక మళ్లీ మెట్ల మార్గం కనిపించింది. ఆ మెట్లెక్కి పైకి వెళ్లగా దేవీ సన్నిధానం గోచరించింది. ఐదు వర్ణాలు కలిగిన ఐదు ముఖాలతోనూ, పది చేతులతోనూ.. అఖిల భువనాలనూ కాచి రక్షించగల తేజస్సుతోనూ ఒప్పుతున్న ఆ మహాదేవీ పీఠంపైన.. 'భువనేశ్వరీ మాత' అని రాసి ఉంది. ఆమె వెనుకగోడ మీద.. 'ఎవరికీ చేజిక్కని ఔషధ తీగను చేతపట్టుకుని ఎవడు ఈ ఆలయ ప్రవేశం చేస్తాడో.. అతనే ఇక్కడున్న నిధులన్నిటికీ అధికారి అవుతాడు. నా ప్రియభక్తురాలైన ప్రియంవదకు భర్త అవుతాడు' అని అర్థం వచ్చే పద్యం రాసి ఉంది.

**దానిని చూసి..**

'అయ్యయ్యో! నేను ఈ కష్టాలన్నీ పడింది హరిదత్తుని కోసమే కానీ, నాకోసం కాదు కదా! అతను వలచిన ప్రియంవదను నేనెలా చేపట్టగలను?! సరే! ముందు అతని ప్రాణాలు రక్షించగలిగితే.. ఆ పై సంగతి తరువాత ఆలోచించుకోవచ్చు' అనుకున్నాడు అదృష్టదీపుడు.

ముందుగా భువనేశ్వరీదేవిని అర్చించాలనే సంకల్పంతో తాను తెచ్చిన ఔషధ తీగను పరాకుగా కిందపెట్టి, ఆమె ఎదుట సాష్టాంగ నమస్కారం చేశాడు. కొంతసేపు భక్తిపూర్వకంగా ధ్యానం చేసి, కండ్లు తెరిచి చూసేసరికి అక్కడ దేవీ ఆలయం లేదు. పచ్చికలు, తుప్పలు, శిలలు తప్ప.. మరేమీ లేవు.

# విక్రమార్కుని మనుమడు

**మణిసిద్ధుడు అనే యతి కాశీయాత్ర చేయాలనుకున్నాడు. యాత్రలకు ఒంటరిగా వెళ్లకూడదనే నియమాన్ని అనుసరించి, తోడుగా రమ్మని గోపాలుణ్ని కోరాడు. అయితే తనకు కథలంటే ఇష్టమని, దారిమధ్యలో కనిపించిన విశేషాలన్నీ చెబితే తప్ప.. తాను రానని మెలిక పెట్టాడు గోపాలుడు. మణిసిద్ధుని వద్ద ఒక మణి ఉంది. ఆ మణిసాయంతో వాళ్లిద్దరూ చెప్పుకొన్న కథలే కాశీమజిలీలు. వీటిని 1930వ దశకంలో మధిర సుబ్బన్నదీక్షిత కవి రచించారు. ఉజ్జయినీ నగరం వెలాతెలా పోతున్నది. విక్రమార్క చక్రవర్తి రెండువేల సంవత్సరాలు ప్రజారంజకంగా పాలించి, ఇంద్రుని అర్ధ సింహాసనాన్ని అధిష్ఠించడానికి వెళ్లిపోయాడు. అతని కొడుకైన కీర్తికేతునికి పట్టాభిషేకం జరిగింది. కీర్తికేతుడు రాజ్యానికి వస్తూనే మంత్రులను పిలిచి..**



"కోశాగారంలో నిల్వలెంత ఉన్నాయి?" అని ఆరాతీశాడు.

"మహా అయితే ఓ పదిరోజుల ఖర్చులకు సరిపోతాయి మహారాజా!" అన్నారు వారు.

"ఇంత విశాలమైన రాజ్యంలో ఓ ఏడాదికి కూడా ఆదాయ నిల్వలు లేవా!? ఇదెక్కడి విడ్డూరం?!" అని విస్తుపోయాడు కీర్తికేతుడు.

"మహారాజా! తమ తండ్రిగారు జగద్విఖ్యాతులైన చక్రవర్తి అనే మాట నిజమే. రాజ్యం మాత్రం చాలా చిన్నదే! ఇదిగో ఈ పటం చూడండి. మనదేశం ఇంత మాత్రమే! విక్రమార్కుల వారెప్పుడూ దండయాత్రలు చేసి, ఇతర రాజ్యాలను ఆక్రమించలేదు. ఒకవేళ యుద్ధాలు సంభవించినా.. గెలిచిన రాజ్యాలను ఆయా రాజ్యాల వారసులకే తిరిగి ఇచ్చేసేవారు" అని వివరించారు మంత్రులు.

"పోనీలెండి ఈ కాస్తయినా మిగిల్చారు. ఇందులో వ్యవసాయ భూములపై పన్ను రాబడి ఉండాలి కదా!. ఇతర పన్నులు కూడా వేస్తారు కదా! అవన్నీ ఏమైపోయినట్లు?!" అడిగాడు కీర్తికేతుడు దేశపటాన్ని చూపిస్తూ.

**అందుకు మంత్రులు..**

"మహారాజా! దేవబ్రాహ్మణ మాన్యాలపై పన్నులు లేవు. అవి రెండూ తీసేయగా పన్నులు వసూలయ్యే భూమి అతి స్వల్పం. ఆ ఆదాయం కూడా దానధర్మాలకు, సత్రాల నిర్వహణకు బొటాబొటిగా సరిపోతుంది. ఇక పై ఖర్చులన్నీ మన దివాణం నుంచి వెళ్లాల్సినవే కదా!" అని వివరించారు.

"ఇలా అయితే ఈ రాజ్యాన్ని పాలించడానికి కావాల్సిన సంపదంతా ఎక్కడినుంచి వస్తుంది?".

"విక్రమార్కుల వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు ఆకాశం నుంచి ధనం కురిసేది. ఆ ధనాన్ని నిల్వపెట్టుకోవడం వారికెప్పుడూ అలవాటు లేదు మహారాజా!".

**కీర్తికేతుడు ఆ మాటలకు చిరాకు పడ్డాడు.**

"ఆహా! చాలు చాలు. ఈ భరతఖండాన్ని ఏలిన చక్రవర్తులలో తనంతటివాడు తానని పేరుపడిన విక్రమార్కులవారు ఆఖరికి.. కొడుక్కు మిగిల్చింది ఇదన్నమాట. ఆయనకేమో కీర్తికావాలి.. మిగిలినవాళ్లు మట్టి తిని బతకాలి కాబోలు. ఆయనగారు ఏడాపెడా దానధర్మాలు చేసి యాచకులను పెంచాడు కానీ, యాచకులే లేకుండా చేయగలిగాడా?! సరిసరి.. ఇకనుంచి రాజ్యంలో కొత్త శాసనాలు అమలులోకి వస్తాయి" అని ప్రకటించాడు. ఆనాటినుంచి రాజ్యంలో దేవమాన్యాలు రద్దయ్యాయి. దీపారాధనలకు చమురు కొనడానికి కూడా ఆదాయాలు సరిపోక చాలా గుళ్లలో గబ్బిలాలు ఎగరసాగాయి. అగ్రహారాలపై కవిపండితుల హక్కుభుక్తాలు వెనక్కి వెళ్లిపోయాయి. సత్రాలు మూతపడ్డాయి. దానమిచ్చేవాడు, పుచ్చుకునేవాడు ఇద్దరూ పన్ను చెల్లింపుదారులే అయ్యారు. రాజ్యంలో జరుగుతున్న ఈ అవకతవకలన్నీ పట్టపురాణి చారుమతి చెవిన పడ్డాయి. ఒకనాడామె రాజును చేరవచ్చి..

"ప్రభూ! సిరులు పాదరసం లాంటివి. పట్టబోతే చెల్లాచెదురుగా ఎటుపోతాయో చెప్పలేం. యౌవనం ప్రవాహవేగం కలది. జీవితం క్షణభంగురం అని తెలుసుకుని, దానధర్మాలు చేయనివాడు స్వర్గద్వారాలను చేరుకోలేడు. పైగా ముదిమి వయసులో అనేక రోగాలపాలై నరకాన్ని అనుభవించి, మరణిస్తాడని పురాణాలు చెబుతున్నాయి. అందులోనూ విక్రమార్కుని వంటి ధర్మాత్ముని కడుపున పుట్టి మీరింత పిసినిగొట్టుగా మారడం ఎందుకు?" అని హితబోధ చేసింది. కీర్తికేతుడు ఆమెవంక చిరాకుగా చూశాడు.

"ఆదాయం లేని రాజ్యాన్ని పాలించడం ఎంత కష్టమో నీకు తెలుసా?!" అని తీవ్రంగా ప్రశ్నించాడు.

"ధనానికి మీకు లోటేముంది ప్రభూ! మీ తండ్రిగారు మీతో చెప్పని రహస్యం ఒకటి ఉంది. మన పెరటిలో కల్పవృక్షం ఉంది. మీ కుమారుని తరం వరకు ఆ కల్పవృక్షం మనకు కావాల్సినవన్నీ సమకూరుస్తుందని దేవేంద్రుడు వరమిచ్చాడట" అని చెప్పిందామె. ఆమె మాటలతో కీర్తికేతుని కన్నులు విప్పారాయి.

"ఇకనైనా మీ తండ్రితాతలు ఆచరించిన సంప్రదాయాలను మీరూ కొనసాగించండి ప్రభూ!" అన్నది రాణి వేడుకోలుగా. కానీ, కీర్తికేతుడు ఆమె మాటలు తోసిపుచ్చాడు.

"కల్పవృక్షం ఉన్నది.. దేశంలో ముష్టివాళ్లను పెంచి పోషించడానికా?! దానితో చాలా పనులున్నాయి. సైన్యాన్ని అభివృద్ధి పరచాలి. దండయాత్రలు నిర్వహించి, దేశాన్ని పెంచుకోవాలి. ఇవన్నీ నీకు చెప్పినా అర్థం కావు. మాట్లాడకుండా ఊరుకో" అన్నాడు. చారుమతి చేసేదేమీ లేక కన్నీరు నింపుకొన్నది.

కీర్తికేతునికి పదహారేళ్ల వయసున్న ఓ కుమారుడున్నాడు.. అతని పేరు విజయభాస్కరుడు. వయసులో చిన్నవాడైనా తాతకంటే దయామయుడు. అడిగినవారికి లేదనకుండా దానమివ్వడంలో ఆయనను కూడా మించిపోయాడు. తండ్రికి తెలియకుండా రోజూ ఖజానా నుంచి కొంత ధనం తీసుకుపోయి, దారిలో కనిపించే పేదసాదలకు పంచిపెడుతుండే వాడు. మొదట్లో ఆటగా మొదలైన ఆ అలవాటు ఆ కుర్రవాడికి క్రమంగా వ్యసనంగా మారిపోయింది. కోశాగారంలో పెద్దయెత్తున ధనం మాయమవ్వడం కీర్తికేతుని దృష్టికి వచ్చింది. అధికారులను పిలిచి విచారించగా.. దానికి కారణం తన కుమారుడే అని తెలిసింది.

"యువరాజు నుంచి ఎవరెవరు దానాలు తీసుకున్నారో వాళ్లందరినీ ఖైదు చేయండి" అని ఆజ్ఞాపించాడు. 'చిత్తం ప్రభూ!' అంటూ ఆ భటులు వెళ్లిన కొద్దిసేపటికే మరికొందరు వచ్చి.. అతనికో దుర్వార్త చెవిన వేశారు. "యువరాజుల వారు ఇందాకా కల్పవృక్షం వద్దకు వెళ్లారు మహారాజా! తాను బతికి ఉన్నంతకాలం ధర్మపరులైన వారిని సేవించి, స్వర్గానికి తిరిగివెళ్లమని వృక్షదేవతను ప్రార్థించారు. చూస్తుండగానే కల్పవృక్షం ఆకాశానికి ఎగిరిపోయింది. చిన్నవేరు ముక్కకూడా మిగలకుండా పెద్ద గొయ్యి మాత్రమే మిగిలింది" అని చెప్పారు. ఆ వార్త వింటూనే కీర్తికేతుడు కుప్పకూలిపోయాడు. తన ఆశలన్నీ ఆవిరి చేసిన కొడుకుపైన, అతణ్ని అలా తయారుచేసిన భార్యపైనా విపరీతమైన క్రోధం కలిగింది. ఆ ఆవేశంలో..

"తల్లీ కొడుకులిద్దరినీ దూరంగా అడవిలోకి తీసుకుపోయి వధించండి. వాళ్లిద్దరి నెత్తురంటిన కత్తి చూసేవరకూ నాకు శాంతిలేదు" అని భటులను ఆజ్ఞాపించాడు. రాజాజ్ఞను అతిక్రమించే అవకాశం లేదు కనుక, భటులు వాళ్లిద్దరినీ బంధించారు. దూరాన ఉన్న అడవిలోకి తీసుకువెళ్లి, వధ్యశిలపైకి చేర్చారు. "మహారాణీ! మా ఉద్యోగధర్మం నిర్వర్తిస్తున్నాం. మమ్మల్ని మన్నించడమ్మా!" అని వేడుకున్నారు.

"నాయనా! దయచేసి నా కొడుకుకంటే ముందుగా నన్ను వధించండి" అని కోరుకుంది మహారాణి.. తల్లిమనసు కావడం మూలాన. "ఎందుకమ్మా! నేను మాత్రం నీ మరణాన్ని తట్టుకోగలనా? మనకు ఆయువుంటే ఈ కత్తి మనల్నేమీ చేయలేదు" అని ఊరడించబోయాడు విజయభాస్కరుడు. అతడి మాటలు నిజం చేస్తూ సరిగ్గా ఆ సమయంలోనే అక్కడికో సింహం వచ్చింది. సైనికులపై పడి బీభత్సం సృష్టించసాగింది. విజయభాస్కరుడు కట్టుతాళ్లు తెంచుకునే లోపల సైనికులందరినీ చంపి ఎటో వెళ్లిపోయింది సింహం. ఇటువంటి సన్నివేశాలు చూసినప్పుడే 'దైవఘటన' అంటుంటారు పెద్దవాళ్లు. చంపడానికి వచ్చినవాళ్లంతా చంపబడ్డారు. చనిపోవాల్సిన వాళ్లిద్దరూ బతికారు. విజయభాస్కరుడు తన తల్లిని తీసుకుని, తమను నరకడానికి సైనికులు తెచ్చిన కత్తిని ధరించి.. ఆ అడవినుంచి బయలుదేరాడు. ఉజ్జయినికి పెడగా తల్లీకొడుకులిద్దరూ చాలాదూరం నడిచారు. ఎండ కన్నెరుగని సుకుమారి కావడంతో మహారాణికి ఎక్కువదూరం నడిచేసరికి కాళ్లు బొబ్బలెక్కాయి.

"నాయనా! ఇక నాకు నడిచే ఓపిక లేదు. నన్నిక్కడే వదిలేసి, చీకటి పడేలోపుగా నువ్వు ఏదైనా సురక్షితమైన ప్రాంతానికి చేరుకో" అని ఎంతగానో చెప్పి చూసింది.

విజయభాస్కరుడు ససేమిరా అంగీకరించలేదు.

"ఆయువున్నంత వరకు అడవిలో ఉన్నా, నగరంలో ఉన్నా ఒకటే. ప్రాణభయంతో తల్లిని నట్టడవిలో విడిచిపెట్టి చరిత్రహీనుణ్ని కాలేను" అన్నాడు. తల్లికోసం కొన్ని పళ్లు, దుంపలు, మంచినీళ్లు తెచ్చి ఇచ్చాడు. ఒక పొదరింటికి సమీపంలో కొంతచోటు శుభ్రంచేసి, తల్లిని నిద్రించమని తాను కాపలా కూర్చున్నాడు. చీకటి దట్టమైంది. సుమారుగా అర్ధరాత్రి కావస్తుండగా అక్కడ మనుషుల అలికిడి వినిపించింది. వాళ్లిద్దరూ ఉన్న పొదరింటికి అవతలి వైపున నలుగురు దొంగల గుంపు ఒకటి వచ్చింది. వాళ్లో పన్నెండేళ్ల బాలికను ఒక బుట్టలో పెట్టుకుని తీసుకువచ్చారు. కాగడాల వెలుతురులో ఆ పొదరింటి మాటున ఉన్న ఒక తలుపు తెరుచుకుని, వాళ్లంతా లోనికి వెళ్లడం విజయభాస్కరుడు గమనిస్తూనే ఉన్నాడు. దాదాపు ఒక ఘడియ తరువాత ఆ దొంగలు బయటికి వచ్చారు.

"ఒరేయ్! రేపు పౌర్ణమి. ఆ చిన్నదాన్ని రేపే అమ్మవారికి బలివ్వాలి. రేపు చీకటిపడే సమయానికి తిరిగి వద్దాం" అన్నాడు దొంగల నాయకుడు. "సరే దొరా!" అంటూ దొంగలందరూ ఎక్కడి వాళ్లక్కడికి వెళ్లిపోయారు. అంతా సద్దుమణిగిందని అనుకున్న తరువాత విజయభాస్కరుడు మెల్లిగా ఆ పొదరింటి తలుపు తెరిచాడు. అదో భూగృహం. లోపలికి మెట్లున్నాయి. చీకటిలో తడుముకుంటూ లోపలికి వెళ్లిన తరువాత అనేక గదులున్నాయి. మణులు వెలుగుతున్నాయి. ఆ వెలుగులో అపార ధనరాశులు కనిపించాయి. ఓ పక్కగా ఇందాక తెచ్చిన అమ్మాయి కట్టిపడవేసి ఉంది. ఆ గదులకు మధ్యలో ఒక ఎత్తయిన వేదికమీద కాళికాదేవి దర్శనమిచ్చింది. రక్తం కారుతున్న నాలుక బయటికి చాపి, ఎర్రటి కన్నులు విప్పార్చి చూస్తూ భయం గొలిపేలా ఉన్నది దేవత. విజయభాస్కరుడు అమ్మవారి ముందుకు వెళ్లాడు.

"నువ్వు బిడ్డల్ని కన్న తల్లివా? ఎందుకు వేశావమ్మా ఈ వేషం?! నీ బిడ్డలు తప్పు చేస్తుంటే వద్దని వారించాల్సింది పోయి, మరింత ప్రోత్సహిస్తున్నావా? నీకింత రక్తదాహమేంటి?!" అని దేవతను ప్రశ్నించాడు. అంతలోనే ఒక నిర్ణయానికి వచ్చి.. "నువ్వంటూ లేకపోతే తప్ప.. ఈ బలులు ఆగవు" అంటూ సర్రున కత్తి దూశాడు. అప్పుడు విగ్రహం నుంచి మాటలు వినిపించాయి.

"ఆగు కుమారా! దేవతాద్రోహానికి ఒడిగట్టకు. నువ్వు చెప్పినట్లే ఇకనుంచి నేను బలులు అంగీకరించను. కేవలం కందమూలాలు మాత్రమే ఆరగిస్తాను. నన్ను రక్షించు" అన్నది కాళికాదేవి.

ఆ మాటలతో విజయభాస్కరుడు కరవాలాన్ని పక్కన పెట్టాడు.

## ఎడిటోరియల్

# ఉగ్రవాదంతో పాక్ ఉక్కిరిబిక్కిరి



పాకిస్తాన్‌లో ఓ రైలు హైజాక్‌కు గురైన సంఘటన యావత్ ప్రపంచాన్నీ దిగ్భ్రాంతికి గురిచేసింది. సినిమాలలో మాత్రమే కనిపించే ఇటువంటి సంఘటనలు గతంలోనూ జరిగిన దృష్టాంతాలు ఉన్నప్పటికీ, గత కొన్ని దశాబ్దాలలో ఇలా ఒక రైలు హైజాక్‌కు గురికావడం మాత్రం ఇదే ప్రథమమని చెప్పుకోవచ్చు. క్వెట్టానుంచి పెషావర్ వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై ఉగ్రవాదులు దాడి చేసి, రైలును తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. దరిమిలా, బందీలుగా చిక్కుకున్న ప్రయాణికులను విడిపించేందుకు రంగంలోకి దిగిన సైన్యానికీ, ఉగ్రవాదులకు మధ్య జరిగిన పోరులో పదుల సంఖ్యలో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. వీరిలో అమాయకులైన ప్రయాణికులు కూడా ఉండటం విచారకరం. ఈ సంఘటన వెనుక ఉన్నది ఖచ్చితంగా బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ)యేనని తెలిసి పాక్ ప్రభుత్వం విస్తుపోయి ఉంటుంది.

ఎందుకంటే, నిన్నమొన్నటి వరకూ చిన్నాచితకా దాడులకు పరిమితమైన బిఎల్ఎ ఒక్కసారిగా తమ పంథా మార్చి రైలును హైజాక్ చేస్తుందని పాక్ ఇంటలిజెన్స్ వర్గాలు సైతం ఊహించలేకపోయాయి. పాకిస్తాన్‌లోని నాలుగు ప్రావిన్సుల్లో అతి పెద్దది బలోచిస్తానే. ఆ దేశ భూభాగంలో 44 శాతం మేర విస్తరించి ఉన్న బలోచిస్తాన్ ప్రావిన్సు అపారమైన బంగారం, వజ్రాలు, సహజ వాయువు వంటి వనరులకు, ఎన్నో విలువైన ఖనిజాలకు పుట్టినిల్లు. అయినప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా పేదరికానికి చిరునామాగా మారింది. ఒక్క మాటలో చెప్పాలంటే పాలకుల అలక్ష్యమే బలోచిస్తాన్‌లో వేర్పాటువాదానికి బీజం వేసింది. ఈ నేపథ్యంలో లష్కరే బలోచిస్తాన్, బలోచిస్తాన్ లిబరేషన్ యునైటెడ్ ఫ్రంట్ వంటి వేర్పాటువాద సంస్థలు ఆవిర్భవించినా, ఉగ్రవాద కార్యకలాపాలతో పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది మాత్రం 2000వ సంవత్సరంలో కన్ను తెరిచిన బలోచ్ లిబరేషన్ ఆర్మీయే. పాతికేళ్లుగా హింసాత్మక దాడులకు పాల్పడుతున్న బిఎల్ఎను పాకిస్తాన్ సహా అమెరికా, యుకె ఉగ్రవాద సంస్థగా ప్రకటించాయి. పౌరులు, పోలీసులు, సైనికులు, విదేశీయులపై విచక్షణారహితంగా దాడులు పాల్పడుతున్న బిఎల్ఎని తుదముట్టించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలన్నీ విఫలమవుతున్నాయి.

ఇందుకు కారణం బిఎల్ఎకు స్థానికుల మద్దతు ఉండటమే. ఇప్పటివరకూ స్వల్పస్థాయి దాడులకు మాత్రమే పరిమితమైన బిఎల్ఎ ఇటీవల వ్యూహాన్ని మార్చిందనడానికి గత నాలుగు నెలల వ్యవధిలో జరిపిన రెండు భారీ ఉగ్రదాడులను ఉదాహరణగా చెప్పుకోవచ్చు. క్వెట్టాలోని ఓ రైలు స్టేషన్‌పై నవంబర్‌లో బలోచ్ లిబరేషన్ ఆర్మీ జరిపిన ఆత్మాహుతి దాడిలో 26 మందికి పైగా బలయ్యారు. గ్రేటర్ బలోచిస్తాన్ ఏర్పాటే లక్ష్యంగా సాయుధ పోరాటలు చేస్తున్న వివిధ ఉగ్రవాద దళాలు ఒక్కటై, ఐదేళ్ల క్రితం బలోచ్ నేషనల్ ఆర్మీగా ఏర్పాటు కావడంతో హింసాత్మక కార్యకలాపాలు ఉధృతమయ్యాయి. బలోచిస్తాన్ మీదుగా సాగుతున్న చైనా- పాకిస్తాన్ ఆర్థిక కారిడార్ పనులను ముందుకు సాగనివ్వకుండా ఎక్కడికక్కడ ఉగ్రవాదులు అడ్డుకుంటున్నారు. దీంతోపాటు ప్రభుత్వ ఆస్తుల్ని కూడా ధ్వంసం చేస్తూ, పోలీసులను, సైన్యాన్ని హతమారుస్తూ ప్రభుత్వానికి పక్కలో బల్లెంలా మారారు. ఒకవైపు ఆర్థికంగా దిగజారిపోయి, అంతర్జాతీయ సంస్థల ఎదుట దేహీ అంటూ నిలబడిన పాకిస్తాన్ ప్రభుత్వానికి బలోచిస్తాన్ సమస్యను ఎలా పరిష్కరించాలో అర్థం కావట్లేదు. దీంతో బలోచిస్తాన్ ఉగ్రవాదానికి భారత్ ఊతమిస్తోందంటూ ఆడిపోసుకోవడం మొదలుపెట్టింది.

తన కొమ్మను తానే నరుక్కున్న చందంగా, భారత్‌ను అస్థిరపరచడమే లక్ష్యంగా ఏళ్ల తరబడి ఉగ్రవాదులకు ఆశ్రయమిచ్చినందుకు పాకిస్తాన్ ఇప్పుడు అనుభవిస్తోంది. ఉగ్రవాదులకు కొమ్ముకాయడమంటే పాముకు పాలు పోసినట్లేనన్న నిష్ఠూర సత్యం పాక్ పాలకులకు ఇప్పుడు అర్థమై ఉంటుంది. అయినప్పటికీ చేసిన తప్పును ఒప్పుకోకుండా, ఇప్పటికీ అంతర్జాతీయ వేదికలపై భారత్‌పై ఒంటికాలిపై లేవడం ద్వారా తన గోతిని తానే తవ్వుకుంటోంది. ఈ నేపథ్యంలో పొరుగు దేశంతో శాంతి కోసం చేసిన ప్రతి ప్రయత్నానికి ద్రోహమే ఎదురైందంటూ భారత ప్రధాని తాజాగా చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యాలనడంలో సందేహంలేదు. ఇప్పటికైనా దాయాది దేశం కళ్లుతెరిచి బలోచిస్తాన్ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు సైన్యాన్ని రంగంలోకి దించినంతమాత్రాన సరిపోదనే సత్యాన్ని గ్రహించి, బలోచిస్తాన్ ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలకు కారణాలను అన్వేషించి, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి. బలోచిస్తాన్ అభివృద్ధి బాట పడితే, ఉగ్రవాద కార్యకలాపాలు వాటికవే సద్దుమణుగుతాయి.

# తేయాకు తోటల్లో పర్యాటకం పాగా



విశిష్ట రుచితో ప్రపంచంలోనే మేటి టీకి ప్రసిద్ధి గాంచిన, తన సంప్రదాయాలు, సంస్కృతికి తోడ్పడుతున్న కొన్ని స్వదేశీ తెగలకు నెలవు అయిన డార్జిలింగ్ తన ఖ్యాతిని, ఆకర్షణను త్వరలో కోల్పోయే ప్రమాదం ఉంది. తేయాకు తోటల్లో 30 శాతాన్ని పర్యాటకుల కేంద్రాలుగా మార్చాలన్న తన ప్రణాళికతో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ముందుకు సాగినట్లయితే ఆ ముప్పు ముంచుకు రావచ్చు. క్రితం నెల బెంగాల్ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ సమయం లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తేయాకు తోటల్లో 30 శాతం భూమిని తేయాకుతో సంబంధం లేని అవసరాలకు కేటాయించనున్నట్లు ప్రకటించారు. అయితే, టూరిజం సంబంధిత కార్యకలాపాలకు అనుమతులు మంజూరు చేసేటప్పుడు తేయాకు సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అంతరాయం కలిగించదని ముఖ్యమంత్రి గత ఫిబ్రవరి 25న హామీ ఇచ్చారు.

అంతకు ముందు 2019లో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తేయాకు తోటలో 15 శాతం భూమిని 'టూరిజం అవసరాలకు' వినియోగించేందుకు అనుమతి ఇచ్చింది. టూరిజానికి మళ్లించే భూమి గరిష్ఠంగా 150 ఎకరాలకు మించరాదని కూడా అప్పట్లో ప్రభుత్వం చెప్పింది. ఇంకా తేయాకు తోటల యజమానులు ఈ భూమిలో 40 శాతంలో నిర్మాణాలు జరపవచ్చునని కూడా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆదేశించింది. తేయాకు పరిశ్రమనుంచి ఈ విధంగా భూమి మళ్లింపు 2019లో 15% వద్ద మొదలై 2025లో ఇప్పటికే 30 శాతానికి చేరింది. టిఎంసి ప్రభుత్వం ముందుకు సాగుతున్న తీరును చూస్తుంటే అది త్వరలోనే మొత్తం తేయాకు తోటలను మళ్లించవచ్చు. ఇక్కడే ఆ ప్రాంతంలోని దేశీయ తెగల ప్రజలకు అసలైన ముప్పు వాటిల్లుతోంది. వారిలో 99% మందికి తమ పూర్వీకుల భూమికి సంబంధించి పర్జాపట్టా లేకుండా చేశారు. ఇప్పుడు ఆ భూమిని 'స్వతంత్ర' ప్రాతిపదికపై అప్పగిస్తున్నందున ప్రభుత్వం నుంచి భూమిని కొనుగోలు చేసిన బడా సంస్థలు, వాణిజ్య సంస్థలు భూమిలేని కార్మికులను వారి భూమిలో నుంచి పంపివేయవలసి ఉంటుంది. తేయాకు పరిశ్రమలో తమ ఆర్థిక సహాయ సంస్థలకు తేయాకు తోటల భూమిని కానుకగా ఇవ్వడం ద్వారా టిఎంసి ప్రభుత్వం తోటల అసలు యజమానులైన కార్మికులు, వారి కుటుంబాలను మరింత నష్టపరిచే యత్నం చేస్తున్నది. 200 పైచిలుకు సంవత్సరాలుగా తేయాకు తోటల కార్మికులు తమ రక్తం ధారవోసి, చెమటోడ్చి, మనస్సు పెట్టి తేయాకు తోటలు నడిపారు. అయినప్పటికీ, ఇప్పటి వరకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం 'కాంగ్రెస్‌దైనా, కమ్యూనిస్టులదైనా, ఇప్పుడు టిఎంసిదైనా టీ ఎస్టేట్లలో పని చేసే కుటుంబాలకు భూమి హక్కులు మంజూరుకు ఏమాత్రం ఒప్పుకోలేదు. స్థానిక ప్రతికూల రాజకీయ పార్టీల, తేయాకు కార్మికుల సంఘాల నాయకులు టిఎంసి ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు. దేశీయ గూరా□లు, ఆదివాసీలు, రాజ్‌బంగ్శీలు, బెంగాలీ, రాభా, కొచె, మెచె, టోటో, డార్జిలింగ్ కొండలు, తెరాయి, దూవర్స్ ప్రాంతాల ప్రజల ఉనికికి ఆ నిర్ణయం ముప్పు తెస్తుందని వారు ఆరోపిస్తున్నారు. పశ్చిమ బెంగాల్‌లో విలీనానికి ముందు డార్జిలింగ్ కొండలు, తెరాయి, దూవర్స్ ప్రాంతాలు ప్రత్యేక, విలక్షణ పరిపాలక వ్యవస్థ కింద పాలనలో ఉన్నాయి. ఆ ప్రాంతం బ్రిటిష్ రాజ్యం, సిక్కిం రాజ్యం మధ్య 'డీడ్ ఆఫ్ గ్రాంట్', భూటాన్‌తో సించులా సంధి వంటి వివిధ సంధుల ద్వారా పాలనలో లీజ్‌కు ఇచ్చిన భూమి కావడమే ఇందుకు కారణం. 1861 నుంచి 1870 వరకు 'క్రమబద్ధం కాని ప్రాంతం'గాను. 1870 నుంచి 1874 వరకు క్రమబద్ధం చేసిన ప్రాంతంగాను, 1874 నుంచి 1919 వరకు షెడ్యూల్డ్ జిల్లాగాను, 1919 నుంచి 1935 వరకు వెనుకబడిన ప్రాంతంగాను, 1935 నుంచి 1947 వరకు పాక్షికంగా మినహాయించిన ప్రాంతంగాను ఆ ప్రాంతం పాలనలో ఉంది. బ్రిటిష్ వారు డార్జిలింగ్‌ను సిక్కిం ప్రభుత్వం నుంచి లీజుకు తీసుకున్న కారణంగా ఆ ప్రాంతం బ్రిటిష్ ఇండియాలో నేరుగా భాగంగా లేదు. తత్ఫలితంగా, తక్కిన పశ్చిమ బెంగాల్‌కు వర్తించిన చట్టాలు, నిబంధనలు నేరుగా డార్జిలింగ్‌కు వర్తించలేదు. దానికి బదులుగా బెంగాల్ గవర్నర్ అంశాల వారీగా ఆ ప్రాంతానికి ఈ చట్టాలను ప్రత్యేకంగా వర్తింపచేయవలసి ఉంటోంది. అది ఆ ప్రాంత విశిష్ట పరిపాలన చరిత్రకు దోహదం చేసింది. 1954 వరకు పశ్చిమ బెంగాల్ భూమి చట్టాలు డార్జిలింగ్ భూములకు వర్తించలేదని ఈ సందర్భంగా గమనించవలసి ఉంటుంది. ఏకీకృత ప్రాంతాల (శాసనాల) చట్టం, 1954ను ఆమోదించిన తరువాతే పశ్చిమ బెంగాల్‌లో అమలు చేసే నిబంధనలు, చట్టాలను డార్జిలింగ్‌కు కూడా వర్తింపజేశారు. 1955లో పశ్చిమ బెంగాల్ ఎస్టేట్స్ కొనుగోలు (సవరణ) చట్టాన్ని ఆమోదించినప్పుడు పశ్చిమ బెంగాల్ ఎస్టేట్స్ కొనుగోలు (సవరణ) చట్టం 1953కు సవరణ తీసుకువచ్చారు. ఆ సవరణ ఇలా ఉంది: 'పర్వత ప్రాంతాలుగా రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా చేసే ప్రకటన ప్రకారం డార్జిలింగ్ జిల్లాలోని అటువంటి ప్రాంతాల్లో ఒక మధ్యవర్తికి తన ఖాస్ ఆధీనంలో మొత్తం వ్యవసాయ భూమిని లేదా అతను ఎంపిక ప్రకారం అందులో ఏ భాగాన్నైనా అట్టిపెట్టుకునే హక్కు ఉంటుంది'.
మధ్యవర్తులు' అటువంటి వ్యవసాయ భూమిపై ఆధిపత్యం ఉన్న వ్యక్తులు లేదా కౌలుదారులు అవుతారని ఇక్కడ గుర్తించడం ముఖ్యం. బ్రిటిష్ వారి హయాంలో టీ కంపెనీలకు పరిమిత వేతనాలు మంజూరు చేసినందున దాదాపు అందరు తేయాకు తోటల కార్మికులకు వారి సొంత వ్యవసాయ అవసరాలకు భూమి కేటాయింపు జరిగింది. అందువల్ల 1955 చట్టం కారణంగా 1970 దశకం వరకు దూవర్స్ ప్రాంతం కూడా కలిగి ఉన్న డార్జిలింగ్ జిల్లా ప్రజలు అందరికీ తమ వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుంటున్న భూమికి పర్జాపట్టా కేటాయించవలసి ఉంది. కానీ అది జరగలేదు. దానికి బదులుగా రాష్ట్రం తేయాకు తోటల కార్మికులకు డార్జిలింగ్ హిల్స్, తెరాయి, దూవర్స్‌లోని డార్జిలింగ్ మెరుగుదల (డిఐ) నిధి స్థలం, అటవీ గ్రామాల్లో నివసిస్తున్నవారికి వారి పూర్వీకుల భూమికి పర్జాపట్టా హక్కును నిరాకరిస్తూనే ఉంది. తేయాకు తోటల కార్మికులను ఈనాటికీ వెట్టి కార్మికులుగా పరిగణిస్తున్నారు. తేయాకు తోటల్లో పనిచేసేందుకు ఒక కుటుంబ సభ్యుని పంపేలా వారిని బలవంతం చేస్తున్నారు. వారు కుటుంబ సభ్యుడు ఒకరిని తేయాకు తోట లో పనికి పంపకపోతే తేయాకు తోట యాజమాన్యం తమ ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోవలసిందిగా వారిని కోరవచ్చు. ఒక కుటుంబం తేయాకు తోటలో ఎంత కాలం సేవలు అందించిందన్నది లెక్కలోకి రాదు. తమ సొంతానిదిగా చెప్పుకునే భూమిలోనుంచి వారిని ఖాళీ చేయిస్తున్నారు. తమ కుటుంబంలో నుంచి ఎవ్వరూ ఇక ఎంతమాత్రం టీ ఎస్టేట్‌లో పని చేయకపోవడాన్ని కారణంగా చూపుతూ రిటైరైన ఒక కుటుంబానికి తమ ఇంటి మరమ్మతుకు మకైబారి టీ ఎస్టేట్ రెండు సంవత్సరాల క్రితం అనుమతి ఇవ్వలేదు. దీనితో ఆ కుటుంబం పాడుపడిన ఆ ఇంటిలోనే ఉండడమా లేక టీ ఎస్టేట్‌ను వదలి వేరే చోట ఆశ్రయం పొందడమా అన్న నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. భూమి హక్కులు లేకపోవడం తేయాకు తోటల కార్మికులను అత్యంత ప్రాథమిక పద్ధతిలో నష్టం కలిగిస్తోంది. తేయాకు తోట యజమాని గాని, ఆనాటి ప్రభుత్వం గాని వారిని ఎప్పుడైనా వెళ్లిపోవలసిందని బలవంతం చేయగలదు. అంబుజా హౌసింగ్ సారథ్యంలోని ఉత్తరాయణ్ సముదాయం కోసం మాటిగరా సమీపంలోని చాంద్‌ముని తేయాకు తోటలో నుంచి కార్మికులను వారి స్వస్థలాల్లో నుంచి గెంటివేయడం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం.

# ఆశలు రేకెత్తిస్తున్న అంతరిక్ష అంతర్జాలం



%మన దేశంలో ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ అందించడానికి జియో, ఎయిర్ టెల్ టెలికాం సంస్థలు ఎలాన్ మస్క్ కంపెనీకి చెందిన స్పేస్‌ఎక్స్‌తో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ప్రస్తుత డిజిటల్ యుగంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ అంతరం ఉంది. మారుమూల ప్రాంతాలకు నాణ్యమైన ఇంటర్నెట్ అందించాలంటే ప్రస్తుత సాంప్రదాయ ప్రోటోకాల్‌తో సాధ్యం కాదు. దీనికి పరిష్కారంగా ఉపగ్రహ ఆధారిత ఇంటర్‌నెట్ మాత్రమే! ఎందుకంటే దీనికి టవర్స్, కేబుల్స్ అవసరం ఉండదు. మనం ఇప్పుడు ఉపయోగిస్తున్న మొబైల్ ఫోన్‌లో కొంచెం మోడిఫికేషన్ చేసి ఈ శాటిలైట్ ఇంటర్నెట్ పొందవచ్చు. ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేని మారుమూలలో ఉన్న గిరిజన ప్రాంతాలకు ఇంటర్‌నెట్ అందుబాటులోకి వస్తుంది. అలాగే నిత్యం ప్రయాణాలు చేసేవారికి వ్యాపార సంబంధిత సమాచారాన్ని పొందడానికి, గ్రామీణ ప్రజలు అన్నిరకాల ప్రభుత్వ సేవలు పొందడానికి, అధిక వేగవంతమైన ఇంట్నైట్ అవసరమయ్యే వ్యక్తులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలు, నిర్మాణ పనులు, సాంకేతిక సమస్యల కారణంగా అంతరాయాలకు గురయ్యే భూసంబంధమైన భౌతిక అడ్డంకులకు ప్రభావితం కాదు. సవాళ్లతో కూడిన వాతావరణాలలో, అత్యవసర సమయాల్లో కూడా నిరంతరాయంగా ఇంటర్నెట్ సదుపాయాన్ని ఆస్వాదించవచ్చు. ఆర్థిక అభివృద్ధి, విద్య, కమ్యూనికేషన్‌ను ప్రోత్సహించడంలో సాయపడుతుంది. స్థిరమైన కనెక్టివిటీ అవసరమైన సముద్ర, విమానయాన పరిశ్రమలలో కూడా ఉపగ్రహ ఇంటర్నెట్ ఉపయోగపడుతుంది. భూమి చుట్టూ తిరుగుతున్న ఉపగ్రహాలపై ఆధారపడే ఒక రకమైన ఇంటర్నెట్ కనెక్షన్. సర్వీస్ ప్రొవైడర్లు ఇంటర్నెట్ సిగ్నల్స్ ఉపగ్రహానికి పంపిస్తారు. అవి డిష్ ద్వారా వినియోగదారులకు చేరుతాయి. అయితే ఇది మనం అనుకున్నంత సులభం కాదు. వీటికి ఎంతో సాంకేతికతతోకూడిన ఉపగ్రహాలు అవసరం. భూమధ్యరేఖకు 22,300 మైళ్ల ఎత్తులో ఉన్న జియోస్టేషనరీ ఉపగ్రహంతో తగు పరికరాల సహాయంతో భూమిపై నెట్‌వర్క్ ఆపరేషన్స్ సెంటర్ (నాక్) అని పిలువబడే ప్రదేశంనుండి డేటాను ప్రసారం చేసి స్వీకరించవలసి ఉంటుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ సేవ సాధారణంగా వ్యక్తిగత వినియోగదారులకు భూస్థిర ఉపగ్రహాల ద్వారా అందించబడుతుంది. ఇవి సాపేక్షంగా అధిక డేటా వేగాన్ని అందిస్తాయి. కొత్త ఉపగ్రహాలు సెకనకు 506 మెగాబిట్స్ వరకు డౌన్‌స్ట్రీమ్ డేటా వేగాన్ని సాధించడానికి 'క్యు' (కెయు) బ్యాండ్‌ని ఉపయోగిస్తాయి. అంతరిక్షంలో ఒక నిర్దిష్ట బిందువు వద్ద ఉపగ్రహాన్ని భూమి నుండి కదలకుండా కనిపించే కక్ష్యలో ఉంచడం వలన ఉపగ్రహం భూమిచుట్టూ ఒక కక్ష్యను ఖచ్చితంగా 24 గంటల్లో పూర్తి భ్రమణం చేస్తుంది. ఉపగ్రహం ద్వారా పంపబడిన సమాచారం కాంతి వేగంతో అంటే సుమారు సెకనుకు 1,86,000 మైళ్ళతో నాలుగు సార్లు ప్రయాణించాలి. అంటే కంప్యూటర్ నుండి ఉపగ్రహానికి, ఉపగ్రహం నుండి నాక్ లేదా ఇంటర్నెట్‌కు, అక్కడ నుండి ఉపగ్రహానికి, చివరకు ఉపగ్రహం నుండి కంప్యూటర్‌కు తిరిగి వెళ్ళాలి. ఈ మొత్తం ప్రయాణాన్ని పూర్తి చేయడానికి పట్టే సమయాన్ని జాప్యం అంటారు. ఇది దాదాపు అర సెకను.
ఉపగ్రహ ఇంటర్నెట్ వేగం సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్ లేదా ఫైబర్ ఆప్టిక్ కనెక్షన్‌ల వలె వేగంగా ఉండకపోవచ్చుగానీ భూమి మీద చాలా ప్రాంతాన్ని కవర్ చేస్తుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ ప్రధాన లోపాలలో ఒకటి జాప్యం. ఇది వినియోగదారు పరికరం అంతరిక్షంలో ఉపగ్రహం మధ్య డేటా సిగ్నల్‌లను ప్రసారం చేయడంలో ఆలస్యాన్ని సూచిస్తుంది. సంకేతాలు భూమి, ఉపగ్రహాల మధ్య చాలా దూరం ప్రయాణించాలి. ముఖ్యంగా జియోస్టేషనరీ ఎర్త్ ఆర్బిట్ (జియో) ఉపగ్రహాలతో గుర్తించదగిన జాప్యాలు ఏర్పడతాయి. బ్యాండ్‌విడ్త్ పరిమితులు ఇంటర్నెట్ కనెక్షన్ సామర్థ్యం, వేగాన్ని ప్రభావితం చేస్తాయి. వర్షం, మంచు, ఇతర వాతావరణ పరిస్థితులు సిగ్నల్ ప్రసారానికి అంతరాయం కలిగించవచ్చు. దీని వలన సిగ్నల్ నష్టం లేదా డేటా రేట్లు తగ్గుతాయి. ఉపగ్రహాలకు స్పష్టమైన లైన్- ఆఫ్-సైట్ ఉన్న ప్రాంతాలలో ఉపగ్రహ ఇంటర్నెట్ అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది. ఇది జనసాంద్రత కలిగిన పట్టణ ప్రాంతాలలో లేదా అడ్డంకిగా ఉండే భూభాగాలు ఉన్న ప్రాంతాలలో సవాలుగా ఉంటుంది. ఈ పద్ధతిలో ఇంటర్నెట్ కోసం వేలాది ఉపగ్రహాలను ప్రయోగించడం వల్ల అంతరిక్ష శిథిలాలు ఢీకొనే అవకాశం గురించి ఆందోళనలు తలెత్తుతున్నాయి. ఉపగ్రహాలు జామింగ్, హ్యాకింగ్, ఇతర సైబర్ దాడులకు గురవుతాయి. ఇవి ఇంటర్నెట్ కమ్యూనికేషన్‌కు అంతరాయం కలిగిస్తాయి. ఉపగ్రహాల విస్తరణల సంఖ్య పెరగడం వలన పరిమిత రేడియో ఫ్రీక్వెన్సీ స్పెక్ట్రం కోసం పోటీ తీవ్రమవుతుంది. ఉపగ్రహ ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి అమలు చేయడానికి అయ్యే అధిక వ్యయం లాంటివి పరోక్షంగా వినియోగదారు అనుభవాన్ని ప్రభావితం చేస్తాయి. కార్యాచరణ అడ్డంకులను కలిగిస్తాయి. వీటిని అధిగమించడానికి ఉపగ్రహ ఇంటర్నెట్ యాక్సెస్‌ను మెరుగుపరచడానికి డిజిటల్ అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించడానికి వినూత్న పరిష్కారాలు, నియంత్రణ అమరిక సాంకేతిక పురోగతులు అవసరం. జాప్యాన్ని నివారించి ఇంటర్నెట్ వేగం విశ్వసనీయతను మెరుగుపరిచేందుకు, ఇంటర్నెట్ ప్రొవైడర్లు చిన్న మరింత కాంపాక్ట్ పరికరాలను వినియోగదారులకు అందిస్తున్నారు. వీటికి మోడెమ్, వైర్‌లెస్ రౌటర్, నెట్‌వర్క్ కేబుల్‌తో మాత్రమే అవసరం. భవిష్యత్తులో ఇది చౌకగా అందించడానికి ప్రభుత్వాలు కృషి చేస్తాయని ఆశిద్దాం.

సత్యమేవ జయతే



# ఆడిస్తోంది ఒక భామ.. ఇది వందరోజుల బొమ్మ! బంగారం కేసులో తవ్వేకొద్దీ సింగారం..!

ఆడిస్తోంది ఒక భామ.. ఇది వందరోజుల బొమ్మ! బంగారం కేసులో తవ్వేకొద్దీ సింగారం..!
బెంగళూర్ గోల్డ్ స్మగ్లింగ్ కేసులో దర్యాప్తు సంస్థలు దూకుడును పెంచాయి. ఓవైపీ సీబీఐ , మరోవైపు కర్నాటక సీఐడీ ఈ కేసును దర్యాప్తు చేస్తున్నాయి. రన్యా రావు ఇంట్లో సీబీఐ సోదాలు నిర్వహించింది. ఈ మొత్తం గోల్డ్ స్మగ్లింగ్ కేసులో రన్యాకు సహకరించినవారు ఎవరు? ఇప్పుడు ఇదే పాయింట్ మీద సీబీఐ కూపీ లాగుతోంది. ఎయిర్‌పోర్టులో సెక్యూరిటీ తనిఖీల సమయంలో రన్యారావుకు సహకరించిన పోలీస్ కానిస్టేబుల్ సహా అమెతో పరిచయం ఉన్న ప్రతి ఒక్కరి పాత్రపై కూడా దర్యాప్తు సంస్థలు ఫోకస్ చేశాయి.రన్యారావు.. అమ్మాయి బాగుందని..ముచ్చటపడేరు. ఖతర్నాక్ లేడీ. అమ్మాయి హీరోయిన్ కదాఅని జాలిపడేరు.. .పక్కా ఫోర్ట్వంటీ. ఇప్పడీ బంగారు తల్లి పేరు దేశం మొత్తం మార్మోగుతోంది. గోల్డ్ స్మగ్లింగ్ స్కూల్‌లో కొత్త పాఠాలు నేర్చుకుని.. కిలోల లెక్కన బంగారాన్ని చాలా పకడ్బందీగా.. పద్ధతిగా తరలిస్తూ కోట్లు వెనకేసుకుని కూర్చుంది. దొంగ బంగారాన్ని దొర వేషంలో దొంగచాటుగా చేరవేయడంలో ఎన్ని డిగ్రీ పట్టాలు తీసుకుందో కానీ.. కాళ్ల పట్టీల దగ్గర నుంచి నుదుటి పాపటి దాకా పసిడిని ఒడిసి పట్టిదంంటే తస్సాదియ్యా మానవుడి కంటికి కనిపించదు. %ూా×% టెక్నాలజీ కెమెరాకు చిక్కదు. అంతటి కిలాడీ.. ఈ కిలేడి..!

మార్చి 3వ తేదీన ఏ ముహూర్తాన బెంగళూరు కెంపెగౌడ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయిందో కానీ.. ఈ సింగారమ్మ గోల్డ్ దెబ్బకు ఇప్పుడు కర్నాటక రాజకీయ కూసాలు కదిలిపోతున్నాయి. అసలే కన్నడ పాలిటిక్స్ ఎంత ఇంపుగా ఉంటాయో అందరికి తెలుసు. ఎక్కడ ఏ దగుల్బాజీ దందా జరిగినా.. దానికి అక్కడి పాలిటిక్స్‌కు లింకయి సింకై.. రచ్చ రచ్చ చేస్తుంటాయి. ఇప్పుడదే జరుగుతోందక్కడ. పోనీ అక్కడ దాకా ఆగిందా అంటే.. ఐపీఎస్ ఆఫీసర్ల దాకా పాకింది. ప్రొటోకాల్ రగడ అంటుకుంది. పోనీ అంతటితో ఆగిందా అనుకుంటే..చివరకు మన టాలీవుడ్ కొంపకూ నిప్పు అంటుకుంది. తరుణ్ రాజ్ కొండూరు అట. పాపం ఈ పిలకాయ పరిచయం అనే సినిమాతో టాలీవుడ్ జనాలకు పరిచయం అయ్యాడు. తర్వాత పత్తాలేకుండా పోయాడు. చివరికి రన్యారావు పణ్యమా అని ఈ గోల్డ్ స్మగ్లింగ్ కేసులో తేలాడు.

పసిడి దందాలో ఈ పిలకాయకీ ఘనమైన వాటానే ఇచ్చింది రన్యా మేడమ్. తురుణ్‌కు విరాట్ అని ఇంకో పేరు కూడా ఉంది. రన్యారావుతో 2019నుంచి తరుణ్‌రాజ్‌కు పరిచయం ఉన్నట్లు డీఆర్ఐ విచారణలో తేలింది. అప్పట్నుంచి క్రమ క్రమంగా రన్యారావుతో క్రమం తప్పకుండా సంబంధాలు కొనసాగిస్తూ, అవి కాస్తా అక్రమాలకు దారి తీసేంతగా వారి మధ్య బంధం బలపడిందట. అదెలాగో చెప్పే ముందు మనం రన్యారావు తన స్టేట్‌మెంట్‌లో ఎన్ని సుద్ధపూస కబుర్లు చెప్పిందో ఇక్కడ నోట్ చేయాల్సిన అవసరం ఉంది. నేను చాలా అమాయకురాలిని. ఫస్ట్ టైమ్ గోల్డ్ స్మగ్లింగ్ చేస్తున్నాను. గతంలో ఎన్నడూ ఇలాంటి దొంగపని చేయలేదు. యూట్యూబ్‌లో గోల్డ్ స్మగ్లింగ్ ఎలా చేయాలో నేర్చుకున్నాను. దాని ప్రకారమే బంగారం తరలించే పనికి ఒప్పుకున్నాను. అంతే తప్ప నాకెలాంటి పాపం తెలియదు. నేను చాలా మంచిదాన్ని అంటూ ఓ స్టేట్‌మెంట్ పోలీసులకు ఇచ్చింది. ఇంకో స్టేట్‌మెంట్‌లో ఎవడో తనను బ్లాక్‌మెయిల్ చేశాడని, బంగారం తరలిచ్చేలా తనపై ఒత్తిడి చేశాడని, అందుకే తానిలా చేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది.

కానీ పైకి కనిపించేంత అమాయకురాలేం కాదు రన్యారావు. అంతా ప్రీప్లాన్డ్‌గానే ఈదందాలోకి దిగినట్లు స్పష్టంగా తెలుస్తోంది. తరుణ్ రాజ్‌తో కలిసి ఈవిడ సాగించిన స్మగ్లింగ్ దందా లోతుల్లోకి వెళ్తే విస్తుపోయే వాస్తవాలు డీఆర్ఐ విచారణలో తేలాయి. 2023లో రన్యారావు, తరుణ్‌రాజ్ 50-50 భాగస్వామ్యంతో వీర డైమండ్స్ ట్రేడింగ్ %ూాజ% అనే కంపెనీని స్థాపించారు. ఈ కంపెనీ ప్రధాన లక్ష్యం బంగారం కొనడం.. అమ్మడం.. రన్యా ప్రధాన పెట్టుబడిదారిణిగా వ్యవహరించగా, తరుణ్ వ్యాపార కార్యకలాపాల నిర్వహణ బాధ్యతను స్వీకరించాడు. కంపెనీ కోసం రన్యా %ఎణఖీజ% బ్యాంక్ ఖాతా ద్వారా సుమారు 10లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టినట్లు కూడా దర్యాప్తులో తెలిసింది. తరుణ్ ఆపరేషనల్ భాగస్వామిగా యాక్టివ్ రోల్ పోషించాడు. దుబాయ్‌లోని డీలర్లకు చెల్లింపులు విదేశీ కరెన్సీలో జరిగాయని %ణ=×% అధికారులు కనుగొన్నారు.అయితే, దుబాయ్‌లో ఓ డీలర్ తో జరిగిన డీల్ ఫెయిల్ కావడంతో.. రూ. కోటి 70లక్షల వరకు నష్టపోయారు. రన్యా ఈ మొత్తాన్ని మన దేశం నుంచి దుబాయ్‌కు హవాలా ద్వారా బదిలీ చేసినట్లు విచారణలో తేలింది. అంతేకాదు అంతర్జాతీయ బంగారం మార్కెట్‌లో, ముఖ్యంగా జెనీవా, బ్యాంకాక్ డీలర్లతో రన్యారావుకు బలమైన సంబంధాలున్నాయి. ఈ ప్రాంతాల నుంచే రన్యా బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు కస్టమ్స్ అధికారులు భావిస్తున్నారు. ఇటు తరుణ్ రాజ్ కూడా బంగారం మార్కెట్‌లో కింగ్‌పిన్ అయ్యేందుకు రన్యారావుతో సంబంధాలు కొనసాగించాడని తెలుస్తోంది.ఇద్దరు పైకి కనిపించేంత సుద్దపూసలైతే కాదని తెలుస్తోంది. పైగా తరుణ్ రాజ్ కు అమెరికన్ పాస్‌పోర్ట్ ఉంది. దుబాయ్ చెక్‌పోస్టుల నుంచి అమెరికా పాస్‌పోర్ట్ ద్వారా బంగారాన్ని దాటించినట్లు డీఆర్ఐ దర్యాప్తులో తేలింది. రన్యారావు వెనుక కింగ్‌పిన్‌గా ఉన్నది తరుణ్ రాజేనని పోలీసులు నిర్ధారించారు. ఇద్దరూ కలిసే స్మగ్లింగ్ దందాకు దిగినట్లు డీఆర్ఐ చెబుతోంది. అంతేకాదు రన్యారావు దుబాయ్ ట్రిప్ వేసినప్పుడల్లా.. తురణ్ రాజ్ కూడా వెళ్లేవాడని డీఆర్ఐ చెబుతున్నదాన్ని బట్టి చూస్తే.. రన్యారావు-తరుణ్ రాజ్ దొందూ దొందే..! పోలీస్ భాషలో చెప్పాలంటే దొంగ.. దొంగది. సో.. గోల్డ్ స్మగ్లింగ్ యవ్వారంలో ఒక సినీ నటుడి పాత్ర ఉందని డీఆర్ఐ నిర్ధారించింది.ఇంకా ఈ కేసులో తేలాల్సిన తలలు చాలానే ఉన్నాయి. వస్తున్న ఇన్‌పుట్స్‌ను బట్టి కన్నడ రాజకీయ నేతల మాటలను బట్టి చూస్తే.. రన్యారావు బ్యాగ్రౌండ్ చాలా పెద్దదని తెలుస్తోంది. బ్యాక్ గ్రౌండ్‌లోకి వెళ్లి తవ్వితే.. బంగారం లాంటి బ్రేకింగ్ న్యూస్ బయటపడే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈవిడగారి టిప్‌టాప్ దొర వేషంలో చేసిన దొంగతనాలకు ఆద్యుడు.. ఆరాధ్యులు చాలామందే ఉన్నట్లు తెలుస్తోంది. మరి ఎవరే అతగాడు%ొ%అన్నదానిపై ఫోకస్ పెట్టింది డీఆర్ఐ. 14.8 కిజీల బంగారం%ొ%అంటే దాదాపు 15కిలోల బంగారం. రన్యారావు ఒంటిలోపల బయట దాచుకుని దుబాయ్ నుంచి బెంగళూరు ఎయిర్‌పోర్టు దాకా ఎలాంటి భయం బెరుకులేకుండా వచ్చింది. ఇదెలా సాధ్యం..? కిలో బంగారం తరలించేందుకే స్మగ్లర్లు నానా తంటాలు పడి దొరికిపోతుంటే.. ఈ మేడమ్ మాత్రం దుబాయ్‌కు ట్రిప్ వేసిన ప్రతిసారి కస్టమ్స్ కళ్లుగప్పి ఎలా తేగలుగుతుంది. ఇప్పుడిదే మిలియన్ డాలర్ల ప్రశ్న.. దీనిపై కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది.బసవన్న గౌడ మాటలు వివాదాస్పదంగా ఉన్నా.. వాస్తవం ఉండటున్నారు కొందరు. లేకుంటే కిలోల కొద్దీ బంగారాంని ఒకేదే ట్రావెల్ చేయడం సాధ్యమా. గతంలో పొట్టలో దాచుకుని డ్రగ్స్‌ను స్మగుల్ చేసిన సందర్భాలు ఎన్నో చూశాం. కానీ రన్యారావు అంతలా కష్టపడకుండానే గోల్డ్‌ను చాలా ఈజీగా స్మగ్లింగ్ చేస్తోందని డీఆర్ఐ





అంటోంది. రన్యారావు దుబాయ్ ట్రిప్‌లపై ఆరా తీస్తే.. చాలా షాకింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. మామూలుగా ఎయిర్‌పోర్టులో తనిఖీలు చాలా పకడ్బందీగా ఉంటాయి. డొమెస్టిక్ చెకింగ్స్ కంటే.. ఇంటర్నేషనల్ చెకింగ్స్ చాలా లెవల్స్ దాటాల్సి ఉంటుంది.
రన్యారావు మార్చి3న మ్యాసివ్ గోల్డ్‌తో వస్తోందని %ణ=×%.. డెరెక్టరేట్ రెవిన్యూ ఇంటలిజెన్స్‌కు సమాచారం అందింది. సమాచారం అందగానే రన్యారావు ట్రావెల్ రిపోర్ట్‌ను డీఆర్ఐ పరిశీలించింది. అదేదో హైదరాబాద్ టు విజయవాడకు ట్రిప్‌లేసినట్లుగా.. రన్యారావు బెంగళూరు టు దుబాయ్‌కు వెళ్లి వస్తోందని తెలిసింది. 2024లో 30 సార్లు దుబాయ్ వెళ్లొచ్చింది. లాస్ట్ టూవీక్స్‌లో నాలుగు దఫాలు దుబాయ్ నుంచి బెంగళూరు వెళ్లొచ్చిందని తేలింది. దీంతో అధికారులకు అనుమానం వచ్చి ఆమెపై నిఘా పెట్టారు. అంతేకాదు ఆమె ఫ్యామిలీ విషయాలపైనా ఆరా తీశారు. కర్నాటక పోలీస్ శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న కె. రామచంద్రరావు ఆమె స్టెప్ ఫాదర్ అని తెలిసింది. దీంతో ఆమెపై అనుమానం ఇంకా పెరిగింది. మార్చి 3న దుబాయ్ నుంచి బెంగళూరు ఎయిర్‌పోర్టులో దిగిన రన్యారావు చెకింగ్ పాయింట్స్‌ను చాలా ఈజీగా దాటుకుని రావడం డీఆర్ఐ అధికారులు గమనించారు. ఆమె బయటకు రాగానే తనిఖీ చేయగా.. 14.8కిలోల బంగారం.. కేవలం ఆమె వేసుకున్న డ్రెస్‌లోనే దొరికింది. దుబాయ్ నుంచి బెంగళూరు ఎయిర్‌పోర్టు దాకా రావాలంటే.. ఇమిగ్రేషన్.. కస్టమ్స్.. గ్రీన్ చానల్ ఇలా సవాలక్ష చెకింగ్స్ దాటాలి. వీటన్నింటినీ రన్యారావు ఎలా దాటిందన్నది అధికారులకు సవాల్‌గా మారింది.

ఎయిర్ పోర్టుల్లో ఉండే డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లను రన్యారావును పట్టుకోలేదు. అక్కడుండే కస్టమ్స్ అధికారులు ఆమెను అడ్డగించలేదు. ఇన్ని చెకింగ్స్ దాటుకుని చాలా కాన్ఫిడెంట్‌గా రన్యారావు ఎయిర్‌పోర్ట్ నుంచి గోల్డ్‌తో ఎలా బాయటకు రాగలిగింది. ఇన్ని ప్రొటోకాల్స్‌ను ఆమె ఎలా బ్రేక్ చేస్తోంది..? ఇక్కడ పోలీసులు రైజ్ చేస్తున్న మేజర్ క్వశ్చన్స్..

రన్యారావు గోల్డ్ స్మగ్లింగ్ చేయడం ఇదే మొదటి సారా%ొ%? స్మగ్లింగ్‌లో రన్యారావు వెనుకున్న రింగ్ లీడర్ ఎవరు..? ఇన్ని లెవల్స్ చెకింగ్స్‌ను ఎలా బైపాస్ చేయగలుగుతున్నారు..? ఇందులో మీ ఫ్యామిలీ హస్తం ఉందా..? వీటన్నింటికీ రన్యారావు ఇస్తున్న సమాధానం.. తనకేం సంబంధంలేదని. ఇదే ఫస్ట్‌టైమ్ అని. పైగా ఎవరో బ్లాక్‌మెయిల్ చేస్తే.. తానీ పని చేస్తున్నానని, కానీ ఎవరు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారో.. ప్రొటోకాల్ ఎలా బ్రేక్ చేస్తుందో రన్యారావు నోరు విప్పడంలేదు. కానీ పోలీసుల విచారణలో తేలిందేంటంటే%ొ%ఆమె దుబాయ్ నుంచి బెంగళూరుకు వచ్చిన ప్రతిసారి సేమ్ అవుట్‌ఫిట్.. అంటే సేమ్ లెదర్ జాకెట్, సేమ్ బెల్ట్ తో వస్తోందని తేలింది. అంటే రన్యారావు దుబాయ్ వెళ్లిన ప్రతిసారి..12-13కోట్ల విలువైన బంగారంతోనే భారతదేశానికి వస్తున్నారన్నది పోలీసుల మాట. మరి ప్రొటోకాల్ ఆమె ఎలా బ్రేక్ చేస్తున్నదే ఇంకా తేలలేదు. అయితే దీనికి బసవరాజు అనే కానిస్టేబుల్ సహకారం ఉందని తెలుస్తోంది.ప్రస్తుతం ఈకేసులోముగ్గురిని అరెస్ట్ చేసింది %ణ=×%. నంబర్ వన్ రన్యారావు, నంబర్ 2 తరుణ్ రాజు, నంబర్ 3 బసవరాజు. ఇక్కడ బసవరాజు అనే వ్యక్తి ఇక్కడ కీరోల్ పోషించినట్లు తెలుస్తోంది. మామూలుగా దుబాయ్ ఎయిర్‌పోర్టులో మనకన్నా స్ట్రిక్ట్ రూల్స్ ఉంటాయి. ఎయిర్‌పోర్టులో ప్రతి లెవల్‌లో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్స్ ఉంటాయి. వాటి లోపలి నుంచే ఎవరైనా వెళ్లాలి. వన్స్ అవి రెడ్ సైరన్ మోగిన ప్రతిసారీ తిరిగి వెనక్కి రావాలి. మళ్లీ సరిచూసుకుని అదే మెటల్ డిటెక్టర్ నుంచి లోపలకు వెళ్లాలి. కానీ రన్యారావు విషయంలో అలా జరిగిందా..? జరగలేదు. ఇక దుబాయ్‌లో ఏ చిన్న మెటీరియల్ అయినా.. అంటే 24-25వేల ఖరీదు వరకు ఎలాంటి నిబంధన ఉండదు. అంతకుమించి ఏ వస్తువును తీసుకురావాలన్నా ట్యాక్స్ పే చేయాల్సి ఉంటుంది. ఇక మెటల్ బేస్డ్ అంటే గోల్డ్ లాంటివి 15-20లక్షలు కన్నా ఎక్కువ ఉంటే దాన్ని కంపల్సరీ డిక్లేర్ చేయాల్సి ఉంటుంది. ట్యాక్స్ పే చేయాలి. అలాంటిది దుబాయ్ ఎయిర్‌పోర్టు నుంచి రన్యారావు ఇంత ఈజీగా ఇన్ని కిలోలు అక్కడి కళ్లు గప్పి తీసుకురావడం సాధ్యమా..? అంటే దుబాయ్‌లో కూడా రన్యారావుకు హై లెవల్‌లో భారీ నెట్‌వర్కే ఉండి తీరాలి..!
ఎయిర్‌పోర్టుల్లో రాజకీయనాయకులకు, బ్యూరోక్రాట్స్‌కు సెక్యూరిటీ చెకింగ్ ప్రక్రియలో స్పెషల్ ప్రివిలేజ్ ఉంటుంది. ముందుగానే వాళ్లు క్యారీ చేసే లగేజీని చెక్ చేసి.. మిగతా ఫార్మాలిటీస్ అన్ని త్వరగా పూర్తి చేసి త్వరగా వారిని బయటకు తీసుకొచ్చేందుకు వారి వెంట ఓ స్పెషల్ ప్రొటోకాల్ ఆఫీసర్ ఉంటారు. ఇప్పుడు రన్యారావు విషయంలోనూ ఇలాంటి వీఐపీ ట్రీట్‌మెంటే జరిగిందని డీఆర్ఐ అనుమానం. మరి ఎవరి ఆదేశాలతో రన్యారావుకు బ్యూరోక్రాట్లకు ఇచ్చే ట్రీట్‌మెంట్ ఇచ్చారు..? ఇది తేలాల్సి ఉంది. దీని వెనుక ఇప్పుడు పట్టుబడ్డ కానిస్టేబుల్ బసవరాజు హస్తం ఉందన్న మాటా వినిపిస్తోంది. కానీ తనకేం తెలియదని బసవరాజు పోలీసులకు స్టేట్‌మెంట్ ఇచ్చాడు. కానీ బసవరాజుకు తెలియకుండా ఇంత పెద్ద ఆపరేషన్ జరగదని డీఆర్ఐ భావిస్తోంది. అంతేకాదు ప్రస్తుతం రన్యారావు ఫ్యామిలీపైనా డీఆర్ఐ ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం ఆమె సవతి తండ్రి రామచంద్రరావును అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు అధికారులు.

ఇలా రన్యారావు కేసులో రోజుకో ట్విస్ట్ బయటపడుతూనే ఉంది. ఆమెకు గత నవంబర్‌లో వివాహం అయింది. పెళ్లయిన నెల నుంచే తాము విడిగా ఉంటున్నట్లు ఆమె భర్త జతిన్ హుక్కేరి ఇప్పటికే కోర్టులో వెల్లడించారు. తాము అధికారికంగా విడిపోలేదని, అయితే కొన్ని కారణాల వల్ల వేరుగా జీవిస్తున్నామని చెప్పారు. రన్యారావు స్మగ్లింగ్ దందాతో తనకెలాంటి సంబంధం లేదంటున్నాడు జతిన్. ఇలా రోజుకో పేరు తెరపైకి రావడంతో.. రన్యారావు కేసు వెనకాల అతిపెద్ద నెట్‌వర్క్ ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. అంతేకాదు ఆమె పట్టుబడిన మరుసటి రోజు నుంచే.. ఓ విదేశీ ఫోన్ నంబర్ నుంచి కాల్స్ వస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మరి ఎవరా రింగ్ లీడర్..?

రన్యారావు కేవలం కమిషన్ కోసమే గోల్డ్ స్మగ్లింగ్ చేస్తుందన్న టాక్ వినిపిస్తోంది. కిలో బంగారం తరలిస్తే.. ఆమెకు సుమారు 5లక్షలు అందుతాయట.. అంటే 15కిలోలకు సుమారు 75లక్షలు కమిషన్. అందుకే ఇంత పెద్ద రిస్క్ చేస్తోందా అన్నదానిపైనా ఆరా తీస్తోంది %ణ=×%. తండ్రి పదవిని అడ్డుపెట్టుకుని.. రాజకీయ అండదండలతో తన సహచరుడు తరుణ్‌రాజ్‌తో కలిసి ఇంతపెద్ద గోల్డ్ దందా నడిపిస్తోందా.. అన్నది తేలాల్సి ఉంది..బెంగళూరు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో నటి రన్యా రావుకు కష్టాలు రెట్టింపయ్యాయి. రన్యా రావు బెయిల్ పిటిషన్‌పై విచారణను బెంగళూరు కోర్టు బుధవారానికి వాయిదా వేసింది. రన్యా రావుతో పెళ్లి విషయంపై ఆమె భర్త జతిన్ హుక్కేరి కోర్టుకు సంచలన విషయాలు వెల్లడించారు. రన్యతో తనకు గత నవంబరులో పెళ్లి జరిగిందని , కాని డిసెంబర్ నుంచే తాము విడిగా ఉంటున్నామని కోర్టుకు తెలిపారు. కాకపోతే తాము అధికారికంగా విడిపోలేదని, కొన్ని కారణాల వల్ల వేరుగా ఉంటున్నామని చెప్పారు.బంగారం స్మగ్లింగ్ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగు లోకి వచ్చాయి. బెంగళూరు మాత్రమే కాకుండా గోవా , ముంబై నుంచి కూడా రన్యా రావు దుబాయ్‌కు వెళ్లినట్టు %ణ=×% అధికారులు వెల్లడించారు. హవాలా మార్గంలో డబ్బులతో బంగారం స్మగ్లింగ్ జరుగుతోందని అనుమానాలు వ్యక్తం చేశారు. 45 సార్లు దుబాయ్‌కు ఉదయం వెళ్లిన రన్యా సాయంత్రానికి తిరిగి వచ్చినట్టు తెలిపారు.గోల్డ్ స్మగ్లింగ్ కేసులో రన్యా రావు భర్త జతిన్‌పై ఈనెల 24వ తేదీ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కర్నాటక హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే జతిన్‌కు వ్యతిరేంగా పిటిషన్ వేస్తామని %ణ=×% అధికారులు వెల్లడించారు. గత నవంబర్‌లో బెంగళూరులోని హోటల్ తాజ్ వెస్ట్ ఎండ్‌లో రన్య- జతిన్ వివాహం జరిగింది.రన్యా రావుపై బీజేపీ ఎమ్మెల్యే బసన్నగౌడ పాటిల్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆమె తన శరీరంలోని అన్ని భాగాల్లో బంగారాన్ని దాచి స్మగ్లింగ్ చేసిందన్నారు. "మంత్రులకు ఈ కేసుతో సంబంధం ఉంది. సెక్యూరిటీని దుర్వినియోగం చేశారు. శరీరం లోని అన్ని భాగాల్లో బంగారాన్ని దాచారు. కేంద్రం ఎవరిని కాపాడే ప్రయత్నం చేయలేదు. కస్టమ్స్ అధికారుల ప్రమేయం ఉంటే కచ్చితంగా వాళ్లపై కూడా చర్యలు ఉంటాయి" అని బసన్నగౌడ పాటిల్ వ్యాఖ్యానించారు.

# అమ్మ బాబాయ్..! ఇల్లా..? బంగారు గనినా..? ఇంట్లో కనిపించింది చూసి కళ్లు బైర్లు!

స్టాక్ బ్రోకర్‌కు చెందిన మూసి ఉన్న ఫ్లాట్ నుండి 100 కిలోల బంగారం, భారీ మొత్తంలో నగలు, నగదు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు సంస్థలు, పోలీసులకు సమాచారం అందిన తర్వాత ఈ దాడి జరిగింది. సోమవారం (మార్చి 17) మధ్యాహ్నం స్టాక్ మార్కెట్ ఆపరేటర్ పాల్డిలోని అవిష్కార్ అపార్ట్‌మెంట్స్‌లోని 104వ ఫ్లాట్‌పై దాదాపు 25 మంది అధికారులు దాడి చేశారు. ఈ ఫ్లాట్ యజమానులు మహేంద్ర షా, మేఘ్ షా అనే ఇద్దరు వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు. %ప్రస్తుతం పసిడి పరుగులు బ్రేకులు లేవన్నట్లు పరుగులు పెడుతోంది. దీన్నే సొమ్ము చేసుకునేందుకు స్మగ్లర్లు రెచ్చిపోతున్నారు. ఎన్ని విధాలుగా అడ్డుకున్న ఏ మార్గాన అక్రమంగా బంగారాన్ని తరలిస్తున్నారు. తాజాగా గుజరాత్‌లో ఒక షాకింగ్ వెలుగులోకి వచ్చింది. అహ్మదాబాద్ నగరంలోని పాల్డి ప్రాంతంలోని ఒక స్టాక్ మార్కెట్ ఆపరేటర్ ఖాళీగా ఉన్న ఫ్లాట్‌పై డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (%ణ=×%), యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (%ూుూ%) సంయుక్తంగా ఈ దాడి నిర్వహించాయి. ఈ దాడిలో బృందం కనుగొన్నది చూస్తుంటే, అధికారుల కళ్లు బైర్లు కమ్మినట్లు అనిపిస్తుంది.స్టాక్ బ్రోకర్ క్లోజ్డ్ ఫ్లాట్ నుండి 107 కిలోల బంగారం, భారీ మొత్తంలో నగలు, నగదు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు సంస్థలు, పోలీసులకు సమాచారం అందిన తర్వాత ఈ దాడి జరిగింది. సోమవారం (మార్చి 17) మధ్యాహ్నం స్టాక్ మార్కెట్ ఆపరేటర్ పాల్డిలోని అవిష్కార్ అపార్ట్‌మెంట్స్‌లోని 104వ ఫ్లాట్‌పై దాదాపు 25 మంది అధికారులు దాడి చేశారు. ఈ ఫ్లాట్ యజమానులు మహేంద్ర షా, మేఘ్ షా అనే ఇద్దరు వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు.ఇటీవలి కాలంలో గుజరాత్‌లో ఇంత భారీ స్థాయిలో బంగారం, నగదు దొరకడం ఇదే తొలిసారి. ఆ బృందం ఫ్లాట్‌లో ఒక మూసి ఉన్న పెట్టెను గుర్తించింది. దాన్ని తెరిచినప్పుడు, తనిఖీ అధికారులు ఆశ్చర్యపోయారు. పెద్ద మొత్తంలో బంగారం దొరికిన తర్వాత, కెమెరాల నిఘాలో దానిని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం, స్టాక్ మార్కెట్ బ్రోకర్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. అంత భారీ మొత్తంలో



బంగారం ఎక్కడి నుండి వచ్చిందో తెలుసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

దర్యాప్తులో భాగంగా మరిన్ని విలువైన వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. దాడి సమయంలో నోట్లను లెక్కించడానికి రెండు యంత్రాలు, బంగారం తూకం వేయడానికి విద్యుత్ త్రాసులను కూడా స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో బంగారు బిస్కెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తేలింది. వాటి మొత్తం బరువు 95.5 కిలోలు. ఇది కాకుండా, కొన్ని ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. మొత్తం మీద, మార్కెట్లో దీని ధర రూ. 83 నుండి 85 కోట్ల మధ్య ఉంటుందని అంచనా. అంతే కాకుండా, ఈ దాడిలో దాదాపు రూ.60 నుంచి 70 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 87,800.0 | 87,700.0 |
| ముంబయి | 87,490.00 | 87,390.00 |
| న్యూఢిల్లీ | 87,670.00 | 87570.00 |



# వ్యాపారం

## హైదరాబాద్ నుంచే యాపిల్ ఎయిర్‌పాడ్స్ ఎగుమతులు.. కీలక ప్రకటన



ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో యాపిల్ ఉత్పత్తులకు ఉన్న క్రేజ్ మామూలుది కాదు. ఈ నేపథ్యంలో యాపిల్ కంపెనీ కూడా ప్రపంచవ్యాప్తంగా తన ఉత్పత్తులను పరిచయం చాలా దేశాల్లో ఉత్పత్తిని ప్రారంభించింది. అయితే అమెరికాలో ట్రంప్ ప్రభుత్వ దెబ్బకు యాపిల్ ఖర్చు తగ్గించుకునేందుకు కొత్త మార్గాలను అన్వేషిస్తుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటుందిాన్ ప్లాంట్‌లో ఎగుమతుల కోసం ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తిని ప్రారంభించాలని యాపిల్ యోచిస్తున్నట్లు నిపునులు చెబుతున్నారు. ఐఫోన్‌ల తర్వాత ఆపిల్ భారతదేశంలో ఉత్పత్తిని ప్రారంభించే రెండో ఉత్పత్తిగా ఎయిర్‌పాడ్‌లు ఉండనున్నాయి. భారతదేశంలో ఫాక్స్‌కాన్ హైదరాబాద్ కేంద్రంలో ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తి ప్రారంభం కానుంది. ఇది ఏప్రిల్ నుంచి ప్రారంభమవుతుందని, కానీ ప్రస్తుతానికి ఇది ఎగుమతులకు మాత్రమేనని యాపిల్ పరిశ్రమల వర్గాలు చెబుతున్నారు. ఆగస్టు 2023లో ఫ్యాక్టరీని స్థాపించడానికి ఫాక్స్‌కాన్ 400 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.3,500 కోట్లు ఆమోదించింది.

ప్రపంచవ్యాప్తంగా టీడబ్ల్యూఎస్ (నిజమైన వైర్‌లెస్ పరికరం) విభాగంలో ఆపిల్ అగ్రగామిగా ఉంది. 2024లో ఈ కంపెనీ 23.1 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఇది యాపిల్ సమీప పోటీదారు శామ్‌సంగ్ కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. వివధ పరిశోధన సంస్థల అంచనా ప్రకారం ఇది దాదాపు 8.5 శాతంగా ఉంటుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాల తర్వాత ముఖ్యంగా కంపెనీ అమెరికాలో తయారీ యూనిట్లలో రాబోయే నాలుగు సంవత్సరాల్లో 500 బిలియన్ల డాలర్ల పెట్టుబడిని ప్రకటించిన తర్వాత ఆపిల్ దేశంలో ఉత్పత్తిని తగ్గించవచ్చనే ఊహాగానాల మధ్య భారతదేశంలో ఎయిర్‌పాడ్‌ల ఉత్పత్తి ప్రకటన ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ పంచుకున్న డేటా ప్రకారం భారతదేశం హియరబుల్స్, ధరించగలిగే వస్తువులపై 20 శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తుంది. అయితే వీటిపై యూఎస్‌లో ఎలాంటి సుంకం విధించరు.

స్మార్ట్‌ఫోన్‌లు, హియరబుల్స్, ధరించగలిగే వస్తువులపై దిగుమతి సుంకాన్ని యూఎస్ నుంచి దిగుమతులపై మాఫీ చేస్తే భారతదేశం లాభపడుతుందని ఐసీఈఏ ప్రతిపాదించింది. ఏప్రిల్ 2 నుంచి భారతదేశంతో సహా అనేక దేశాలపై పరస్పర సుంకాన్ని విధించాలని ట్రంప్ ప్రభుత్వం ప్రతిపాదించింది . అయితే ఈ వార్తల నేపథ్యంలో కొంత మంది నిపుణులు యాపిల్, ఫాక్స్‌కాన్‌లకు పంపిన మెయిల్స్‌కు కంపెనీ అధికారికంగా

## కోతల సీజన్ మళ్లీ వచ్చేసింది.. అమెజాన్‌లో మళ్లీ 14 వేల మంది ఇంటికే..!




ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్.. ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. ఖర్చులను ఆదా చేయడంతో పాటు ఉద్యోగుల సంఖ్యను తగ్గించే క్రమంలో ఈ లే-ఆఫ్స్ ఉంటాయని తెలుస్తోంది. 2025లో సుమారు 14 వేల మంది ఉద్యోగులకు లే-ఆఫ్స్ ఇవ్వనుందట అమెజాన్. అంటే..ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్.. ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. ఖర్చులను ఆదా చేయడంతో పాటు ఉద్యోగుల సంఖ్యను తగ్గించే క్రమంలో ఈ లే-ఆఫ్స్ ఉంటాయని తెలుస్తోంది. 2025లో సుమారు 14 వేల మంది ఉద్యోగులకు లే-ఆఫ్స్ ఇవ్వనుందట అమెజాన్. అంటే.. సంస్థలోని 13 శాతం ఉద్యోగులను తొలగించనుంది. ఈ ఏడాది ప్రముఖ టెక్ దిగ్గజ సంస్థలన్నీ కూడా ఏఐ సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. అలాగే లాభాలను గరిష్టీకరణపై కూడా దృష్టి పెట్టడంతో.. చాలామంది ఉద్యోగులకు లే-ఆఫ్స్ ఇచ్చి పంపిస్తున్నాయ్.జాతీయ మీడియా కథనం ప్రకారం.. లేఆఫ్స్‌తో అమెజాన్‌కు ప్రతీ ఏటా 2.1 బిలియన్ డాలర్ల నుంచి 3.6 బిలియన్ డాలర్ల వరకు ఆదా అవుతుందని సమాచారం. ఈ ఏడాది తొలి క్వార్టర్‌లో అమెజాన్ లేఆఫ్స్ ప్రకటన చేయనుందట. 1,05,770 మంది ఉద్యోగుల సంఖ్యను.. ఈ లేఆఫ్స్ 91,936కి తగ్గించనుంది. సంస్థ సామర్థ్యాన్ని పెంచడానికి, డెసిషన్ మేకింగ్‌ను మరింత సులభతరం చేయడానికే ఈ లేఆఫ్స్ అని అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ తెలిపారు. 2025 మొదటి త్రైమాసికంలో మేనేజర్లకు వ్యక్తిగత సహకారాన్ని 15 శాతం మేరకు పెంచేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. కంపెనీ బ్యూరోక్రసీని తగ్గించడానికి, కార్యకలాపాలను వేగవంతం చేయడానికి ఈ లేఆఫ్స్ సహాయపడతాయని అమెజాన్ సీఈఓ అన్నారు.ఈ ఏడాదిలో దాదాపు 13,843 మంది అమెజాన్ ఉద్యోగులపై వేటు పడే అవకాశం ఉందని మోర్గాన్ స్టాన్లీ ఓ నివేదిక ఇచ్చింది. ఈ నిర్ణయంతో కంపెనీ గణనీయంగా ఖర్చులను తగ్గించుకుని.. డబ్బును ఆదా చేయగలదని పేర్కొంది. ఈ లేఆఫ్స్‌తో అమెజాన్‌కు ఎక్కువగానే లాభాలు చేకూరుతాయని.. వేతనాల సమీక్ష, డైరెక్ట్ రిపోర్ట్స్ పెరగడం, సీనియర్ రోల్స్ నియామకాన్ని పరిమితం చేయడం లాంటివి ఈ లిస్టులో ఉన్నాయి. కాగా, కోవిడ్ మహమ్మారి సమయంలో తమ పరిధిని పెంచుకునే దిశగా అమెజాన్ అనేక మంది కొత్త ఉద్యోగులను నియమించుకుంది. 2019లో, ఈ-కామర్స్ దిగ్గజం 7,98,000 మంది ఉద్యోగులను నియమించుకుంది. 2021 చివరి నాటికి, ఈ సంఖ్య 1.6 మిలియన్లకు పెరిగింది.

# క్రీడలు

## ఐపీఎల్ చరిత్రలో అరుదైన ప్లేయర్లు వీరే..



ఐపీఎల్ 2025కు రంగం సిద్ధమైంది. శనివారం నుంచి ప్రారంభంకానున్న ఈ లీగ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ లీగ్ ప్రారంభానికి ముందు ఐపీఎల్ హిస్టరీలో కొన్ని అరుదైన రికార్డులను ఓసారి చూద్దాం. ఇందులో భాగంగా లీగ్ చరిత్రలో అత్యధికంగా క్యాచ్‌లు అందుకున్న ప్లేయర్లు ఎవరో ఓసారి చూద్దాం..తీఎ%: ఇప్పటివరకు ఐపీఎల్ చరిత్రలో, ఈ లీగ్‌లో 100 కంటే ఎక్కువ క్యాచ్‌లు తీసుకున్న ఆటగాళ్లు ఐదుగురు మాత్రమే ఉన్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ ఐదుగురిలో నలుగురు భారత ఆటగాళ్లు కావడం గమనార్హం. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన రికార్డు కూడా ఒక భారతీయ ఆటగాడి పేరిట ఉంది.

%వీశీర జుఫ్ష్ట్రవం ఱఅ ఞూూ ఎఱర్శీతీఎ%: ఇప్పటివరకు ఐపీఎల్ చరిత్రలో, ఈ లీగ్‌లో 100 కంటే ఎక్కువ క్యాచ్‌లు తీసుకున్న ఆటగాళ్లు ఐదుగురు మాత్రమే ఉన్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ ఐదుగురిలో నలుగురు భారత ఆటగాళ్లు కావడం గమనార్హం. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన రికార్డు కూడా ఒక భారతీయ ఆటగాడి పేరిట ఉంది.

అత్యధిక క్యాచ్‌లు పట్టిన ఆటగాళ్లలో విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన ఆటగాడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ. 2008, 2024 మధ్య, అతను 252 మ్యాచ్‌లలో 250 ఇన్నింగ్స్‌లలో గరిష్టంగా 114 క్యాచ్‌లు పట్టాడు.

అత్యధిక క్యాచ్‌లు పట్టిన ఆటగాళ్లలో విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన ఆటగాడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ. 2008, 2024 మధ్య, అతను 252 మ్యాచ్‌లలో 250 ఇన్నింగ్స్‌లలో గరిష్టంగా 114 క్యాచ్‌లు పట్టాడు.

ఈ జాబితాలో సురేష్ రైనా రెండవ స్థానంలో ఉన్నాడు. 2008 నుంచి 2021 మధ్య కాలంలో 205 మ్యాచ్‌ల్లో 204 ఇన్నింగ్స్‌ల్లో 109 క్యాచ్‌లు పట్టాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ లయన్స్ తరఫున ఆడాడు.

ఈ జాబితాలో సురేష్ రైనా రెండవ స్థానంలో ఉన్నాడు. 2008 నుంచి 2021 మధ్య కాలంలో 205 మ్యాచ్‌ల్లో 204 ఇన్నింగ్స్‌ల్లో 109 క్యాచ్‌లు పట్టాడు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ లయన్స్ తరఫున ఆడాడు.

3 / 6

2010, 2022 మధ్య కీరన్ పొలార్డ్ 189 మ్యాచ్‌ల్లో 103 క్యాచ్‌లు పట్టాడు. అతను లీగ్‌లో ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

## ఐపీఎల్ 2025 తర్వాత టీమిండియా




ప్రస్తుతం టీమిండియా క్రికెటర్లు ఐపీఎల్ 2025లో సందడి చేసేందుకు సిద్దమయ్యారు. ఆ తర్వాత భారత జట్టు షెడ్యూల్ వెల్లడైంది. ఇంగ్లండ్ టూర్‌కి వెళ్లనుంది. ఈ క్రమంలో ఇంగ్లండ్ టూర్‌కి ముందు భారత ఏ జట్టు కూడా మ్యాచ్‌లు ఆడనుంది.

%మార్చి 22 నుంచి భారత ఆటగాళ్ళు ఐపీఎల్ 2025 లో బిజీగా ఉండబోతున్నారు. దాదాపు రెండు నెలల పాటు కొనసాగే ఈ లీగ్ తర్వాత, టీమిండియా జూన్ మధ్యలో ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌ను ప్రారంభించాల్సి ఉంది. ఈ సిరీస్‌కు ముందు, భారత ఆటగాళ్లు మరో సిరీస్‌లో కనిపిస్తారు. భారత స్టార్లు ఇండియా ఏ జట్టుతో ఇంగ్లాండ్ లయన్స్‌తో తలపడనున్నారు. మార్చి 22 నుంచి భారత ఆటగాళ్ళు ఐపీఎల్ 2025 లో బిజీగా ఉండబోతున్నారు. దాదాపు రెండు నెలల పాటు కొనసాగే ఈ లీగ్ తర్వాత, టీమిండియా జూన్ మధ్యలో ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌ను ప్రారంభించాల్సి ఉంది. ఈ సిరీస్‌కు ముందు, భారత ఆటగాళ్లు మరో సిరీస్‌లో కనిపిస్తారు. భారత స్టార్లు ఇండియా ఏ జట్టుతో ఇంగ్లాండ్ లయన్స్‌తో తలపడనున్నారు.

జూన్ 20 నుంచి భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య ప్రారంభమయ్యే ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు ముందు ఇండియా ఏ రెండు మ్యాచ్‌లు షెడ్యూల్ చేశారు. ఈ మ్యాచ్‌లు రాబోయే టెస్ట్ సిరీస్‌కు సన్నాహకంగా ఉపయోగపడతాయి. ఇందులో యువ ఆటగాళ్లతో పాటు పెద్ద స్టార్లను కూడా చూడొచ్చు.జూన్ 20 నుంచి భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య ప్రారంభమయ్యే ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌కు ముందు ఇండియా ఏ రెండు మ్యాచ్‌లు షెడ్యూల్ చేశారు. ఈ మ్యాచ్‌లు రాబోయే టెస్ట్ సిరీస్‌కు సన్నాహకంగా ఉపయోగపడతాయి. ఇందులో యువ ఆటగాళ్లతో పాటు పెద్ద స్టార్లను కూడా చూడొచ్చు.

జూన్ మొదటి వారంలో ఇండియా ఏ జట్టు ఇంగ్లాండ్ పర్యటన ప్రారంభమవుతుందని తెలుస్తోంది. దీని కింద, మొదటి మ్యాచ్ జూన్ 4 నుంచి ప్రారంభమవుతుంది. దీని తర్వాత భారత ఆటగాళ్ల మధ్య ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ జరుగుతుంది. ఆ తర్వాత ఇండియా ఏ, ఇంగ్లాండ్ లయన్స్ మధ్య రెండవ మ్యాచ్ జరగనుంది. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు ఇండియా ఏ జట్టులో సెలెక్టర్లు అవకాశం ఇస్తారని భావిస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో, కరుణ్ నాయర్‌కు స్థానం లభించవచ్చు. ఇటీవల ముగిసిన దేశీయ సీజన్‌లో అతను చాలా పరుగులు చేశాడు. అన్ని ఫార్మాట్లలో అద్భుతంగా రాణించాడు.జూన్ మొదటి వారంలో ఇండియా ఏ జట్టు ఇంగ్లాండ్ పర్యటన ప్రారంభమవుతుందని తెలుస్తోంది. దీని కింద, మొదటి మ్యాచ్ జూన్ 4 నుంచి ప్రారంభమవుతుంది. దీని తర్వాత భారత ఆటగాళ్ల మధ్య ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్ జరుగుతుంది. ఆ తర్వాత ఇండియా ఏ, ఇంగ్లాండ్ లయన్స్ మధ్య రెండవ మ్యాచ్ జరగనుంది. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు ఇండియా ఏ జట్టులో సెలెక్టర్లు అవకాశం ఇస్తారని భావిస్తున్నారు. ఇటువంటి పరిస్థితిలో, కరుణ్ నాయర్‌కు స్థానం లభించవచ్చు. ఇటీవల ముగిసిన దేశీయ సీజన్‌లో అతను చాలా పరుగులు చేశాడు. అన్ని ఫార్మాట్లలో అద్భుతంగా రాణించాడు.దేశీయ క్రికెట్ స్టార్లతో పాటు, భారత జట్టులోని రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, సర్ఫరాజ్ ఖాన్ వంటి స్టార్ ప్లేయర్స్ కూడా ఇండియా ఏ జట్టులో చేర్చవచ్చు. ఆస్ట్రేలియా పర్యటనలో ఈ ఆటగాళు ్ల ఇబ్బంది పడుతూ కనిపించారు.

# సాగులోకి సరికొత్త పంట.. తక్కువ నీరు, ఎక్కువ లాభం

జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. ఎ మాఘి జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. విత్తన కంపెనీ ప్రోత్సాహంతో ఎల్కతుర్తి మండల రైతులు ఏడెకరాల్లో పంట వేయగా ప్రస్తుతం ఏపుగా పెరిగి కోతకు వచ్చింది. ఎకరానికి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చే పంటకు క్వింటాల్‌కు రూ.4వేల ధర చెల్లించనుండగా తొలిపంట విజయవంతమైతే వచ్చే యాసంగిలో వరి, మక్కజొన్న కన్నా జొన్న సాగే మేలని రైతాంగం భావిస్తోంది. జిల్లా వ్యవసాయ యవనికపై మరో కొత్త పంట ఆవిష్కృతమైంది. ప్రపంచానికే విత్తన భాండాగారంగా ప్రసిద్ధికెక్కిన మన ప్రాంతం మరో విత్తన పంట పండించేందుకు రైతాంగం కసరత్తు మొదలుపెట్టింది. ఇప్పటికే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో రైతులు పండిస్తూ లాభాలు గడిస్తుండగా ఇప్పుడు హనుమకొండ జిల్లాలోనూ రైతులు ఈ పంట సాగు మొదలుపెట్టారు. రెండు మూడు దశాబ్దాల క్రితం వరకు మనం పండించి మరిచిపోయిన జొన్న పంట ఇప్పుడు సరికొత్త రూపంలో మళ్లీ మన ముందుకొచ్చింది. ముళ్లజొన్న పేరుతో వచ్చిన ఈ పంటను ఎల్కతుర్తి మండలంలోని జీల్గుల, జగన్నాథపూర్ గ్రామాల్లో ఏడెకరాల్లో రైతులు సాగుచేస్తున్నారు. ప్రోలైన్ అనే సీడ్ కంపెనీ బైబ్యాక్ పద్ధతిలో ప్రయోగాత్మకంగా సాగు మొదలుపెట్టింది. మొదటి పంటగా సాగుచేస్తున్న పంట విజయవంతంగా దిగుబడి వచ్చినట్లయితే వచ్చే యాసంగి లో రైతులకు లాభదాయకంగా ఉన్న ఈ పంట వైపు అనేక మంది రైతులు మొగ్గుచూపే అవకాశం ఉంది.

**పూర్వకాలపు పంటే అయినా..**

సోర్ఘం అనే నామంతో పిలిచే ఈ జొన్న పంట 30 దేశాల్లో పండిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా 500 మిలియన్ల మంది జొన్నలను మాత్రమే ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. సింధూ నాగరికతతో సమాంతరంగా కృష్ణా, గోదావరి నదీ తీర ప్రాంతాల్లో పూర్వకాలంలోనే జొన్నలను పెద్ద ఎత్తున పండించినట్లు చరిత్ర చెబుతోంది. 20 ఏండ్ల క్రితం వరకు మనదేశంలో 15లక్షల మెట్రిక్ టన్నుల జొన్నలు పండిస్తే అది ఇప్పుడు కేవలం 7లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయినట్లు అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ(ఇక్రిశాట్) పేర్కొంది. అయితే జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ రకరకాల రంగుల్లో సాగవుతోంది. ముఖ్యంగా మాఘి జొన్న, పచ్చ జొన్న, ఎర్రజొన్న, తెల్లజొన్న ఇంకా అనేక రకాల్లో జొన్నను రైతులు పండిస్తారు. నగేరియా, అమెరికా, ఇథియోపియా, ఇండియా, అర్జెంటీనా, చైనా, బ్రెజిల్ లాంటి దేశాల్లో ఈ జొన్న పంట విస్తృతంగా పండుతుంది. అనేక దేశాల్లో వీటిని నేరుగా తినడంతో పాటు పలు తినుబండారాల్లోనూ వినియోగిస్తారు. ప్రపంచంలో పాడి ఉత్పత్తిలోనూ జొన్న కీలక పాత్ర పోషిస్తున్నది. ఇప్పుడు ముళ్ల జొన్నగా..జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ ఇప్పుడు ముళ్ల జొన్నగా వచ్చింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే బహుళ ప్రాచుర్యం పొందింది.

ప్రతి యాసంగిలోనూ విరివిగా సాగు చేస్తున్నారు. మన వాతావరణం, భూములు కూడా ఈ పంటకు అనుకూలంగా ఉండడంతో ప్రోలైన్ అనే విత్తన కంపనీ ఇక్కడికి ఈ పంటను తీసుకొచ్చింది. ఎల్కతుర్తి మండలంలో ఏడెకరాల్లో సాగు చేస్తున్నారు. ఏపుగా పెరిగి మంచి దిగుబడి అంచనా కనిపిస్తోంది. మరోవారం, పది రోజుల్లో కోతకు వస్తుంది. దీని కంకి చుట్టూరా అత్యంత పదునుతో సన్నని ముండ్లు ఉండడంతో పిట్టలు దీనిపై వాలవు. ఎకరానికి 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాలుకు రూ.4వేల చొప్పున విత్తన కంపెనీ కొనుగోలు చేస్తుంది. సాధారణ



హార్వెస్టర్‌తోనే ఈ పంటను కోయవచ్చు. ఈ పంటకు చీడపీడలు కూడా తక్కువేనని.. కేవలం మూడు నీటి తడులతో పంట కాలం పూర్తవుతుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. దిగుబడిలో గనుక విజయవంతం అయినట్లయితే మక్కజొన్న, వరికి ప్రత్యామ్నాయంగా పండించవచ్చుంటున్నారు.

**ఆశాజనకంగానే ఉంది**

నేను ప్రతీసారి యాసంగిలో మక్కజొన్న వేస్తా. ఈసారి సీడ్ కంపినోళ్లు వచ్చి కొత్త పంట ఒక్కసారి వేసి చూడు అని చెప్పారు. వాళ్లను నమ్మి నేను ఈ జొన్న పంటను వేశాను. ఇప్పటివరకైతే మంచిగనే ఉంది. పంట కోసిన తర్వాత దిగుబడి సుత బాగనే వస్తుందనుకుంటున్న. ఈసారి అక్కెరకు వస్తే వచ్చే సంవత్సరం కూడ వేస్తా, మక్కజొన్న కంటే నయంగానే కనవడుతాంది.

**రైతులకు మంచి లాభాలొస్తాయి**

జొన్న పంట పండిస్తే మంచి లాభాలు వస్తాయి. ప్రపంచ దేశాల్లో ఈ జొన్నలకు ఎక్కువగా డిమాండ్ ఉంది. ఎన్ని వందల ఎకరాలైనా విత్తనం ఇవ్వడానికి కంపెనీ సిద్ధంగా ఉంది. మళ్లీ మేమే కొనుగోలు చేస్తాం. ఈ పంట పశుగ్రాసంగా కూడా ఎక్కువగా ఉపయోగపడుతుంది. తక్కువ పెట్టుబడి, తక్కువ నీరుతో ఎక్కువగా లాభం పొందవచ్చు. మక్కజొన్న, వరి కంటే ఎక్కువగా డబ్బులు వస్తాయి. గీసిడి కొండాల్‌రెడ్డి, సీడ్ ఆర్గనైజర్

# సాఫ్ట్‌వేర్ జాబ్స్ వదిలి.. వ్యవసాయం చేస్తున్న కవలల

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు.. తమ సొంత పొలం వైపు వెళ్లిన వారు నేలతల్లి ప్రేమలో పడ్డారు.. చిన్ననాటి నుంచి మట్టితో ఉన్న అనుబంధాన్ని గుర్తుకుతెచ్చుకున్నారు.. అప్పుడే నిర్ణయించుకున్నారు.. ఉద్యోగాలు వదిలేశారు.. వ్యవసాయం వైపు అడుగులు వేశారు.. అయితే ఇటు ప్రకృతిని, అటు మనిషిని సర్వనాశనం చేస్తున్న రసాయనాలపై కోపం వచ్చింది.. ఆర్గానిక్ వ్యవసాయమే లక్ష్యంగా ముందుకు కదిలారు.. వ్యవసాయ ఉద్యమకారులు విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రామ్‌ల ద్వారా 'ప్రకృతి వ్యవసాయం'పై పట్టు సాధించారు. మొదటి సంవత్సరమే 15 ఎకరాల్లో చెలక సేద్యం పేరుతో ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేసి లాభాలు గడించారు.. ఓ వైపు ప్రకృతిని ఆస్వాదిస్తూ.. మరోవైపు డబ్బులు సంపాదిస్తున్న ఈ అన్నదమ్ముల విజయగాథ ఓ సారి లుక్కేద్దాం రండి. టేకులపల్లి మండలంలోని చింతోనిచెలక గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కంభంపాటి చంద్రశేఖర్‌రావు- విజయ దంపతుల కుమారులు కంభంపాటి నరేశ్, నవీన్. వీరిద్దరూ కవలలు. వ్యవసాయ ఆధారిత కుటుంబం కావడంతో చిన్నతనం నుంచి తండ్రి చేస్తున్న పనుల్లో సాయం చేస్తూ వచ్చారు. కాలక్రమేన పెద్ద చదువులు చదివి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ఈక్రమంలో కరోనా ప్రభావం వల్ల లాక్‌డౌన్ ఏర్పాటు చేయడంతో ఇంటికి చేరుకున్నారు. తండ్రితోపాటు పొలానికి వెళ్తూ వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు. మనిషి శరీరంలో ఇమ్యూనిటీ తగ్గుటకు కారణం రసాయనాలతో కూడిన పదార్థాలని తెలుసుకున్న సోదరులు రసాయనరహిత పంటలను సాగుపై దృష్టి పెట్టారు. భవిష్యత్ తరాల రైతులకు ఆదర్శంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడువుగా ఉద్యోగం వదిలి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు.

'సేవ్ సాయిల్' లక్ష్యంగా..

విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రాంలకు సోదరులిద్దరూ ఆకర్శితులయ్యారు. భవిష్యత్‌తరాలకు మంచి భూమిని అందించేందుకు రసాయనరహిత సేద్యం చేయాలని తెలుసుకున్నారు. ప్రకృతి వనరులతో ఆర్గానిక్ వ్యవసాయం చేసేందుకు నిశ్చయించుకున్నారు. హైదరాబాద్‌లో జరిగే ప్రోగ్రాంలకు హాజరవుతూ ఆర్గానిక్ వ్యవసాయంపై పూర్తిగా పట్టు సాధించారు.

తొలి సంవత్సరమే మంచి ఫలితాలు

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా గత వానకాలంలో ఐదెకరాల్లో వరి, రెండున్నర ఎకరాల్లో కూరగాయలు, ఎకరంలో మిర్చి సాగు చేశారు. పంట ప్రారంభం నుంచే పశువుల వ్యర్థాలనే ప్రధాన ఎరువులుగా వినియోగించారు. పంచగవ్య, జీవామృతం, బ్రహ్మాస్త్రం వంటి ఆర్గానిక్ ఎరువులను పిచికారీ చేశారు. దీంతో రూపాయి ఖర్చు లేకుండా అధిక దిగుబడి సాధించి లాభాలు పొందారు. అదేవిధంగా ప్రస్తుతం యాసంగిలో పుచ్చకాయ, కాకర, గుమ్మడికాయ, దోస పంటలు సాగు చేస్తున్నారు.

చెలక- సేద్యం పేరుతో..

వారికి ఉన్న 30 ఎకరాల భూమిలో మొదటి సంవత్సరం 15 ఎకరాల్లో చెలక-సేద్యం అనే పేరుతో



ఆర్గానిక్ వ్యవసాయం చేశారు. గత వానకాలం మూడు ఎకరాల్లో కాకర, బెండ, బీరకాయ, సొరకాయ, కొత్తిమీర, క్యారెట్ వంటి కూరగాయలు పండించారు. వాటిని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో 240మందికి సరఫరా చేసి ప్రతినెలా రూ.35 వేలు సంపాదిస్తున్నారు. ఐదెకరాల వరి సాగులో రెండున్నర ఎకరాల్లో బ్లాక్ రైస్, రెండున్నర ఎకరాల్లో కుంకుమపువ్వు రైస్ సాగు చేశారు. సహజ వనరులైన జీవామృతం, ఘన జీవామృతం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, పశువుల వ్యర్థాలతో తయారు చేసిన మందులను మాత్రమే పిచికారీ చేసి మంచి దిగుబడి సాధించారు. బ్లాక్ రైస్ ఎకరాకు 20 బస్తాల చొప్పున 50బస్తాలు పండాయి. వాటిని బియ్యం పట్టించి ఆసక్తి గల వారికి విక్రయించారు. బ్లాక్ రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.2500, కుంకుమపువ్వు రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.1800 చొప్పున విక్రయించారు. వరి పంటతో లాభం రూ.2 లక్షలు వచ్చింది. అలాగే లావు మిరప ఎకరాకు 8క్వింటాలు వచ్చాయి. వాటిని కారంపొడి చేయించి కిలో రూ.600 చొప్పున కొంత, మిర్చి కిలో రూ.350 చొప్పున కొంత విక్రయించగా మొత్తం రూ.3 లక్షల లాభం వచ్చింది.

ఉద్యోగంలో తృప్తి లేదు..

మాది వ్యవసాయ ఆధారిత కుటుంబం. పొలంలోకి వెళ్లినప్పుడు ఎంతో హాయిగా అనిపించేది. కానీ చదువు నిమిత్తం దూరంగా ఉన్నాం.. మంచి ఉద్యోగం సాధిం చాం. అక్కడ సంతృప్తి లేకపోవడంతో వ్యవసాయం చేయాలని నిర్ణయించుకున్నాం. ఆర్గానిక్ వ్యవసాయం చేసి భూమిని కాపాడాలని అనుకున్నాం. మా చుట్టుపక్కల రైతులకు ఈ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాం.

'ప్రకృతి వ్యవసాయం' చేయాలిద..

రైతులు పండించిన పంటను ప్రతిఒక్కరూ ఏదో రూపంలో ప్రతిరోజు తింటున్నారు. కానీ ఆ ఆహారంలో హాని కలిగించే రసాయనాలు ఉంటున్నాయి. కృత్రిమ ఎరువులు, పురుగుమందులు వాడడంతో పెట్టుబడి పెరిగి రైతులు అప్పుల పాలవుతున్నారు. దాన్నిచూసి కొంతమంది రైతులనైనా ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకురావాలని నిర్ణయించుకున్నాం. ఉద్యోగం వదిలి ఆర్గానిక్ వ్యవసాయం వైపునకు వచ్చాము.

# బుగ్గ సేంద్రియ పాలు..!



చీనీ చెట్లకు వచ్చే వ్యాధుల నివారణకు పురుగు మందులతో అలసిపోయి పాలేకర్ సూచించిన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించడానికి ఒక దేశీ ఆవుతో మొదల్కె గేదెలతో సహా రోజుకు 200 లీటర్ల పాలను ఉత్పత్తి చేసి సేంద్రీయ పరంగా విక్రయిస్తున్న బుగ్గ సుబ్బారెడ్డి. ఇతని పూర్తి పేరు సంసాని సుబ్బారెడ్డి. ఊరు కడప మండలం వెంకట గారి పల్లి. కడపలో బీటెక్ పూర్తి చేసి వ్యవసాయము మీద ఆసక్తితో తన దగ్గర ఉన్న 20 ఎకరాలలో చీనీ తోటను ప్రారంభించాడు. సుబ్బారెడ్డిది వ్యవసాయ నేపథ్యం, ఉన్నత చదువులు చదివిన తరువాత ఎలాంటి ఉద్యోగ ప్రయత్నాలు చేయకుండా వ్యవసాయం మీద ఉన్న మక్కువతో వ్యవసాయరంగంలోనే స్థిరపడ్డాడు. 20 ఎకరాలలో బత్తాయి సాగు ఉంది. 2005వ సంవత్సరములో బత్తాయి మొక్కలు నాటి 2010 వరకు రసాయనాలు కూడా ఉపయోగించి 2010 నుంచి రసాయనాలను పూర్తిగా మానివేసి సేంద్రియ పద్ధతులు మొదలుపెట్టాడు. సేంద్రియ సాగు చేయాలంటే పాడి పశువులు తప్పనిసరి అని గ్రహించి 2015వ సంవత్సరం నుండి పాడి పశువులను కొనుగోలు చేస్తూ వస్తున్నాడు. ప్రస్తుతానికి 50 గేదెలు, 10 నాటు ఆవులు ఉన్నాయి. వీటి మేత కొరకు 10 ఎకరాలలో సూపర్ నేపియర్, 4 ఎకరాలలో కో-4 గ్రాసాన్ని పెంచుతున్నాడు. పశువులకు మేత కోసం సూపర్ నేపియర్, కో-4 గ్రాసంతోపాటు వేరుశనగ చెక్క, వరిగడ్డి, అలసంద పొట్టు, శనగచెత్త, అలసంద మొక్కలు, తవుడు అందిస్తున్నాడు. పశువులకు ఆహారం కొరకు బయట నుంచి ఏమీ కొనుగోలు చేయడం లేదు. ప్రతిరోజు సగటున 200 లీటర్ల గేదె పాలు, లీటరు 70/-ల చొప్పున 20 లీటర్ల ఆవుపాలు పొందుతూ లీటరు 80/-ల చొప్పున అమ్మకం చేస్తున్నాడు. పాల దిగుబడి తగ్గకుండా చూసుకుంటూ అవసరమయితే పాడి పశువుల కొనుగోలు చేసుకుంటూ వస్తున్నాడు.

చీనీ తోటలో కాయలు వచ్చే సమయానికి మరియు వచ్చిన తరువాత 3 ఏళ్ల వరకు వ్యాధుల నివారణకు అతను చెట్లకు కొట్టని పురుగు మందు లేదు. వచ్చే దిగుబడి కన్నా పురుగుమందులకు అయ్యే ఖర్చు ఎక్కువగా ఉంది. ఆ సమయంలో పాలేకర్ సూచించిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయానికి మారడం జరిగినది. దీనికి ముఖ్యముగా దేశీ ఆవు పేడ అత్యవసరం. ఎందుకంటే ప్రకృతి కషయాలు తయారు చేయాలంటే దేశీ ఆవు పేడ తప్పనిసరి. ఈ గోఆదారిత వ్యవసాయములో దిగుబడి కోసం సమయం వెచ్చించిన సుబ్బారెడ్డి తరువాతి మూడు ఎండ్లలో రెట్టింపు దిగుబడి మరియు రుచికరమయిన కాయలతో విజయవంతముగా పురుగు మందులు లేని చీనీ కాయలు సాధించాడు. అదే మూడు సంవత్సరాలలో మరో వైపు సేంద్రియ పాలను కుడా ఉత్పత్తి చేసాడు. ఈ ప్రకృతి వ్యవసాయం కోసం మంచి ఒంగోలు దేశీ ఆవు కోసం మమ్మల్ని సంప్రదించడం జరిగినది. దేశీ ఆవు ను కొనుగోలు చేసిన తర్వాత ఆవు ద్వారా వచ్చే పాలను ఇంటి వద్దనే విక్రయించడం మొదలుపెట్టాడు. అతని దగ్గర అంతకు మునుపు ఉన్న గేదెలతో ఇంటి దగ్గరకు వచ్చి గేదె పాలు వేపించుకునే ప్రైవేటు డ్కెరీ వారు వెన్న శాతం ప్రకారం లీటరుకు 40 రూపాయలు మాత్రమె వచ్చేవి. వ్యవసాయములోనే గాక పాలలో కూడా ఎటువంటి కల్తీ లేకుండా సేంద్రియ పాలను ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ పశు వులకు సరి కొత్తగా పశువుల పాక ఏర్పాటు చేసి సేంద్రియ పద్దతిలో ఎటువంటి మందులు మరియు రసాయనాలు వాడని గడ్డిని మేతగా ఇవ్వడం ప్రారంభించాడు. ఈ విధమయిన దేశీ పాల యొక్క ప్రాముఖ్యత తెలిసిన వాళ్ళు తన ఊరిలో కూడా సేంద్రియ పాలకు మంచి డిమాండు ఏర్పడి మొదటగా లీటరు 50 రూపాయలకు విక్రయించాడు. అంతేగాక తన వద్ద ఉన్న మూడు నాటు గేదెలకు వచ్చే పాలను కూడా లీటరు రూ.50లకు విక్రయించేవాడు. తద్వారా ఎక్కువ డిమాండ్ రావడంతో కడపలో బుగ్గ సేంద్రియ పాలు అని షాపు ప్రారంభించాడు. అదే క్రమములో ఎక్కువ దేశీ ఆవు పాలు ఇచ్చే గిర్ జాతి ఆవులను మరియు ఇంకా కొన్ని గ్రేడేడ్ ముర్రా జాతి గేదెలను కొనుగోలు చేసాడు. ప్రస్తుతం రోజుకు ఈ దేశీ ఆవులు మరియు గేదెల నుండి 200 లీటర్లకు పైగా సేంద్రియ ఆవు మరియు గేదె పాలను ఉత్పత్తి చేసి లీటరు గేదె పాలు 70 /- లకు, దేశీ ఆవు పాలు అయితే లీటరు 80/- లకు విక్రయిస్తూ సేంద్రియ ఆవు పాలకు మార్కెట్ చేయడం జరిగినది.

ఇతనిని ఆదర్సముగా మరి కొందరు అదే లైన్లో చాల వరకు సేంద్రియ ఆవు పాలు మరియు పల్లె పాలు అని పేర్లతో అవుట్ లెట్లు ప్రారంభించారు. మాములుగా అయితే మన రైతు పేరు సంసాని సుబ్బారెడ్డి. ఈ సేంద్రియ పాలు ప్రారంభించిన తరువాత అతని ఇంటి పేరు బుగ్గ సుబ్బారెడ్డిగా మారిపోయింది. ఈ విధముగా యువరైతు తన ఆలోచన పరిధిని మార్చుకోవడం వలన మిగతా పాడి రైతులకు ఆదర్శంగా నిలిచాడు.

# రైతులకు గుడ్ న్యూస్.. ఈ మెషీన్‌తో అడవి పందులు, కోతుల పరార్



అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది.

అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది. ఈ యంత్రం సహాయంతో 5 నుంచి 10 ఎకరాల విస్తీర్ణంలోని పంటలను అడవి పందులు, కోతుల బారి నుంచి రక్షించుకోవచ్చు. ఈ యంత్రం నుంచి వెలువడే శబ్దాలు, వివిధ రకాల జంతువుల అరుపులకు అడవి పందులు, కోతులు పారిపోతాయి. దీనిని వర్సిటీ అధికారులు ప్రయోగాత్మకంగా పరీక్షించగా 80-90 శాతం పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చునని తేలింది.

యంత్రం ఎలా పనిచేస్తుంది?

జీవ ఆర్తనాద యంత్రంలో స్పీకర్, మదర్ బోర్డు, బ్యాటరీతో కూడిన ఒక బాక్స్ ఉంటుంది. మదర్‌బోర్డులో పలు రకాల జంతువుల అరుపులను రికార్డు చేసి పెడతారు. ముఖ్యంగా అడవి పందులను భయపెట్టే పులులు, అడవి కుక్కలు, చిరుత పులులు ధ్వనులను నిక్షిప్తం చేస్తారు. ఇది పూర్తిగా సోలార్ ప్యానెల్, బ్యాటరీతో పనిచేస్తుంది. రైతులు ఈ పరికరాన్ని ఒక స్టాండ్ సాయంతో పంటకు అడుగు దూరంలో కాస్త ఎత్తులో అమర్చుతారు. రాత్రి సమయంలో ఈ బాక్స్ ను ఆన్ చేయడం వల్ల అందులో నుంచి వచ్చే జంతువుల అరుపులకు అడవి పందులు భయపడి పంట పొలాల వైపు రాకుండా వెళ్లిపోతాయి. బ్యాటరీ ఒక్కసారి ఫుల్ అయితే రోజుకు 18-20 గంటలు పనిచేస్తుంది. బ్యాటరీ ఐదేండ్లపాటు పనిచేస్తుంది. ఈ పరికరాన్ని అమర్చిన ప్రదేశం నుంచి 5-10 ఎకరాల పరిధి వరకు ప్రభావం ఉంటుంది. ఈ ఆర్తనాద యంత్రాన్ని రైతులు తమ స్మార్ట్‌ఫోన్‌తో అనుసంధానం చేసి ఆపరేట్ చేసుకోవచ్చు. ఈ యంత్రాలు వ్యవసాయ యూనివర్సిటీలోని అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగంలో లభిస్తాయి. దీని ధర రూ.26 వేలు. అవసరమైన రైతులు 9490806018 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.